ఓమ్

శ్రీవిరాట్పురుషాయైనమః

విశ్వకర్మయు
ఆయన
సంతతియును.

గ్రంథకర్త:

ఆల్ఫ్రెడ్డు ఎడ్వర్డు రాబర్ట్సు దొరవారిచే వ్రాయబడి

ఆంధ్రీకరింపబడినది.

ARTES PROSUNT OMNIBUS

"కార్మిక పరిజ్ఞానము, వినయసత్ప్రవర్తనానియమ వివేకము, విశ్రాంతికర నాగరికసంభాషణము, గల్గియుండుట మహావరప్రసాద తుల్యములు."

[గౌతమబుద్ధుని మహామంగళసూత్ర గ్రంథము]


సంపాదకుఁడు.

ధవళేశ్వరపు సోమలింగాచార్యులు

రాజమండ్రి-ఇన్నీసుపేట.

శ్రీ సీతారామాంజనేయ ముద్రాక్షరశాల:—రాజమండ్రి.

 1927 ప్రభవసంవత్సరము.



మహామనీషుల సంసర్గానుగ్రహితమై [illegible]

నా విశ్వసిద్ధ ఆచార్యులు నాగార్జున [illegible]

మంతెనబ్రహ్మానందస్వామి [illegible]

ఉపోద్ఘాతము.

చారిత్రమున కెఱుఁగఁబడిన యేమానవజాతియు సింహళీయ ప్రజలకంటెఁ దమలోఁ దామెక్కుడు విపులముగ విభజింపఁబడికాని, విస్తారానైకమత్యముగల్గికాని యుండలేదు.

తద్దైశ్వరాభివృద్ధులకుఁ బ్రబలారిష్టావహమైన యీయనైకమత్యమునకు సమీపకారణము తన్మతభేదములందు లేదు. వారి రాజకీయవైరములందు లేదు. కాని యబద్ధములు ననర్థములు నగు వర్ణభేదములందే గనసగును. ఈయుపద్రవ మీచే టద్దాని విపత్కరప్రభావ మీద్వీపన్యాయస్థానములపై గూడ దండెత్తిపోయి ధర్మజలధారలను విష కలుషితములఁగావించునంతగ విజృంభించి, యంత వ్యాప్తి జెందియుండె. అదియింతటితో విరమింపలేదు; మతాచార్యుని పవిత్రమతమునఁగూడ చొఱఁబడి మతమనెడి యీసాఘింక శాపమునకుప చరింపఁజేసె.

ఇతర మతాచార్యుల మాట యెంతచెప్పకున్నను సింహళమందలి కొందఱు బౌద్ధగురువులవిషయమై యిది యెంతయు సత్యము. తదధీశుఁడు, మహానుభావుఁడు. బుద్ధదేవుడీ హానికర మతభేదానుసరణమునఁ గల్గు వినాశకర పర్యవసానములం బొడఁగాంచియె ధర్మనియమముచేత నుదాహరణముచేత నీపారో ప్రదవమును నిర్మూలింప యావజ్జీవితమును ధారవోసియుండిన నాతనిశిష్యులు కొందఱమరాపురా, నయూమియా, రామన్నా, తెగలందెద్దానికిఁ జెందువారైనను

దమ శాశ్వితావమానమునకీ హానికరనియమమునకుఁ దోహదమొన ర్చుచున్నారు. మతగురువులే యిట్లాడిన సామాన్య లౌకికునిమాట వేఱ చెప్పనేల ?

సింహళమందలి సర్వవర్ణములలోను వెల్లాలాలు రణశూరులు. జన్మాధిక్యము గలదని నటించుచు, న్యాయాధిక్యమునకుఁ దమకెంత మాత్రపు టధికారముగాని స్వత్వచ్ఛాయామాత్రమేనిలేకున్న నీద్వీ పమందలి యితరవర్ణములయెడ దూషణా పరిపూర్ణమై యభిరుచులకు హానిపూరితములైన గ్రంథముల రచించిరి. తత్సహజ పర్యవసానము గఁదక్కిన జాతులందుఁ గొన్ని జౌదాసీన్యాలక్ష్యములనుండి స్వోప ద్రవజ్ఞానమునకుఁ బూర్తిగఁ బురికొల్పబడి నిజస్థానోత్కృష్టతఁ జాటిం చుటకును గేవలామోఘప్రవిస్పష్టజ్ఞానముచేతను దుస్సహాదురభిమా నములచేతనే స్వకులములఁగూర్చి వట్టిబొబ్బమాటలాడుచు నితరకుల ములఁ గూర్చి అపవచస్సులు నాఁడు నిజదూషకులఁ బరీక్షింపఁ బూనుకొనిరి.

ఇట్లు దూషింపఁబడిన జాతులందు విశ్వబ్రహ్మవర్ణ మొక్కటి. సుగంధద్రవ్యశోభి తమగునీ మనద్వీపవాసులగు నేజాతిప్రజయునీవర్ణ స్థులకంటె నెక్కుడుశాంతము, నెక్కుడుసంతుష్టియు, నాంగ్లప్రభుత్వ మునకెక్కుడు రాజభక్తియు గలదికాదు. తమస్థితితోఁడాము సం తుష్టిఁజెంది, స్వజనోన్నత్కృష్టతను బాగుగనెఱిఁగి యుండుటచే, నిజ వైరి దూషణలను, దుస్సూచనల నన్నర్థతిరస్కారముతో నాదరించిరి. కాని తాముశాంతము వహించినకొలఁది దూషకుల ప్రతిఘటనోద్రే కమంతగ హెచ్చుచుండుటఁగాంచి, యొక వక్కాణముయొక్క పత్యా

సత్యములం బ్రశ్నింపకుండు చిరాభ్యాసము దాని శాకారమును సరి
యైనదని భ్రమింపఁజేయు కృత్రిమ స్వరూపము నిచ్చుననియు, నిరం
తరక్రమానుసార నిస్సమాధానము, కేవలాసంగత సూత్రములకు,
నతి పరిహాసాస్పదకథనములకు, నత్యంత నిరాధారములగు మిషలకును
సమ్మతించినట్లు తలంపఁబడుననియు, నీద్వేషదూషణల సత్యములైనను
వానినాక్షేపింపక విడచిన నవి తమసాంఘిక స్థానమునకు భంగమును
గల్గించి స్వాభివృద్ధికాటంకమై నిల్వవచ్చుననియుఁ దెలిసికొని వారెట్ట
కేల కొక్కమారు, నిజోపద్రవ స్థానమునకు మేల్కాంచిరి. తమసా
మాన్యాధికారములను ధ్వంసమొనర్చ బెదరించునీసర్వసామాన్యోపద్ర
వముతచ్ఛ్రేణులందదివఱకెన్నఁడును లేని యైకమత్యముం గల్గించె.
ఇట్లుసృజింపఁబడిన యీసంఘీభావమే యీదేశీయభాషయందు రచిం
పఁబడిన ,,విశ్వకర్మవంశవినిశ్చయ"మను గ్రంథప్రచురణమునకుఁ
గారణమయ్యె. దానికాంగ్లమున ,,విశ్వకర్మవర్ణవిచారణ" మని
యర్థము. తద్గ్రంథమెట్టి తార్కికాంశములం బ్రవేశపెట్టకయె వైశ్వ
కర్మణవర్ణోత్పత్తిని మృదుమధురభాషతో వర్ణించుచున్నది. మాదేశీ
యులందు వివేకవంతులపైని వినిశ్చితమగు గుణముచూపించి, వైశ్వ
కర్మణుల నిందించుటే యనుకూలాభ్యాసముగఁ గల్గిన యితరజాతుల
దుర్భాషాప్రవాహము నడ్డగించె.

కాని యీలోపముమాత్రము గానవచ్చుచున్నది. అదిసింహ
ళీయభాషయందుండుటచేనాంగ్లభాషామధ్యమునసే యభిప్రాయములఁ
బరస్పరముమార్చుకొన నలవడియున్నవారలందున్న సంగతులెఱుంగఁ
జాలరు. తల్లోపముందీర్చుటకే యీచిన్నపొత్తము రచింపఁబడినది.
తదుద్దేశము ద్వివిధము. మొదటిది విశ్వబ్రహ్మవర్ణోత్పత్త్యైతిహ్యపత

నములంగూర్చి కొంచెము విస్తరించి చెప్పుదు, విశ్వకర్మకులదూషక ద్వేష విషయముదానిపైన పరిమితముగఁ బ్రోగుపెట్టిన యక్రమములు, నబద్ధములు ననర్హములు నగునిందల.....ఖండించి తార్కానుట. ఇక్కారణమునప్పుడప్పుడు సమయావస్యమునుబట్టి యిట నొక ఖండనము నటనొకదండనముఁ దగిలింపనుపవిషయాసక్తిని మఱల్చుకొనఁ గష్టమయ్యె. అట్టిచీవాట్లవలనఁ దఱచుగఁ బ్రయోజనముండఁ గలదు. శిల్పియొక్కవిద్యయు గోపీయొక్కవ్యాపారము నిచటఁబరీక్షించి పోల్చఁబడినవి.

దానిపుటలయందింకను నతిముఖ్యములగు సాంఘిక, రాజకీయ, చారిత్రిక మతవిషయమెంతయొ గలదు. అందుఁ గొన్నిపుటలందు ధీమంతులకెంతయు విభ్రాంతిగొల్పు మానవోత్పత్తిని గూర్చి [illegible]ింపఁబడియున్నది. మఱికొన్నిఁటియందు సిలనులోని గోవిగమాజ[illegible] యుద్ధమన విజృంభణములం గూర్చి చెప్పఁబడియున్నది.

అది తనపుటలందిట్లు వివాదముల రగుల్కొనఁజేయఁగలవిగఁ గొంచమెంచబహువివిధవిషయములఁజర్చించుచుండియుఁ దనముఖ్యోద్దేశమును మఱచియు నుండలేదు. దుర్మార్గులు వినీతులునగు వారల ద్వేషదూషణములనుండి విశ్వబ్రహ్మకులముయొక్క నిర్దోషిత్వమును నిర్ధారణచేయు దృఢకార్యమును విడచియుండలేదు.

విశ్వబ్రాహ్మణులయుత్పత్తి స్థానమునుగూర్చి ముచ్చటించు భాగమే యతికోమల మైనది. ఒకజాతి నావర్ణస్థుఁడే యెంతసరియగు నాధారములంగొని యేనిస్తుతించుటయు నుత్ప్రేక్షించుటయు వట్టి డంబముగఁ గాన్పించవచ్చును. కాని యాస్తోత్రి మస్పష్టనిరాధారసూ

త్రిముపైఁ గాక నిర్వివాదమైన దృఢసత్యములపై నాధారపడియున్న దను యదార్థముచే నాతని మనముపశమించును. ఆవిషయమునకు సంబంధించినంత మట్టునకీ పుస్తకమాధారముగఁ బ్రమాణోదాహరణ మీయనొక వీసమేని ముందునకు సాగియుండలేదు. ఉదాహృత సాక్ష్యముయొక్క యశఃప్రకాశప్రఖ్యాతులు విశ్వబ్రహ్మవర్ణమునకుఁ బ్రపంచమందెల్ల సత్యున్నతము నుత్కృష్టతమము నగు స్థానమును బడవిని నొసంగుచున్నది.

తద్రిహాస్యప్రధానోద్దేశము వర్ణభేదములఁ బాటించుటయందలి విచ్ఛిత్తము, నపాయమును, దానివలన దేశమునకుఁ గల్గుచేటును నాశనమును మా దేశీయుల మనములపై నాటఁజేసి, యందుమూలమున నీనియమమునకే పరశురామకుఠారధార సర్పింపవలయుననియె. అదిమహాకార్యము, కాని సింహాళప్రజల యభివృద్ధియు, బాగును సంపాదింపఁదగినవానేని, యవుడు నిజముగా, నీకార్యమెంతవ్యయమైనను నెరవేర్చితీరవలయును. ఇదినెరవేఱునందాక, దేశమందలి వివిధవర్ణములును జేరికగల యొక్కేముత్తముగఁ గలియునందాక, తత్సాంఘికైకమత్యమును, దేశీయపునరుజ్జీవనమును, వట్టిభ్రమగాన, కాశీమజిలీకథగాన యెంచవలయును.

(సంతకము) ఆల్ఫ్రెడ్, ఇ, రాబర్ట్స్.

పీఠిక.

శ్రుతిః యో నః పితా జనితా యో విధాతా యో నస్సతో అభ్యాసజ్జజాన యజుః కాం ౪ ప్ర ౬ అ ౨ మ ౩. సా, మా, భాష్యమ్. ""యః విశ్వకర్మా నః అస్మాకం పితా పాలయితా న కేవలం పాలకః ఉత్పాదకోపికిముఁనేనాస్మాకంఉత్పాదకఇతి సంకోచేన యః విధాతా సర్వస్య జగతః ఉత్పాదకః యః విశ్వకర్మా నః అస్మాకం ఉత్పన్నానాం సత్ వర్తమానమిదం భోగ్యజాతం సతో జజాన ""సదేవ సోమ్య" ఇతి శ్రుత్యుక్తత్వాత్ స్వస్వరూపాత్ ఉత్పాదయామాస."

""ఏజగదీశ్వరుఁడగు విశ్వకర్మమాకుఁ బోషకుఁడేగాక యుత్పాదకుఁడు (పుట్టించువాఁడు) నగునో మాకుత్పాదకుఁడనుటకు సందేహము లేదు. సమస్తజగత్తులఁ బుట్టించునేవిశ్వకర్మ యుత్పన్నులమయిన మాకుభోగ్యసముదాయమును దనస్వరూపమువలనఁ గలిగించెనో (అట్టిపరమేశ్వరునకు నమస్కారము)"

అనునర్థముగల శ్రుతిచేఁ బ్రతిపాదితుఁడగు విశ్వకర్మపరమేశ్వరుఁడు మనస్సంకల్పమాత్రము చేతనే సమస్తభువనములఁ గల్పించిజగద్రూపమయిన ధనభోగము నపేక్షించినవాఁడై చరాచరజంతుజాలశరీరమధ్యంగత పుండరీకస్థానము నందునిలిచెను. మఱియుఁదనకు సత్యసంకల్పాదులే సాధనములుగనుక సంకల్పమాత్రమునఁ బ్రపంచమునంతను సంహరించుచుఁ దిరిగిపుట్టించుచునంతకుఁ దానకర్తగనువిరాజిల్లెను. ఆపరమేశ్వరుఁడేమరీచిప్రభృతిమహర్షులకీప్సితములనిచ్ఛామాత్రముగసంపాదించెను. మఱియు నింద్రమిత్రవరుణాదిదేవతానామములధరించియజమానులొసఁగెడి యజ్ఞాదులలో హవిస్సులసంగ్రహించుచుండెను. వేయేల, యజ్ఞకర్తయు, యజ్ఞభోక్తయు, యజ్ఞస్వరూపుఁడుఁ దానయై ప్రకాశించుచుండెను.

లోకసృష్టిసంత్రాణతత్పరుఁడయి యవ్విశ్వకర్మ‘‘ (ప్రథమముత్పాదితా విశ్వకర్మాణః యేస్రష్టారః యజంతే) అను మాధవీయభాష్యానుసారముగఁ దన్నుఁ బోలినవిశ్వకర్మ స్వరూపములఁ బెక్కులుగఁ దానావిర్భవించి భిన్నవ్యక్తులుగఁ బ్రపంచమునకుఁ దోఁచుచుండెను. వారలెత్వష్ట, విశ్వకర్మ, విశ్వరూపుఁడు, సుధన్వుఁడు ఋభువు, విభ్వా, వాజుఁడు, బ్రహ్మణస్పతి, వాచస్పతిఁ బృహస్పతి, మనువు, మయుఁడు శిల్పి, విశ్వజ్ఞుఁడు మున్నగునామంబులఁ బరఁగిరి. వారలే సర్వలోకసృష్టిక్రియా ప్రవీణులయి యజ్ఞేష్టకా యజ్ఞాశ్వ, యజ్ఞకుండ, యజ్ఞాయుధ, యజ్ఞపాత్రి, యజ్ఞరథ నగరప్రాసాదదేవాలయ దేవమూర్తి రాజమకుట స్వర్ణభూషణాదుల నొనర్చుచు దేవతలకు దేవ్యులై, బ్రహ్మలై, మహర్షులై, రథకారులై బ్రాహ్మణులై, పౌరుషేయులై, శిల్పివరేణ్యులై శ్రుతిస్మృతి పురాణేతిహాసలోకములఁ బ్రసిద్ధినడసిరి.

ఇంకవేన వేలుగఁ జెప్పనేల ?

శ్లో॥ దివిభువ్యంతరిక్షేవా
పాతాళేవాపి సర్వశః।
గృహంయంత్రంరథోభూషా
ప్రతిమావసనాదికం।
యత్కించిద్దృశ్యతేశిల్పం
తత్సర్వం విశ్వకర్మజః॥

అనుపద్మపురాణ శివోక్తివలన నెవోప్పెరూప సృష్టి చూచినను విశ్వకర్మాంశ వలనఁ గల్పింపఁబడు చున్నదనియు విస్పష్టమగు చున్నయది. పూర్వోక్త విశ్వకర్మలును వారివంశీయులును బరమేశ్వరోద్దిష్టనిర్మాణకలాకౌశల్య కూలంకషులై ‘‘తస్యధీరాః పరిజానంతి యోనిం’’ అనుయజురారణ్యకశ్రుతికి ‘‘తస్యవిశ్వకర్మణః ధీరాః ధ్యానశీలాః యో

గినః యోనిం నివాస స్థానం విష్ణోరివసాలి గ్రామంపరి జానంతి విందం తియోని శబ్దస్య స్థానవాచిత్వం తస్మాద్విష్ణోశ్శాలి గ్రామమివ విశ్వ కర్మణః ప్రతిమాభూతాన్ శిల్పివరాణ్ విశ్వకర్మ దృష్ట్వాజానీయాత్ అను భాష్యకారోక్తి వలన విష్ణువు యొక్క స్థానమును శాలిగ్రామము నువలె విశ్వకర్మయొక్క స్థానమును శిల్పివరులనుగాఁ దెలిసికొనఁదగి విశ్వ(కర్మ)బ్రాహ్మణులుగా వరలిరి. వీరిచరిత్రములుచ్చ రీతిగవేద సంహితల యందును బ్రాహ్మణముల యందును బ్రకటింపఁబడియె యున్నవి. వేదసంహితా బ్రాహ్మణముల ననుసరించి కొంతవఱకు సూత్రములచేఁ గూడ యధార్థచరిత్రలే ప్రకటింపఁబడినవి. కాని కాలక్రమమున

శ్లో॥ ఆయుర్వేద వికల్పాశ్చ అంగానాంజ్యోతిషస్యచ।
అర్థశాస్త్ర వికల్పశ్చ హేతుశాస్త్ర వికల్పనం।
స్మృతిశాస్త్రప్రభేదాశ్చ ప్రస్థానాని పృథక్పృథక్।
ద్వాపరేష్వభి వర్తంతేమతిభేదాస్తథానృణాం॥

అనువాయు పురాణోక్తి వలననాయుర్వేదములు వేదాంగములు జ్యోతిష్యము, అర్థశాస్త్రము హేతుశాస్త్రము, స్మృతులు శాస్త్రములు ప్రస్థానములు వేఱువేఱుగా ద్వాపరకాలములఁ బ్రవర్తింపఁబడు ననుట యథార్థముగఁదోపఁజేయస్మృతులుపురాణములునితిహాసములు విశ్వ(కర్మ) బ్రాహ్మణచరిత్రల యందలి యథార్థముల మఱుఁగుపఱుపఁజొచ్చెను. అసూయాపర, తంత్రులగుకు మంత్రుల పరిపాలనముగూడఁగానికిఁ దోడ్పడ నారంభించి "నీహారేణ ప్రావృతాజల్ప్యాచ" అను శ్రుతివాక్యమును సమీకరింప జేయలోకము నంతను మంచుతెఱవంటి యజ్ఞతను స్థిరీకరించెను.

అందువలననే ప్రోత్సాహ రహితముగ శిల్పము రూపడంగఁజొచ్చిప్రపంచము నందనన్య ప్రసిద్ధివడసిన శిల్పిగ్రామణులుత్తమ స్థానముల

విడువఁగ డంగిరి. సామాన్యజాతులు గూడనుత్తమ శిల్పములఁజేయుట కుఁజేయించుటకును మొదలిడిరి. ఉత్తమశిల్పులగు విశ్వబ్రాహ్మణులు ను, శిల్పాగమ పఠనములును పాశ్చాత్త్యులు స్థానములును మఱచినఁ జొచ్చిరి. ప్రస్తుతకాలమిట్టిదియె. సాత్త్వికప్రతిభ వెలగిసి నెఱుగుల యభి వృద్ధిఁగోర్వఁ జాలని సమయమున నేను యథార్థమెట్లు ప్రతిపాదించి చెప్పి నను వినఁగనఁ జాలరు. లోకాంగీకారమెట్లుండినను యథార్థప్రకటన మొనర్చుట విధాయక ధర్మముగదా! కావున ‘‘విశ్వకర్మ ‘‘ఆయన సంతతి వారు’’ (Viswakarma and his descendants) అనుపేరిగ్రంథము ‘‘ఆల్ఫ్రెడ్ ఎడ్వర్డు రాబర్ట్సు’’ (Alfred Edward Roberts) ‘‘రత్నజి నేంద్రరాబెల్ రత్నవీర’’ (Ratnajinendra Rabel Ratnavira) అనువా రాంగ్లేయ భాషలోఁ బ్రకటించిరి. వీరు సింహళద్వీపమున నుండు వారు వేదశాస్త్రప్రవేశ మంతగా వీరికిఁ గలిగియుండదు. కాని సాంప్రదాయ ము లెన్నియో వీరు క్రోడీకరించి వ్రాయఁగలిగిరి. వానిలోఁ జాల సంగతు యథార్థములే యయియున్నవి.

విశ్వకర్మ వంశసాంప్రదాయము వీరికి లభించినంత నాకుఁ జాల నిరుపమానమగు ప్రతిభచే సంగ్రహించి నటులఁ దెలియకమానదు. వీనినన్నిటిలోఁ బ్రధానమగు విషయ మొకటి కలదు. హైందవ విశ్వ బ్రాహ్మణ చరిత్రలేగాక సింహళద్వీప వాసులగు విశ్వబ్రాహ్మణుల చరిత్ర లిందుఁ దెలియుటయే యిందుముఖ్య విశేషము. సింహళద్వీప రాజుల కడనాయా కాలములయందుఁ జెక్కఁగొనిన పత్రికములలోఁ జెక్కుబిరుదములతో సన్మానింపఁబడిన పెక్కండ్రు శిల్పాచార్యుల చరి త్రలిందుఁ జూడ మిక్కిలి యద్భుతాశ్చర్యములు చనువరులకుఁ దోఁచ కమానవు. తాను పాశ్చాత్యుఁడు నిరంతరమశక్తుఁడునయినను నిట్టిచరిత్ర

లన్నిటిన కారణప్రేమతో సవిస్తరంబుగవ్రాసిన "ఆర్ఫ్రిడ్" పండితు, డెల్లవిశ్వ బ్రాహ్మణుల కృతజ్ఞతకుఁ బాల్పడియున్నాఁడు. ఇమ్మనీషీసత్తముని యున్నతాశయములను సంగృహీత చరిత్రలను నాంధ్రలోకమునకుఁగరత లామలకమొనర్చిన బ్రహ్మశ్రీ ధవళేశ్వరపు సోమలింగాచార్యులవారి ప్రయత్నమెంతయు సమంజసము. ఇంతేలయాగ్రంథమునాంధ్ర విశ్వబ్రాహ్మణు లెల్లరు దర్శించికుల పూర్వుల చరిత్రలను బ్రాజ్ఞులసంస్కరణంపుటూహలను హృదయ శిలాఫలకములపై నెలకొల్పుదురని నాపరమ విశ్వాసము.

ఇట్లు బుధవిధేయుఁడు.
వడ్డెపాటి నిరంజనశాస్త్రి

28—10—1926
దుగ్గిరాల

పండితుఁడు.
బోర్డుహైస్కూలు.

సంపాదకీయ భూమిక.

—:o:—

పాఠక మహాశయులారా ?

విశ్వకర్మయు నాయనసంతతియు ననునుత్తమ గ్రంథము తొ లుదాత్త నాంగ్లేయ భాషయందు సింహళద్వీపవాసులగు ముదలియార్ అల్ఫర్డ్ ఎడ్వర్డు రాబర్ట్సుదొరవారిచే రచియింపఁబడినది. నేనిట్టీవలసర స్వతీవాచక విమర్శనాభియోగ సందర్భమునఁ గ్రంథాన్వేషణమునకై దొరకొనియుండ, నాచిరమిత్రులగు బ్రహ్మశ్రీపిరిస లచ్చయ్యగారి కుమారులు సూరయ్యగారు ప్రవిలాసములేని గ్రంథమొకదానిని మా కేమైనయుపచరించునేమోచూడుడని నాకొసంగిరి. ఇందుగల విష యానుక్రమణికను పరిశీలించుటతోడనే భగవత్ఖండమునందుగల విశ్వకర్మజుల యపూర్వపవిత్ర చారిత్రిక విషయము లెన్నియో, నన్ను లకలకఁ దీరఁజూపట్టినవి. ఆంధ్రదేశమున నిట్టిచారిత్రాత్మకమగు నిజము లోదంతము లంతగాలభింపమిచే నిందుగల విషయముల యందభిరుచి నంది, ఏతద్గ్రంథాధి కారుల నన్వేషించివారి యనుమతిపై నెల్లయెడ నీగ్రంథ రాజమును నాంధ్రమునఁ బరివర్తన మొందింపవలెనని యెంద ముతహ తహ పడసాగెను. తోడనేగ్రంథ విషయముల ననుసరించి సింహళ ప్రభుత్వ ముద్రణాలయము వారితో నుత్తరప్రత్యుత్తరములు నడుపగా, గ్రంథకర్తగారి భావనులు, డి. రాజపాక్సెయను వారినిఁ దె లిసికొన్నచో దమకుసరియగు సమాచారముఁ దెలుపఁగలరని నాకుసల హానొసంగిరి. వెంటనే శ్రీవారికి ఏతద్విషయమునుఁ గూర్చి నాయభిప్రా యమును వెల్లడించుటతో వారియంగీకారము సంగ్రహించితిని. వారును నా ప్రయత్నమునకు మిక్కిలి మక్కువను జూపుచు నాంగ్లేయమున వ్రా యఁబడిన మఱిరెండు గ్రంథముల బహూకరించుటయేగాక గ్రంథ ముద్రణాధికార సంఘమువారిని సమావేశపఱచి యచిరకాలముననే గ్రంథపరివర్తనమున కనుజ్ఞనొసంగు నట్టులఁ గావించిరి.

తత్క్షణమే యీగ్రంథమును నాంధ్రమున నచ్చొత్తించుటక
వలయుప్రయత్నము లొనరించితినిగాని, యనివార్యములగు గృహచ్ఛి
ద్రములచే నిరంతర మంతరాయము వాటిల్లినది.

దేశమునందుగల జాతీయ సౌధారోహణాభ్యుదయమునకు
సంస్కరణములే ప్రధానసోపానములనుట కిదియొకప్రబల నిదర్శనముం
గానోపు. తొల్లింటి విశ్వకర్మజులు రాజకీయసంస్కరణముల యందు
ప్రవేశముఁ గల్పించుకొని తమయొక్క వంశమర్యాదల నెట్లుసంరక్షిం
చుకొన గలిగిరో యీసింహళ ద్వీపచరిత్రమునుఁ దిలకించిన ప్రతివా
రికిని వేద్యముఁగాగలదు.

మందోటీనగరము (స్కాంతశిలాదుర్గము)యొక్కపురాతననిర్మా
ణోదంత మీచరిత్రమునందు సమగ్రముగ వ్రాయఁబడి యుండెను.
మఱియు, ఆంధ్రదేశముసఁ దెనుఁగు బాసకుఁబ్రాణముఁ బోసిన శ్రీ
కృష్ణదేవరాయల పాలనాయుగమున మనవిశ్వకర్మకులోద్భవులును నిరం
కుశోపాఖ్యాన గ్రంథకర్తలు నగు రుద్రకవి రాయలసమక్ష మందుపం
డితవాద మొనర్చుతఱి ప్రస్తావించిన హనుమద్బిలబిదమునుఁ గూర్చిన
ప్రసంశాపద్యమీ గ్రంథవిషయ మునకుఁజేయూతగా నుండునని తలం
చిచదువరుల విలాసార్థము దానినిందుఁబొందు పఱచితిని, ఈకవికుంజ
రునకు రాయలయాస్థాన సీమను బ్రవేశము లభింపక పోవుటయు, మం
గలిఖండోజీ మత్రివర్యులతోడ్పాటున సిద్ధించుటయు, కవితాప్రసంగ
సందర్భమున రాయలవారు కవిసార్వభౌముని గౌరవించి, ఈశాన్యసిం
హాసనాధిష్టుని గావించినట్లు క్రీస్తుశకము 1478—1480సంవత్సరప్రాం
త చరిత్రము ప్రాచీన చరిత్రపరి శోధకుల విమర్శనాదృష్టికి విడుచు
చున్నాడను.

సీ॥ పరనిజకర్మ ధూర్వహత • బ్రాహ్మణులు మీరు
పటికింప నిల • పరబ్రహ్మ నేను
ఇనుముచేతను • నొసర్చు శంఖచక్రాంక
గురువులు మీర జగ•ద్గురుడ నేను
దానప్రతిగ్రహా•ధీన బిరుదు మీది
పేమణీ హనుమంత • బిరుదు నాది
ఋషివంశ భూషణ • శ్రేష్ఠులు మీరలు
కనకకుంతల పరి• ష్కారి నేను

తే. గీ. అనుచుఁ దెల్పితి మామక ఘనకులంబు
రాయలు వినంగ సందరొ రాయసంగ
సత్కవులకోసదాత యాచార్యయోగ
రూఢి కెక్కిన కంద కుమారరుద్రకవిని.

ఇట్టి హనుమంత బిరుదముఁగల పత్రాకాది చారిత్రిక విషయములెన్నింటినో పరిశోధించి, విశ్వకర్మజులనుఁ గావించిన ప్రతిపక్షుల మాయోపాయములను గ్రహించి విమర్శించి మతకలహములను వారించుటతో హిందూశిల్ప గౌరవమునుఁ బ్రోదిగొను సర్వుఁగల పెక్కు యుదాహరణములఁ గ్రోడీకరించి, విశ్వకర్మ సంఘప్రాబల్యమును వెల్లడించి శాశ్వతమహాభాసగ మొనర్చిన శ్రీ అల్లాడి ఎడ్వర్డు దొరవారెంతయుఁ బ్రశంసాపాత్రులు. శ్రీవారికి విశ్వకర్మ సంఘమువారు నిరంతము తమకృతజ్ఞను, జూపవలసియున్నది. సంస్మరణీయమగు గ్రంథకర్తల ఛాయాపటమునకై ప్రయత్నించితినిగాని కృతకృత్యుఁడనుఁ గానైతి.

మెస్సర్సు డి, రాజపాక్సదొరవారు తమసత్కార్యములను సరకుగొనక ఆంధ్రవిశ్వబ్రాహ్మణుల సౌభాగ్యమునుఁ గాంక్షించి శ్రీమనుల క్షేం వక సంఘము వారిని సమావేశపరచి అంగీకరణమున కనుజ్ఞనిప్పించి నందుల వారికిని, గ్రంథప్రచురణాధికార మొసంగి ఆదరించిన గ్రంథక గారి సుపుత్రులగు మెస్సర్సు ఎన్ఫ్యూమల్ రాబర్టుదొరవారికిని, బ్రి

హ్మశ్రీరత్నవీరాచార్యులువారికిని, నీగ్రంథము ఆంగ్లేయభాషనుండి ఆంధ్రమునకు మధుర సుధారసపదగుంభనముఁ బరివర్తనముఁగావించి మించినయానందమునుఁ జేకూర్చిన స్వసంఘచారిత్రక పరిశోధకులును బి, యే, తరగతిఁజదువుకొనుచుండిన బ్రహ్మశ్రీ బొల్లోజు బసవేశ్వరాచార్యులవారిని, యిందుగలదోషములను సంస్కరించి విమర్శనాపూర్వకముగుచక్కని పీఠికనువ్రాసి గ్రంథప్రాశస్త్యమునుగూర్చి సదభిప్రాయమొసంగి సత్కరించిన బ్రహ్మశ్రీ కవిశేఖరపుస్థారక బ్రహ్మశ్రీ వడ్డెపాటి నిరంజనశాస్త్రిగారికిని, దీనిముద్రణయందు నెక్కువిధములఁదోడ్పడిన మహనీయులకెల్లరకును విశ్వకర్మసంఘపక్షమున వందనసహస్రముల నర్పించుచున్నాడను.

విశ్వకర్మజులు రాజకీయముగ సత్వరాభివృద్ధి నొందినఁగాని సంఘమునకు సంపూర్ణవికాసము చేకూరదని గ్రహించి బ్రహ్మశ్రీపండిత గానాల రామమూర్తి మహాశయులు, ఆంధ్రదేశమునఁ బర్యటనముఁగావించి మేఘగంభీర సంభాషణములు గావించి ఆన 1917 సంవత్సరమున అఖిలభారత విశ్వకర్మోద్ధరణ సంఘమును రాజమహేంద్రవరమున నెలకొల్పి సాంఘికప్రాతినిధ్యమున కంకురార్పణముఁగావించిరి. ఆసంఘమిప్పుడు శాఖోపశాఖలుగ విజృంభించి రాజకీయములయందుపాల్గొనుచున్నది. తత్ఫలితముగ నేఁడు విశ్వకర్మసంఘపక్షమున బ్రహ్మశ్రీ కానూరి గురుమూర్త్యాచార్యులవారు తూర్పుగోదావరిజిల్లా బోర్డునందొక సభ్యులుగ ప్రభుత్వమువారిచే నియమింపఁబడి స్వసంఘోద్ధరణమునకై తీరనిపరిశ్రమము గావించుచున్నారు. శ్రీఆచార్యులవారు యిట్టిసద్గ్రంథప్రకటనమునకు కొంతధనసహాయమొసఁగి శాశ్వతకీర్తినిఁజూరగొనినారు. అట్టివారికి విశ్వకర్మ భగవానుఁడు హితోధిక సౌభాగ్యపరంపరలు నమకూర్చుగాకయని ప్రార్థించుచున్నాను.

ఇట్లు

సంపాదకుఁడు.



12 వ, ఆంధ్రరాష్ట్రీయ విద్యార్థిమహాసభాధ్యక్ష

[illegible] సోమలింగాచార్యులు.

విషయానుక్రమణిక.

ప్రకరణము	పుట
1 ......మానవుని యార్యకుటుంబము.	1
2 ......విశ్వకర్మ	10
3 ......విశ్వకర్మయొక్క పంచపుత్రులు.	14
4 ......మహాసమ్మతరాజు సూర్యవంశస్థుఁడు.	17
5 ......వ్యాసునిద్రోహముచే మందోటీనగరమువిధ్వంసమగుట	20
6 ......వ్యాసుఁడువైశ్వకర్మణులమతాధికారమునకు భంగమొనర్చుట.	22
7 ......చెన్నరాష్ట్రీయవైశ్వకర్మణులు.	23
8 ......ఆంగ్లహైందవ న్యాయమూర్తులు.	35
9 ......వేదమునకు పూర్వకాలము.	38
10......ప్రాచీనార్యమతము.	41
11......వేదకాలము.	43
12......విశ్వబ్రాహ్మణాగ్రగణ్యత.	47
13......సింహళమున గోపీకులముతలయెత్తి వ్యాపించుట	55
14......వైశ్వకర్మణులపతనము.	60
15......గోపీలు—వెల్లాలాలు.	65
16......చతుర్వర్ణములు.	69
17......లంకాద్వీపమునకు ప్రథమరాజగు విజయుఁడు విశ్వబ్రాహ్మణుఁడు.	73
18......శాస్త్రము, శిల్పకర్మలు.	76

19......శాక్యమునిచంద్రుని యింటికేతెంచుట. 81

20......చంద్రుఁడుసూర్యవంశీయవైశ్వకర్మణుఁడు. 83

21......కాష్టవాహనరాజును, హిందూభిషగాగ్రిజగు ధన్వంతరియు వైశ్వకర్మ 86

22......పట్టాభిషేకము—వైశ్వకర్మణుల ప్రత్యేకాధికారము 88

23......దంతశేషపలాయనము. 89

24......విశ్వకర్మకులమత్యుత్కృష్టవర్ణము. 91

25......సంస్కరణ సంఘము. 93

26......వైశ్వకర్మణుల యుత్తమవృత్తి. 95

27......వైశ్వకర్మణులు—రాజసన్మానములొందుట 98

28......సింహళీయపాలనమున, గౌరవబిరుదములు, బాధ్యతాయుతస్థానములు, రాజబహూకృతులు. 105

29......మహామొదలియారు, రాబెలుఁడు. 109

30......గోపీజాతివారుఐరోపియనులనుమోసగించిన విధము. 117

31......వర్ణము—భయంకరమగుచేటు. 119

పండితాభిప్రాయములు.

"విశ్వకర్మ వానిసంతానము" అను నియ్యుద్గ్రంథమును వ్రాతప్రతియందే చూచియానందించు మహాభాగ్యము నాకుచేకూరినందులకు డెందమమితానంద మందినది. ఇయ్యది సింహళీభాషనుండియాంగ్లమునకు సుప్రసిద్ధ చరిత్రకారుఁడగు "ఆల్ఫర్డు ఎడ్వర్డురాబర్ట్సు" అను దొరవారిచే ననువదింపఁబడి, వారియనుమతినిఁ బడసినిరంతరసంఘశ్రేయోభిలాషులును, సారస్వతవిమర్శనాదక్షులును నగు బ్రహ్మశ్రీ ధవళేశ్వరపు సోమలింగాచార్యుల వారితీవ్రపరిశ్రమచే నాంధ్రమునకుఁ బరివర్తనముకావింపఁబడి భాషాపఘాటికొక నూతనాలంకారముగ సమర్పింపఁబడినది. ప్రాచీనసంఘచరిత్రములకు వింత మెఱుంగులిడఁగ నిజస్వరూపమును బ్రదర్శించుటను సింహళద్వీపపరిశోధకుల పవిత్రలేఖనులు పేరుమోసియుండుటచే నీసంఘోదంతము సాంతముగ ఫలవంతమయినదనియే స్వాంతములవిశ్వసింపఁజనును.

కుహానామతసంస్కర్తస్వాభిమానపూరితములగు చండశాసనములచే, రూపుచెడియజ్ఞాతవాస మొనరించుచుండిన, విశ్వకర్మసంతానము శోభాయమానమగు నుజ్జ్వలకాంతులతోఁ బ్రజ్వరిల్లుటకు మార్గదర్శకమయిన, సింహళీవాఙ్మయము నేగాక రాబర్ట్సుచరిత్రకారుని పవిత్రమూర్తినిగూడ, విశ్వకర్మలచే నోరారనిరంతరము సంస్మరింపఁబడవలసియున్నది.

అపూర్వములును, అమూల్యములునగు వివిధచారిత్రిక విషయములతో విరాజమానమగు నీగ్రంథరాజము భారతవిశ్వకర్మకులజులపాలిటయదృష్టపేటికగ భావించి మించిన గౌరవప్రపత్తులతో సంపూజింపఁబడవలసియున్నది. వేయేల, నిష్కళంక సంఘాభిమానము, నిరు

పమానాత్మ గౌరవము. నిరవధికచారిత్రికాభిలాషకలిగి జీవింపఁగోరు విశ్వకర్మసంఘములోని ప్రతివ్యక్తియు నీపొత్తమునందలి ప్రత్యక్షరము ను ప్రణవాక్షర సదృశంబుగ నెంచుట వశ్యకర్తవ్యము. మఱియునిది భారతీయులకెల్లరకుఁ బఠనీయమును పరమపూజ్యమును నై యున్నది.

స్వీయసంఘచరిత్రభానుని ముమ్మరముగ గ్రమ్ముకొనిన, విష మోదంతజలధరములఁ బాఱఁద్రోలి నిర్మలయశఃకాంతుల సంతరింపఁ జేసిన మన్మిత్రవర్యులగు సోమలింగాచార్యులవారి యౌదార్యసాహసాభిమానములు భావిచరిత్రకారుని హస్తమునక మాల్యాలంకారము లయి సుస్థితముగఁ బరిఢవిల్లుగావుత మనికాంక్షించుచున్నాఁడను.

ఇట్లు

బుధజనవిధేయుఁడు.

(sd) బాలదారి వీరనారాయణదేవు.

ఆంధ్రోపాధ్యాయుఁడు.

పురపాలకసంఘోన్నతపాఠశాల

ది. 11—3—27

రాజమండ్రి.



సీ. శ్రీసువర్ణసగోత్రి సింధురాకానుధాకరుఁ డుమేంకరపాద కమలసూను
ధవళేశ్వరములంబు తరియింపజన్మించె వీరేశలింగయాచారివరుఁడు
సంపరపురమున షరాఫ్రిస్సుపదమున పేరుపొందినమహాశ్రీమునుఁగాం
నాతండ్రిమమ్మునా నందసాగరమున గని పెంచినట్టినా గమ్మఁగారి

తే. గీ. కరయసోమలింగాచార్యుఁ డనెడుసుతుఁడ
"విశ్వకర్మ తత్సంతతి" వెలయఁజేయుట
నీమహాగ్రంథమును జన నీజనకుల
కంకితముగాగ నొసఁగెద నత్యంతభక్తి ||

విశ్వకర్మ.

మొదటి ప్రకరణము.

మానవుని యార్యకుటుంబము.

మానవుఁడు పరిణామము యొక్క మహాసంకల్పకార్యమునై సర్గకముగ జంతుమాత్రమునై యలరారుచున్నాఁడు. మత్స్యసర్పాదులతో సమముగఁ దత్తద్ద్వివిధగుణములం బంచికొనుచున్నాఁడు శల్య, స్నాయు, జీర్ణాహారములందు మానవజనయిత్రియగు ధాత్రియొక్క సమానసంతానమగు నీనిజసోదరులతోడి తనసంబంధము నంగీకరించుచున్నాఁడు. మాతృగర్భాశయమున గర్భధారణమైనదాదిగ, నాయంధకారబంధురావాసము నుండియాత నిర్గమించునందాక మానవపిండవికాసమునఁగల్గువివిధదశలను విలకించినచో నీశాస్త్రసిద్ధాంతము నిస్సందేహమని తెలియఁగలదు. అది పరిణామమూలమునుండి ప్రారంభించుచు నీచతమమునుండి యుత్కృష్టతమమువఱకు సృష్ట్యాదియందలి యాకారమేర్పఱుపఁబడని జిగటముద్దమొదలుగ్రమున ధీవిరాజితుఁడగుమానవునివఱకుఁ గలసామాన్యజీవనముయొక్క సర్వావస్థలం గడచును.

జగదుత్పత్తియైన యెంతకాలమునకు బ్రథమమున మానవుఁడవతరించెను? ఈ భూగోళమందేభాగమున నాతఁడు ప్రథమమున గోచరించెను. ఈ ప్రశ్నలు ధీశాలురకత్యంత విభ్రాంతికరోత్సాహ

పూరితములు. అవి యసారపరిశోధన కతిసారవంతస్థానమయ్యె. కాని నేటివఱకు వాని కేపదార్థవిజ్ఞాన శాస్త్రజ్ఞుఁడును సంతృప్తికరసమాధాన మొసంగసమర్థుఁడు కాకపోయె. థేల్సు (Thales) మొదలు, లుక్రీషియసు(Lucreias) నివఱకును బఫను(Bwffon)ని మొదలు, లయలు (Lyell)నివఱకును, లామార్కు (Lamark) ని మొదలు చార్లెసుడార్విను (Charles Darvin) నివఱకును నీపరిశోధనమున విఫలమనోరథులైరి. శాస్త్రజ్ఞులలోనగ్రగణ్యులని ఖ్యాతిగాంచిన వీరేపరాజితులైనఁ బ్రకృతి సుందరీవదనమును మానవదృష్టినుండి యాచ్ఛాదించు సాంద్రాంధకార యవనికం దొలఁగింప నింకెవ్వరేని యవతరించు భాగ్యమబ్బునా? పదార్థవిజ్ఞానపరిశోధనలింకను మానవుఁడు మధ్యేషియాయందు భూమధ్యరేఖాప్రాంతమున జనించియుండి వచ్చునను వట్టితలపోఁతను మించియుండలేదు. అతఁడైరోపా, ఏషియా, ఆఫ్రికా, అమెరికాఖండములందేస్థలమునఁ దొలుత నుదయించినను బ్రాచీనమానవుఁడు మృగప్రాయుఁడై యుండెననుటమాత్రము నిర్వివాదాంశము.

మనము బుద్ధిని చారిత్రకకథా నిశీథమునకుఁ గొంపోయిన, ఆదియందఖిల దేశస్థులును నాగరికతావిహీనులై యుండిరని తెలియఁగలదు. తమోమయపూర్వకాలమున వెనుకకుఁ బోయినకొలఁది నత్యంత పూర్వకాలమునసమీపించుతఱి, మానవుఁడు నాగరికతయుండదంతయు, నత్యల్పస్థానమునఁ గ్రుంగిపోవఁదునకు మృగమునుండి మానవునకుఁగల మార్పదృశ్యమై, మానవుఁడుమృగము నందంతరించుచున్నాఁడు.

కకేషియను పిండమునఁదఱచుగఁ గననై, కకేషియను యువకులందుఁగానరాని విశేషలక్షణములం గొన్నిఁటినవలోకించి మానవునికి మర్కటవంశముతోఁగల ప్రశంసార్హమగు చేరికకచ్చెరువంది లామార్కు వానినుండి మానవుఁడు రాంగుజాతినుండి జన్మించెననునద్భుతానుమానమున కెడమిచ్చె. ప్రప్రథమమున ననిశ్చితానుమాన మాత్రమై

నది డార్వీను పరిశ్రమచే నాదరూపముదాల్చి నేఁడు గోఁగణితమంద
లిపరిత్యక్షసిద్ధాంత (Ation) శక్తిగల్గి వస్తుశాస్త్రనిశ్చలవిషయాకార
మునఁ దనరారుచున్నది.

మానవజాతియందుగల మనమెఱింగిన తెగలన్నియు ననేక
మైనయిద్దరు మూలమూర్తులు (ఒకేమిథునము) నుండియుత్పత్తియైనట్లు
నిశ్చితముగ వక్కాణింప సాధ్యము కాదు. ఇంతవఱకు దెలుపఁబడినపదా
ర్థవిజ్ఞానశాస్త్ర సత్యవిషయముల కట్టియూహాబద్ధవిరుద్ధము. మానవకు
టుంబమున, మంగోలియను, కకేషియను, నీగ్రోలనువివిధ్యకుటుంబముల
దలిప్రతిమానవుని శరీర సహజ లాక్షణికములు పరస్పరసంబంధములు గలిగిన ది
నచో వారెల్లరుకొకే వంశమూలమునుండి యుద్భవించిరను వక్కా
ణము నిరాధారముగఁ దోఁచును. మానవశరీరమునను ప్రాధాన్యముగ
నుండు నవయవయవములు నిస్సంశయముగఁ బ్రత్యేకవాంఛలుగాను
గాన వచ్చుచున్న నితరవిషయములందుఁ గన్పట్టువ్యత్యాసము విస్పష్ట
మై యుండుటచే వారెల్లరు నొకేమూలాధారముగల్గి యుండిరనుటకుఁ
బ్రతిబంధముగనున్నది. ఈవిషయములను మనమేల పరిగణింపవలెను?
ఇపుడు తానుత్తమ జన్మగలవాఁడనని, యితరకేవలమబద్ధమైనను, భ్ర
మించుచు జాతివిషయామగు శూన్యగర్వముచే నుపాంగుకాం వరి
నీచసంభవమును జూపించుటకుఁ గాకేంబమాలకు ?

ఇంకదక్కిన ప్రశ్నమున్నది. భూతలమేర్పడిన గుంపుకాలమున
కు మానవకుటుంబమునందలి వివిధశాఖలు నుద్భవించెను? శాస్త్రమీా
విషయమునఁగూడ సంతృప్తికర సమాధానమొసంగ సమర్థమగుచు
న్నది. భూగర్భమునుండి త్రవ్వితీయఁబడిన శిలీభూతవస్తు విషయములఁ
బరీక్షించుటవలనఁ గల్గిన భూగర్భశాస్త్రసాక్ష్య ప్రమాణములను
దానితోఁబోల్చబడినప్పుడు సాధారణచారిత్రకాల పరిమాణ మున్నానిలో
నిమేషమాత్రముగఁ గన్పట్టునంత ప్రాచీనకాలమునకుఁ గొనిపోవుచు

న్నది. భూమిపై మానవుని ప్రథమదర్శనాకాలమెంత ప్రాచీనమైనదై నను, మానవజాతివారు చారిత్రికవృత్తాంతముల నలంకరించు సమయమున, మధ్యాసియా(Centrl Asia) మెట్టప్రదేశములందు నివసించియుండిరి. చరిత్రమునందనంతరకాలమున, రెండువస్తువులఁ గూర్చుటయను నర్థమిచ్చు "అర్" అను సంస్కృతమూలమునుండి యుద్భవించినయార్యనామమునఁ జెన్నారుచుఁ బిదపనార్యావర్తమునఁ బాదుకొనిన, వీరి కముందుస్పష్టమగురీతిని, విశ్వబ్రహ్మలేక, విశ్వకర్మకులజనకుఁడగు విశ్వకర్మయొక్కసంతతీయులేగాని యన్యులుగారు.

మానవుని యార్యకుటుంబ ప్రాచీనవంశముయొక్క యాదినివాసమునైన నన్వేషించుటయందింతవఱకుఁ గృతార్థుఁడైన మానవుఁడే వఁడును గానరాఁడు. పెరిషియా (పారసీకము) దేశమందలి నైరాణలోయ (Voleof Iran) యే యామహాకుటుంబముయొక్క యాదినివాసమన్న మాక్సు మల్లరుఁ(Max Muller) నివాదనూఘనత కైరోపాయొక్క యర్వాత నతినిపుణశోధకులచేఁ గొనివచ్చినవారలకుఁ బూర్తిగలొంగిపోయినది. యూరపియను పరిశోధకులుచూపు యన్వేషించినంతవఱకు నార్యపిండమును గర్భమునధరించిన యాదిమోరాంగు(Orang) మధ్యేషియాయందలి యుష్ణమండల(Torrid zone)సంవాసియనితేలినది. ఈనివాసయోగ్యమగు గోళమునఁ దమప్రథమప్రవేశానంతరమెన్నిశతాబ్దములవఱకు నార్యులీనిజాధి వాసమునునుండిరోగణింపనసాధ్యము. ప్రథమార్యప్రాప్తికిని జననమాదిగ గడపటనాతనిశిశువులు నిజస్థానమునుండి దేశత్యాగమొనర్చు వఱకు ననంఖ్యాకములగు యుగములుగడచెననుట నిస్సంశయము. తాము దశదిశలకుఁ జెదరిపోవునప్పటికి వారతినాగరికతనొంది యుండిరనుటఁ గూడ నిశ్చయమే. ఏభయంకర మహాపదరైన మహార్యమగు నేఘోరకారణము వారిని మధ్యేషియా పీఠభూమి యందలి తమ మనోహర నివాసమునుందుజి

చి, నూత్న నివాసముల వెదకుకొన నెన్నడనెఱుంగనివింత దేశములం
దు విపరీత శీతోష్ణస్థితుల ననుభవింప వలన బోనిర్బంధించెనో మనము
దెలియదు. మనము చెప్పఁజాలము. చరిత్ర కెంతమాత్రమును నిశ్చిత
ముగఁ దెలియని యేభయంకరోపద్రవమో యీఘోరకారణమై యుం
డవచ్చును.

తన్నివాస విధ్వంసనమును, వారుస్వగృహమునుండి వెళ్లఁ జెదర
గుటయుఁ గ్రీస్తుశకమునకుఁ బదునైదు శతాబ్దముల పూర్వము జరిగి
యుండెనని తలంచుచున్నారు. కానియిది యూహామాత్రమే. ఈసంగ
తిచెప్పరానంత ప్రాచీనమైనది. ఈభయంకర విషయమునకు నిశ్చితకా
లమును నిర్ణయింప సాధ్యముకాదు. ఈచెదరిపోవుట ప్రజల సకలాస్తి
గఁ జుట్టబెట్టి పట్టి ప్రాణసంరక్షణార్థము హుటాహుటిఁ బారిపోవఁజేసిన
యేదోయొక యాకస్మికోపద్రవమునుయొక్క- భయంకర పర్యవసాన
ముగ నేదోయొక యనపేక్షిత కంపము వలన సంభవించినదిగా సూచిం
చునెల్ల చిహ్నములంబొడకట్టుచున్నది.

ఈమహాకంపముదయించునప్పటికి వారుచాల నాగరికతతో
నింపారుచుండిరి. పారిపోవు నీవలన మూకలందొక తరంగము పశ్చిమ
దేశములంజొచ్చి యూరపుసంబలి హెల్లాను(Hellas.) లేకగ్రీసు దేశము
న స్థిరపడిరి. యూరపియను నాగరకతాప్రారంభమును బ్రప్రథమమునఁబ
డసినది గ్రీసుదేశమే; ప్రశస్యప్రయాణ మొనర్చుచు, నీవిద్యాదాహా
తము, రోము, స్పెయిను, ఫ్రాన్సుదేశములపై గర్జించెఁగాని, స్వాతం
త్ర్యసామ్రాజ్యము జగద్విఖ్యాతీయమునగు నింగ్లండుకంటెఁ బ్రసించ
మున నేదేశమునకు నీవిద్యాస్థానమెన్నడును తీవ్రపు టదటు నొసఁగ కా
ని, చైతన్యమిచ్చికాని యుండలేదు.

చెన్నపురివాస్తవ్యులగు డాక్టరుపల్నియాండి(Dr.Puleny Andy)
గారిట్లు వ్రాయుచున్నారు.,,అనంతరము హెలెనీ (Hellenes)లను బర

. గిన మన పూర్వులశాఖ, వాస్తుశాస్త్రమందును, శిల్పమందును, శిల్ప సౌందర్యాభి మానములలో నత్యంత పరిపూర్ణత్వము నింతవఱకు నన దృశమైనిల్చు నంతప్రశస్త్య మేతీరున సంపాదించెనో యట్లే హిందూదేశమునఁ బ్రవేశించిన మనపూర్వుల యీశాఖ వాస్తుశిల్పములందు, రీతివైచిత్రినను, దానితో సమప్రఖ్యాతి నార్జించెను" రాజేంద్రలాల్ మిత్రుఁడు (Rajendra Lalmitra) తన "ఇండో ఆర్యను" (హిందూఆర్య) యనుసుప్రసిద్ధగ్రంథమున నిట్లు వ్రాయుచున్నాఁడు. "హిందూదేశమునకు వచ్చిన యార్యులు తమగ్రీకు సోదరులకుఁగల యట్టిమేధాశక్తినే కల్గియుండిరి. స్వీకృతదేశమున వారద్దాని నెట్లుపయోగించిరో చూడవలసియున్నది. అశోక మహారాజునకుఁ జాలకాలము పూర్వమే హింద్వార్యులు (Indo Aryans) శిలలతో నిర్మించుట బాగుగ నెఱింగియుండిరని యమ్మహారాజుయొక్క శిలాస్తంభములపై రమణీయతమముగఁ జాతుర్యముగఁ జెక్కఁబడి చెన్నారు చెక్కడములే నిర్వివాదముగ స్థాపించుచున్నవి."

దివ్యసౌందర్య నిర్మాణమును, బ్రనిమలాభిరుచిప్రదర్శనమునే యూరపుశిల్పకళా తాత్పర్యము, మెడిసిసుయొక్క వీనసు,(VenusDe Med icis) ప్రాగ్జిటెలిసు యొక్కయప్రొడైటు(Approdite Ot Protit eles) మైలో యొక్కవీనసు(VenusOf Mils) * నను విగ్రహము లిందులకుదాహరణములు.

---

* ప్రాగ్జిటిలినుఁడను శిల్పి నిర్మించిన యఫ్రొడైటీ దేవతా విగ్రహము ప్రాచీన విగ్రహములన్నిటిలో నతి ప్రఖ్యాతి గాంచియుండెను. ప్రాచీనులగు చీడియను(Cnidians) లదాని నామహా శిల్పాచార్యుని యొద్దఁగొనిరి. ఆదేశస్థులు, బిధినియా దేశ రాజగు నికామెడీసుఁడు (Nicomedes) వారి దేశీయఋణము నావిగ్రహ మూల్యముగా నిచ్చివేయుదునని చెప్పిన నీయద్భుత శిల్ప నిర్మాణమును విడువనొల్లరైరి. అనంతరమీ విగ్రహమును కన్‌స్టాంటి నోపిలు Constatino ple) నకు మార్చ నచట నది జస్టినియను (Justinia)ని పాలనమున క్రీ॥శ॥80 గల్గిన మహాగ్నిజ్వాలలలోఁ బడి నశించెను. అమూల్యమగు వస్తువున కట్టి విచారకరా

ఏషియాశిల్పకళ యిట్లుగాక, దానికిఁ జొక్కడుగా వికార భయంకరాకారములలో దిగెను. హిందూదేవాలయముల నలంకరించు జగన్నాథుఁడు, విష్ణు, గణపతి మొదలగు భీకరదేవతా విగ్రహములిందుఁ జేరినవే. అందము చందములేని యసహ్యకర భీకరాకారముల నిర్మించుటయందు నిపుణతా సామర్థ్య మమితముగ వ్యయపరచుటవలన శిల్పి యొక్క యభిరుచికిని, సౌందర్యావలోకన సామర్థ్యమునకును సహాయమాపాదించు దురదృష్ట ఫలితము బయలయ్యె. ఇందువలననే యర్చనారాధనాశ్రయములైన పవిత్రవిగ్రహములందుఁగూడ సొంపునుసౌందర్యము నొడఁగూర్ప నాతఁడు తనసంపూర్ణశక్తిని వినియోగించిననదివిఫలమై విజితమయ్యె. పూజాశ్రయమై, జ్ఞాపకార్థమైన ప్రతిబింబమై «యుద్దేశిక» (Uddesika) ముగ భద్రపరుపఁబడిన బౌద్ధాలయములందలి బుద్ధవిగ్రహమును జూడుఁడు. ఆవిగ్రహ వివిధావయవములందుఁగల భయంకర వ్యత్యాసములు పరమశాంతమూర్తి, నైతికవ

వసానము! ఈవిగ్రహము గ్రీకుశిలాసిని (స్వైరిణి) చరిత్రమున తెలుపఁబడిన మహాసౌందర్యవతి శిరోరత్నమగు ఫైరీని Phyren యొక్క దివ్య సుందరాకృతిని ననుసరించి నిర్మింపఁబడినది. ఎథీనియను ప్రభుత్వము వారామెపై తజ్జారత్వమునకు వ్యాజ్యము తెచ్చిరి. ప్రసిద్ధుఁడగు హైపెరిడీసు [Hyperides] ఆమె పక్షము నవాదింపఁబూనుకొనెను. న్యాయమూర్తులామెను శిక్షింప నిశ్చితులై యుండుట తెలిసి హైపెరిడి, యామె పక్షమున నొక్కటి, యొక్క ప్రతివాదము సల్పింప నమ్మక్షవేడెను. ఆతఁడామె మొలపై భాగముననున్న వస్త్రములఁ బూర్తిగఁ దొలగించి "చేయి గల్గినఁ బ్రతిరోధింపు"మని పల్కె. ఆన్యాయమూర్తులకు నేత్రపర్వ మొనర్చిన యయ్యద్భుత రూపరేఖావిలాసము లతిమోహ స్వభాంతికరములై యుండుటచేతా రామెను దక్షణమె నిర్దోషియని విడుదల చేసిరి. అనంతరమే థిస్పెనందలి గ్రామకులెల్లరుఁగూడి యామెకు గౌరవ చిహ్నముగ నతిపవిత్రమొనర్చిరే యితరమానవజీవము నెన్నఁడు నొందఁ గృతార్థత నొందియుండని మహాగౌరవమును, నిర్మల సువర్ణమయ విగ్రహము నిర్మించిరి. ఏమి! సౌందర్య[illegible]తి బాహ్యతచే నావృతమైయుండియు లోకము నెల్లఁ బనపదములకడ వ్రాలఁజేసి మ్రొక్కించుకొను సమర్థముగదా!

ర్తనుఁడు, బుద్ధిమంతుఁడు, నగు నాకపిలవస్తు పురమునీంద్రుని కవమా నకరములై యున్నవి. సరియగు నాకారములేని యాదుర్బలశిరస్సు వికాసములేనియామొద్దుకన్బొమలు, వాడియైన యాకూర్రినాన, కామాతురత్వముగల యారక్తోష్టము, విశాలమైన యామిడిగ్రుడ్లు, నివియన్నియుఁ గామాతురముగల వగలాడియగు వనదేవతయొక్క సిగ్గుమాలిన యవికసితాకృతియేగాని, దయాసింధువు, పరమశాంతమూర్తి, యతివినమ్రుఁడునగు నాపావనమూర్తియగు బుద్ధదేవునిది కాదు.

గీ॥ ‘‘అఁయభువి యందుదివియందు ♦ నిరుపమసర
కఁబులందుబుద్ధి మదగ్ర ♦ గణ్యుఁడఖిల
పూజితుఁడు, సత్తముఁడు, దయా ♦ పూరితుండు
పాల్పెసఁగు ధర్మనిర్వాణ ♦ బోధకుండు’’ .

(Light cf Asia)

(ఏషియాజ్యోతి)

జపానీయ (Japanese) బుద్ధుఁడు జపానీయ జాతీయుని యచ్చె. చీనాబుద్ధుఁడు చీనాజాతీయుల యాకృతిని గల్గియుండును. బర్మాదేశ బుద్ధుఁడచ్చుమగు మంగోలె (Mongol) సయాందేశీయ బుద్ధుఁడు, సరిగ, సౌష్టవములేని పీతజాతి (yellow race)యాతఁడే అవన్నియు ననుగుణము గానేయున్నది. అవివారి జాతికి సరిగనేయున్నవి. కాని సింహళీయ బుద్ధుఁడు సింహళత్తీణావస్థ యందలి యొకనీచజాతి హిందూసంఘమునుండి గ్రహింపఁబడిన భీకరాకారుడఁగు ద్రవిడుని బోలియున్నది. ఒకానొకచో జెనొఫేన్సు (xenopnanes) సింహాశ్వము లీశ్వరుఁడు గలడని విశ్వసించి తమకై తాము దేవుని విగ్రహమును నిర్మింప సమర్థములైన యెడల నవి క్రమముగ నొక్కొక్కటి తనకై యొకసింహము, నొకయశ్వమును, గావించుకొనునని చెప్పెను. ఎంతయుక్తమైన యభిప్రాయము! బౌద్ధులు తమప్రభుని జ్ఞాపకార్థమునుమూర్తిమంతమైన యొకవిగ్రహమునకై యపేక్షింతురేని శారీరమనోహర త్వాకర్షణలు

గల్గియుండెనని ఖ్యాతిగాంచిన యాపుణ్యమార్గ్ యొక్క సుందరాకృతినిబోలు నొకదానిని నిర్మించుకొందురుగాక. ఇపుడున్న ప్రకారమా విగ్రహమయ్యసదృశ మునీంద్రునికి నాతని యనుచరులకు సజీవావమానమై యున్నది.

యూరపియను శాస్త్రజ్ఞుల మాటనట్లుంచి, మనప్రాచీ నార్య ప్రథమావాసమునుగూర్చి హైందవు లేమివచింతురో చూడవలసి యున్నది. మనపూర్వులు మనకొసంగిన సంస్కృత గ్రంథములను వలోకించిన, మానవ జాతియందలి యార్యవంశపు టాదిమ నివాసము "మహామేరు" (Mahamera)వని తెలియఁగలదు. కాని "మహాపర్వత"మనునర్థ మిచ్చునిది భూభాగమున నెచటనున్నదో యన్వేషింప ప్రయత్నించిన పండితుల ప్రయత్నము లన్నియు విఫలమగుటచేదాని యునికియే కల్పనాకథ (పురాణము)నట్టిభ్రమ, కల్పనా చాతుర్యము, హిందూభావ ప్రభానము యొక్కయుత్పద్భూతసృష్టిగాఁ దలంపఁబడు స్థితికి వచ్చినది. అపరిమిత పరిమాణము గలప్రతివస్తువును మహామేరువుతోఁబోల్తురు. నవీనవ్యాఖ్యాత లయ్యది నాఁభూమియే గానివేఱొండు కాదందురు. ఇదియెంతయు యుక్తమైన యూహాగా మున్నది. ఇదివేఱు విధముగఁదలంచుట నలస మూఁవిజ్ఞానమునే తిరస్కరించి యొడఁపుచ్చఁగల కష్టమును దొలఁగింపఁ చున్నది.

ఈమహామేరువు మీఁదనే విశ్వకర్మకులపూర్వులందొక్కఁడగు త్వష్టప్రజాపతి కాంతిమయపట్టణమగు తన "తేజోవతీపుర"మును నిర్మించుకొనెనని చెప్పుదురు. దానిసమీపముననే "శ్వేతభూమియు, "శ్వేతద్వీపము" నుండెను. అవియేమిటనూ యవియెక్కడ నుండెనో యిప్పుడేమానవ మాత్రుఁడును జెప్పఁజాలఁడు. *

* ప్రొఫెసర్ విల్సనుగారు, "శ్వేత" తెల్లనివాఁడు, "శ్వేతాశ్వ" తెల్లని గుఱ్ఱముగలవాఁడు "శ్వేతశిఖ" తెల్లనిజుట్టుగలవాఁడు, "శ్వేతలోహిత" తెల్లనిరక్తముగలవాఁడు ననునల్వురు శైవబ్రాహ్మణులు గూడి "శ్వేతద్వీప" తెల్లనిద్వీపమునకుఁ జనిరని చెప్పుచున్నారు.

ప్రథమార్య దేశత్యాగులు మొట్టమొదట కాశ్మీరదేశమున స్థిరపడిరి. కాశ్మీరనామము "చీకటిని జెదరఁగొట్టివేయుట" యనునర్థమిచ్చు "ప్రకాశతిమిర" శబ్దములన్యస్తరూపము ; అనగా, మేమిఁకముందు విశేషముగఁ బోవుత్వష్ట ప్రజాపతి కాశ్మీరదేశాంధకారమును విచ్ఛేదమొనర్పఁడన జ్యోతిర్నగరము నుండి యిటకరుదెంచెనని యర్థము. ఈపదములు గూడార్థమున కెడమీయవే ; ఇదిహిందూ నాగరికతా ప్రథమ ప్రభాతముగాదే ; ఇతరాధారముల నుండి గ్రహింపఁబడి యీవుటలందుఁ గ్రోడీకరింపఁ బడినవృత్తాంత మీయూహాసత్యమైన దనుటకుఁ బ్రబలనిదర్శనము కాఁగలదు,

---

రెండవ ప్రకరణము.

ప్రస్తుతము కమ్మలరు, కంశాల, పాంచాల, తరచ్చా, ఆచారి, విశ్వబ్రహ్మ, దేవబ్రహ్మ, దేవకమ్మలరు, నవందనోష్ణి లనఁబరఁగు విశ్వకర్మ వర్ణము యొక్క మూలపురుషుఁడు విశ్వకర్మజాతి యొక్కవీర దేవుఁడు Heros Epnimos విశ్వకర్మయై యుండెను. భూమి యనునర్థమిచ్చుభూ, లేకభువనము యొక్కపుత్రుఁడన్న యాతనిజన్మ వృత్తాంతమాతఁడు దేవతగా నెంచఁ బడినవీరుఁడను నూహాను సమర్థించుచున్నది. ఆతఁడుజగన్నిర్మాణకుఁడగు మహాశిల్పిగ నెంచఁబడు చున్నాఁడు.

ప్రొఫెసర్ వీబరుగారి శ్వేతద్వీపముఁ[Waite Island]సిరియనుక్రైస్తవులేర్పఱచుకొనిన నివాసమనియుఁ నచట నాబ్రాహ్మణులా శ్వేతపురుషులు జహోవానుగొల్చుచుండఁ గాంచిరనియు, వారిచేఁ గ్రీస్తుచరిత్రము హిందువుల కెఱిగింపఁ బడెననియు, వీరద్దానిని దమమతమునఁ జేర్చుకొనిరనియుఁ దలంచుచున్నారు. ఇది వట్టియూహామాత్రమే. ఇది కేవలనుబద్ధమని దానిలలాటముననే లిఖింపఁబడి యున్నది.

ఆతఁడు సర్వశక్తుఁడగు మహాదేవుని స్థానమునాక్రమించుచున్నాఁడు. పాట్మాసు Patmos ద్వీపమున జాను John యనుజహోవా (Jehowah) తుహినధవళములగు శిరోజముల తోడను, ప్రజ్వలజ్జ్వాలాభములగు నేత్రయుగ్మము తోడను, నోటినుండి వెడలినట్టియొక నిశితద్విధారాక క్షేయకము తోడను, ప్రత్యక్షమయ్యెను. Revelation 1—18 ఈ తఁడు తండ్రిలుగావించిన దుష్కృతములకు మూఁడు, నాల్గుపురుషాంతరముల వఱకుఁ గలపిల్లలను శిక్షింపవచ్చు మండడు సమూయూపరుఁడగు దేవుడగుట చేత నీయుగ్రవిగ్రహ మూతనికతని స్వభావమునకుఁ దగియుండును. విశ్వకర్మ కాయమున నింతకంటె నెక్కుడుగఁగవిత్వము వెల్లివిరియుచుండును. అది నిర్వికారమై, కావ్యశృంగార సాంద్రమైన భావముయొక్క విచిత్రకల్పన. ఆతనికైదు శిరములుగలవు. అందొక్కొక్కటియు రోమనుల ప్రధానాచార్యుని శిరముసలంకరించు కిరీటముఁ బోలు నట్టిదిగాక, దేవతగనారాధింపఁబడిన యూమానవ మహామహులునికిఁదగు, నట్లంతకుఁ జెక్కుగట్లతి శోయించు కిరీటములతో రాజిల్లుచున్నది. ఆతనిపంచ ముఖములును, సద్యోజాత, వామదే, వాఘోర, తత్పురు, షేశానము లను ప్రత్యేకనామములతో నలరుచున్నవి. అందొక్కొక్క దానినుండి యాతని కొక్కొక్క సుతుఁడుద యించెను. సద్యోజాత ముఖమునుండి మనువు, వామదేవ ముఖమునుండి మయుఁడు, సఘోర ముఖమునుండి త్వష్టయుఁ దత్పురుష ముఖమునుండి శిల్పియు, నీశానముఖమునుండి విశ్వజ్ఞయుఁ జనించిరి. వీరికిఁగ్రమముగ, సానగ, సనాతన, అహాభూన, ప్రత్న, సుపర్ణావ్హయము లుండగలవు. ఇందేదోయొక దుర్గ్రాహ్య, గూఢ, సాంకేతి కార్థముండవలయును. ఏకముఖముగల జీవులనె చూడనలవడియున్న దృగింద్రియములు గలవారలకిది యత్యద్భుతముగఁ గన్పట్టును. ఈ ముఖములయందుఁ బ్రతి దానినోటినుండియు నొక సుతుఁడుదయించెనని నీవిషయమందాశ్చర్యమినుమడించుచున్నది. భావకల్పనా చాతుర్యమే యిద్దానికిఁగారణ

ము. ఈమానవమనశ్శక్తి ప్రధానమపారము. రోమనుల జానసు Janus] నకు రెండుముఖములుండెను. కటగరము నందలికందస్వామి కాఱుతలలుఁ బండ్రెండు చేతులునుండెను. గ్రీకులబ్రియారి యాసు (Briarios)నకు నూఱుచేతులుండెను. పురుష సూక్తము నందలిప్రథమఋక్కులో దేవుఁడు "సహస్రాక్షుఁడు" వేయికన్నులు గలవాఁడని చెప్పఁబడియున్నది. ఒక్కొక్కగుణ మొక్కచిహ్నముతో సంబంధింపఁబడుటచే నీకల్పనలన్నియుఁ సాంకేతికములు మాత్రమే. దృష్టియొక్క చురుకుఁదనము నేత్రానేకము చేతను, నైపుణ్యము, బాహుబాహుళ్యముచేతను దెల్పఁబడియున్నది. ఇదిభావమునకు స్పష్టమగు రూపమేర్పఱచుటే. మానవజాతి యొక్క పునరుత్పత్తి యాడముఁడు(Adam)నీవు (Eve)యను, ప్రథమదంపతులు నిషిద్ధఫలముదు జనిమాదిక నాటినుండిమానవునికిఁ దెలిసె. కావున, విశ్వకర్మయొక్క సందనులేవురు నాతని పంచవక్త్రముల నుండియుద్భవించిరనుట కేవల విరుద్ధముగా నుండును. ఇట్టిప్రసవము స్త్రీ పురుష సంబంధమగు శరీరశాస్త్రమందలి వినిశ్చిత విషయములన్నిఁటికినివ్యతిరేకమై యున్నది. ప్రాచీనమానవ మనస్సునకు సాంకేతిక భాషయందోల లాడుటన్ననతి ప్రీతి. అత్యధిక భావనాశక్తియే వారిప్రధాన లక్షణము. విశ్వకర్మకు పంచవదనములఁ బ్రసాదించినదీ భావనాశక్తి యొక్క కార్యమే. ఇదిప్రాచీన విషయమగుటచే విశ్వకర్మ యధికతమ గౌరవముతోఁ గొల్వఁబడు చుండెను. ఋగ్వేదమాతని నత్యంతవాగ్ధాటితో స్తోత్రము చేయుచున్నది. అందాతఁడు సర్వశక్తుఁడు, సర్వవీక్షకుఁడు నగుసృష్టికర్తగ వర్ణింపఁబడి యున్నాఁడు. పురాణములును మహాభారతము నాతనినిందించుచుఁబల్కెననుట సత్యమె, కానియీపుస్తకములు ప్రాముఖ్య ప్రశంసలో వేదముల కెంతయు నల్పములు. ("ధర్మంజిజ్ఞాస మానానాంప్రమాణం ప్రథమంశ్రుతిః । ద్వితీయం ధర్మశాస్త్రంతు తృతీయంలోక సంగ్రహం":—మానసారము) ఇంతియగాక యవి విశ్వకర్మ సంతతీయుల పారంపరికశత్రు

వులగు పురస్కృతవు గోబ్రాహ్మణుల చేగదింపఁబడినవి. ఈవిషయ మందలి దూషణలకు సమాధానము కాఁగను. ఆతఁడు సూర్యవంశీయుఁడు. అదిసర్వవంశములలో నుత్కృష్టతమ మైనది. విశ్వకర్మకులోత్పన్నులైల్లనాతని వలననేకస్థ్రి యుండుటచేఁ దప్పక వారియుత్కృష్ట వంశసాంఘికులేకావలయును. ఈవిషయమై యికముందు విశేషించి వివఁగలరు. విశ్వకర్మ యొక్కస్థానమును, బ్రాచీను లాతనియెడఁ జూపినభక్తి గౌరవములను గూర్చియిటఁ గొంచెము ముచ్చటింతుము.

హిందూగ్రంథ కర్తలు జగదుత్పత్తినిజెప్పుచోవాకొనఁగ, హిందూ వేదాంతు లంబోకభాగము వ్రాసైన నాయుత్తమస్థానము విశ్వకర్మ కొసంగియున్నారు.

సభూమిసచలం నైవ । సతేజోసచమారుతః
సచాకాశసంచిత్తంచ। సబుద్ధ్యాఘ్రాణగోచరాః
సచబ్రహ్మసవిష్ణుశ్చ । సచరుద్రాశ్చ తారకాః
సర్వశూన్యని రాలంబో । స్వయం భూవిశ్వకర్మణా"॥

"అపుడు నేలలేదు, నీరులేదు, నిప్పులేదు, గాలిలేదు, నింగిలేదు, జ్ఞానములేదు, వాసనలేదు, ఇంద్రియ ప్రాయములేదు, బ్రహ్మలేఁడు, విష్ణులేఁడు, రుద్రుఁడులేఁడు, నక్షత్రములులేవు, సర్వశూన్యమగు వ్యవకాశము మాత్రమేయుండెను. తనంతటఁ దానేసంభవించినవాఁడగు విశ్వకర్మ మాత్రమే యుండెను."

ఋగ్వేదమంత ప్రాచీనమైన దగు మూలస్తంభ మట్లు చెప్పుచున్నది. అందువిశ్వకర్మ సర్వదిశలయందుఁ గన్నులను, సకలదిశలందును ముఖములు, అఖిల దిశలందును కరములును, సకలదిశలందును పాదములును, గలదేవుఁడుగ వర్ణింపఁబడి యున్నాఁడు. ఆతఁడు సర్వవివేకి, సర్వవీక్షకుఁడు, స్వర్గవసుంధరాసృష్టికర్త, ఆతఁడేదేవతలకుఁ దన్నామముల నొసఁగును. తక్కినప్రాణులాతని, నాతనియుపదేశములకై యా

శ్రయించి యుండును. విశ్వకర్మ జాతిమూలపురుషుఁడగు విశ్వకర్మకొ సంగఁబడిన గౌరవమిట్టిది. ఆతని ముఖలక్షణ మితర హిందూదేవతల లెను గ్రవైఖరీ యుతముగాదు. దయాళుత్వమే యాతని ముఖముఖ్య స్వభావము. బ్రాహ్మణులు బ్రహ్మ యొక్కముఖము నుండియు,క్షత్రి యులాతని బాహులనుండియు, వైశ్యులాతని తొడలనుండియుఁ శూ ద్రులాతని పాదముల నుండియు, నుద్భవించిరని చెప్పుదురు. ఇటఁజె ప్పఁబడిన బ్రహ్మయు విశ్వకర్మయు నొక్క స్వయంభువు, నగోచ రుఁడగు జగత్కర్తయునగు నొక్కమూర్తియే.

మూడవ ప్రకరణము.

విశ్వకర్మయొక్క పంచ పుత్రులు.

విశ్వకర్మయొక్క పుత్రులేవురు నాతని ముఖములనుండి యుద్భ వించినట్లు చెప్పఁబడుచున్నది. కావున వారు బ్రాహ్మణులు. వారు బ్రాహ్మణులను నీయర్థాంశమును స్పష్టము, నిరాధారమునగు వట్టి వక్కాణముపై నాధారపడుపక, తదాధారముగఁ దద్విషయమై యు త్కృష్టతను తమ ప్రామాణ్యమగు వేదములనుండియె యుదాహ రింతుము.

“ ఋగ్వేదం చ మనుశ్చైవ
యజుర్వేదం మయస్తథా
త్వష్టానాం సామవేదం చ
అధర్వణా శిల్పిక స్తథా
విశ్వజ్ఞః ప్రణవం వేదం
పంచ వేదం తు బ్రాహ్మణాః”

“ మనువు ఋగ్వేదమును, మయుఁడు యజుర్వేదమును, త్వష్ట

సామవేదమును, శిల్పి యధర్వణ వేదమును, విశ్వజ్ఞ ప్రణవవేదమును రచించిరి. ఈపంచవేదులును బ్రాహ్మణులు ”

ఈమూలమునుండియె తద్వర్ణమును వ్యాపారమును రెంటినిగూడ నిశ్చయించు నింకొక్క యుదాహరణముఁ బ్రదర్శింతుము.

,, అయోమనుశ్చ ఋగ్వేదం
మయోదారు యజుస్తథా
తామ్రింత్వష్టా రజా సామం
శిలా శిల్పి అధర్వణః
విశ్వజ్ఞ స్వర్ణ ప్రణవాం
పంచ బ్రహ్మ విధీయతే. ”

,,మనువులోహకారుఁడు,ఋగ్వేదకర్త,మయుడు, దారుకారుఁడు యజుర్వేదకర్త,త్వష్టతామ్రకారుఁడు, సామవేదకర్త,శిల్పిశిలాకారుఁడు, అధర్వణవేదకర్త,విశ్వజ్ఞస్వర్ణకారుఁడు,ప్రణవవేదకర్త,ఈపంచవేదములవారును బ్రాహ్మణులని తెలిసికొనుము. ”

ఇంకొక్క యుదాహరణ, మీమూరు వైజయంతమునుండి, విశ్వకర్మ కులోత్పత్తి బ్రహ్మనుండియే యను సంశమును దురాక్షేపణా సందేహములకుఁ దూరముగావించును.

,,సన్సృత బ్రహ్మ పురాహిలోకం
పూర్వాగ్నినాయామ్య దిశేచ వ్యాప్తం
తదన్య భూతాని బలాని తత్ శిఖం
నత్యాద విచ్ఛేద ప్రజాపతీభ్యః ”

,,అతి ప్రాచీన కాలమునఁ బ్రాగాగ్నేయ దక్షిణములం బాలించిన బ్రహ్మ జగత్తును సృజించెను. ఇట్లు సృజింపఁబడిన ప్రపంచమునఁ గిరీటము నిర్మించుటకు బ్రహ్మతక్కఁ దక్కిన దేవత లనిపుణులనవ్వలు

నిజముగ, నీకిరీటనిర్మాణము చేయువర్ణము (విశ్వకర్మ వర్ణము) బ్రహ్మ నుండియే జనించెను."

జన్మచే బ్రాహ్మణులైనవారు విశ్వకర్మయొక్క సుతులేవ్వరు మాత్రమే కాదు. జన్మచే విశ్వకర్తకుల సాంఘికులైన యెల్లరకునుగూడ నయ్యుత్పత్తికి నామమునకు నధికారముగలదు. బ్రాహ్మణుఁడు బ్రహ్మముఖోత్పన్నుఁడగుటచేత, నాతఁడగ్రజన్ముఁడగుటచేత, నాతఁడు వేదాధికారియగుటచేత, నాతఁడు న్యాయముచే సర్వసృష్టికిఁ బ్రభువై యొప్పుచున్నాఁడు. (మను 1. 93. పు 25)

విశ్వమున కాచార్యుఁడను "జగద్గురు" నామమును ధరింప విశ్వకర్మకుల జనులకు మాత్రమే యధికారముగలదు. (విన్స్లోసుగారి నిఘంటువు (Winslows-Dietanoary) జగద్గీతకీర్తి, తిరువాన్కూరు నివాసి, ప్రచ్ఛన్న బౌద్ధమతమగు నద్వైతవేదాంతముయొక్క స్థాపకుఁడు, శ్రీ శంకరాచార్యుఁడు, మానిలీపట్టణమున విడసినప్పుడు తాను "జగద్గురుఁడ"నని చెప్పుకొనెను. తమబిరుదమును బ్రాణసమానముగ నీర్ష్యతోఁజూచుకొను దక్షిణ హిందూదేశ, దేవకమ్మలరులు మౌనగాఁడుగఁ గాన్పించు నొకఁడు తమ ప్రత్యేకస్వము నపహరింప యత్నించుచుండెనను గోపముతో నాతని కాఘుపతకుఁ ల యర్హత నాతని బ్రశ్నింప నావిఖ్యాత వేదాంతి యీక్రింది పద్యముల గీతమొనర్చె.

"ఆచార్యో శంకరో నామ
త్వష్టపుత్త్రో న సంశయః
విప్రకూల గురోర్దీక్షా
విశ్వకర్తం తు బ్రాహ్మణః"

"నాపేరు శంకరాచార్యులు. నేను త్వష్ట సంతతీయుఁడను. నేను విప్రకుల యజ్ఞోపవీత (పవిత్రసూత్ర) ధారణావిధి నుపదేశింప నరుదెంచితిని. నేను విశ్వకర్మవంశ బ్రాహ్మణుఁడను" (శంకరవిజయము.) విశ్వకర్మకులజులు బ్రాహ్మణుల కిది యమోఘ నిదర్శనము.

నాలుగవ ప్రకరణము

మహాసమ్మతరాజు సూర్యవంశస్థుఁడు.

మనువు విశ్వకర్మయొక్క ప్రథమ కుమారుఁడు. మనునామము (వేదముల) తెలిసికొనుటయను నర్థమిచ్చు "మన్" అను ధాతువునుండి వ్యుత్పత్తిమైనది. "ప్రజాపతి" మనువనేక వేదాంగములందు ఉత్తీర్ణుడైన యొకానొకఁడని మేధాతిథి వచించుచున్నాఁడు. గోవిందరాజుడాతనితో సంపూర్ణముగ నేకీభవించుచు మను వొక గొప్పజ్ఞాని యనిచెప్పుచున్నాఁడు. కుల్లూక భట్టుఁడు మనువున కంతకంటె నుత్తమము నుత్కృష్టమునగు జ్ఞానము నొసఁగుచున్నాఁడు. మనువు పరమేశ్వరుని కళలేక యవతారమేయని యాతఁడు నక్కాణించుచున్నాఁడు. మనువు ప్రజసమ్మతిచే రాజ్యాధికారమును సంపాదించినరాజుగ వర్ణింపఁబడి యున్నాఁడు. మనమాతని నీరీతిగనె యెఱుఁగుదుము. ఆతఁడే మహాసమ్మతరాజు, ఆతనినుండియే ఘనతకెక్కిన సూర్య, చోళ, చాళుక్య, మహారాజవంశము లుదయించెను. ఆతఁడు విశ్వకర్మ కులలోహాకారుఁడు, సూర్యవంశస్థుఁడు. విజయునిమొదలు మహేశునివఱకుఁగల మనరాజులెల్లరును సూర్యవంశీయులు లోహాకారరాజగు నీమనువునుండియే యావిర్భవించిరి. కాని జగమెల్ల దయాసాగరమగు హృదయమునకును, వాచామగోచరమృదుత్వముగల యంతరాత్మకు, నెవనికిఁ బ్రణమిల్లు నామహానుభావుని మహాప్రతాపము ముందీరాజులుఁ బ్రభువు లెల్లరు వెలవెలబోవుదురు. మా చెప్పునాతఁడ శాక్య రాజకుమారుఁడగుటచే లోహాకారరాజగు మనువుయొక్క సంతతియందే సరిగ జన్మించియుండిన మహనీయుడగు బుద్ధుఁడని గ్రహింతురుగాక.

విశ్వకర్మ సంతతీయులు చెన్నపురియందును సింహళమందును గూడ నధునాతనగోబ్రాహ్మణులయొక్కయుఁ గోవిలయొక్కయుఁ గుట్రలవలనఁ దమస్థానమును గోల్పోయియున్నవారు హిందూదేశమునందుఁ

కొన్నిప్రదేశములందిప్పటికినిసమధికగౌరవమునొందుచున్నారు. వాసికె క్కిన గొప్ప పుణ్యక్షేత్రమును, గొప్పయాత్ర స్థలమునగు తిరువనమ లైయందు మృతబ్రాహ్మణుని యుక్తమగు నుత్తరక్రియలన్నింటిని గత జీవుఁడగు విశ్వబ్రాహ్మణుని భూస్థాపనమునఁగూడ నాచరింతురు. ఉ త్తరహిందూస్థానమునఁ గొన్నిచోట్లలో వారు (వైశ్యకర్మణులు) ప్రభు వులై పాలించుచున్నారు. అట్లైనఁ జెన్నరాష్ట్రమునను సింహాళమునను దాము సమ్మెకట్టకొంచెపటుపనెంచిన వర్ణముతో సామ్యమునకేమాత్ర పుటక్కతయులేక, వారిపై నాధిక్యమునలేలేని వేఱొకకులము వారువీరిని (విశ్వబ్రాహ్మణులను) దక్కువజాతివారుగఁ దలచుటనుఁ గలరహస్యమే మి? ఇద్దానికిఁ గారణము వైశ్వకర్మణులనుసమయమునకయసమయమ నకనిరంతరము దూషించుకొఱకే యేర్పడినబలవంతమగుగోష్ఠీదుష్ట వర్గ మునఁ గానవచ్చు. వైశ్వకర్మణులు స్వల్పసంఖ్యాకులగుటచేత, నైక మత్య శూన్యులగుటచేత, నిష్టమున్నను లేకున్నను నిర్బంధవశమున నీయగౌరవమునకు లోబడవలసివచ్చె. అయినను వారు యదార్థబ్రా హ్మణస్థానమునకుఁగల తమ జన్మాధికారమును కోల్పోజాలరు. గోష్ఠీ దుష్టవర్గముల వలని వైరమెంత మిక్కుటముగ నున్నను లెక్కసేయక బ్రాహ్మణస్థానమునకుఁగల తమయధికారమును నొక్కి వక్కాణించుట కును, స్థిరముగ స్థాపించుటకును వారు తమజడశ్శోపేటులనుండి ముం దొకనాడు మేల్కాంచి, లేచి, పూర్వౌన్నత్యముం బడయఁగలరు.

ఈవిషయమై ప్రాక్ప్రామాణ్యముల నుదాహరించుటకొంత నిలిపియుంచి యిటుపటుఁగూడ పక్షపాతపు టభిప్రాయములచే బాధిం పఁబడని స్వయంపరిశోధన గావించిన పాశ్చాత్య పండితులిద్దానిని గూర్చి ఏమని వచించిరో చూచుదము.

పక్షపాత రహిత స్వతంత్ర విమర్శకుఁడగు కాడ్వెల్లరు—వాడి యను నొకన్యాయవాది (బారిష్టర్—ఎట్—లా) 1884 నవంబరు 21

వ తేదీ "మెడ్రాసు టైమ్స్" నందు విశ్వకర్మ వర్ణమునుగూర్చి మాట్లాడుచు నిట్లువ్రాసె:— "శిల్ప (Masoury or True masonry) మహారాష్ట్రమున రెండువేలనాటిది. తచ్చిహ్నములు కొన్ని దేవాలయములపైఁ జెక్కఁబడి యున్నవి. ఈజాతి ఖచితమైన బ్రాహ్మణ వర్ణము"

ఈరంగముననే స్వతంత్ర పరిశ్రమ చేసిన డాక్టరు. ఎ. సి. బర్నెలుగారు ప్రస్తుతము తంజావూరు గృహ గ్రంథాలయమందున్న మూల స్తంభమను గ్రంథముయొక్క యతి ప్రాచీన ప్రతినొకదాని నుదహరించుచు నిట్లు చెప్పుచున్నాఁడు. "ఇది యీశ్వర షణ్ముఖసంవాదమై యైదుశాఖల శిల్పులయందొక్క శాఖ కొక్క వేదము చొప్పున నైదు వేదములుగలవనియు, విప్రవేదములు నట్టివి గాన వియుఁ జూప నుద్దేశింపఁబడినట్లు కాన్పించుచున్నది".

పూజ్యులగు జె. ఇ. పాడ్జిల్లను మతగురుని నిష్పాక్షికవంతుఁడు "క్రిష్టియనుకాలేజీ మాగజైను" 8వ సంపుటము 284వ పుట యందిట్లు వ్రాయుచున్నాఁడు. "తమయందనేకులు కమ్మరి, యిత్తడి, రాగి, పనులుచేయువారుగ నున్న స్వర్ణకార వర్గములు తమనుఁదామే, వేదములందుఁ దమయధికారముగల్గి, తమకర్మకాండయే కల్గియుండి తెగ బ్రాహ్మణులుగ నున్నారు".

హంటరు తనహిందూదేశ చరిత్రమున నార్య నాగరికతనుగూర్చిచెప్పుచు నిట్లు వ్రాయుచున్నాఁడు. "వేదములందుఁ జేర్పఁబడిన యార్యజాతులనేక సమూహముల నేర్పఱచియుండిరి. వారిలో దారుకారులు, నితరశిల్పులునే గాక లోహకారులు, తామ్రకారులు, స్వర్ణకారులు, గూడనుండిరి.

హైందవ ప్రామాణికులయందు రాజేంద్రలాలుమిత్రుఁడు తన "ఇండో ఆర్యన్" (హిందూఆర్య) యందీయభిప్రాయమును గట్టిగ బలప

ఋచుచున్నాఁడు. ఈయుదాహరణల మొత్తపుబలమున విశ్వకర్మ వంశజులు నిశ్శంకిత బ్రహ్మత్వగల్గి వేదములందుఁ జేర్కొనఁబడిన బ్రాహ్మణు లేయైయుండుటచే, వారే స్వచ్ఛమైన యాదిమబ్రాహ్మణులని స్థిరపడుచున్నది. బ్రహ్మస్థానమునకు విశ్వబ్రాహ్మణులకుఁ గలయధికారములను దమసారంపరిక శత్రువులగు నాధునిక హిందూదేశ బ్రాహ్మణులకును, సింహళ గోపీలకును, గదల్ప సాధ్యముకానంత దృఢముగ స్థాపించుపవిత్రశాస్త్రముల యస్పృచ్ఛనీయాధికారము ముందీ స్వతంత్రపండితుల ప్రమాణముఁ గూడ వెలవెలపోవుచున్నది.

అనంతరము మహాసమ్మతరాజుగ నెన్నుకొనఁబడిన మనువుయొక్క వంశమాలోచనాపరుడగు ప్రతిమానవునికి నిప్పటికి స్పష్టమై యుండవలెను. విశ్వకర్మ ముఖోద్భవుడగుటచేత నాతఁడు విశ్వకర్మకులమునకుఁ జెందిన బ్రాహ్మణుఁడే. అదియుగాక యాతఁడు సూర్యవంశీయుఁడు. ఆతనిసంతతీయులకుఁ దమపూర్వికుని వంశమున కధికారముగలదని యీక్రింది ప్రాచీనసింహళీయోక్తి వలనఁ దేటబడుచున్నది. "శుద్ధసూర్యవంశ మనుకులమహాంతీ గరునవందన్నో" మహాంతీయందలి మను సంతతీయులగు స్వచ్ఛమైన సూర్యవంశ నవందన్నోలు.

అయిదవ ప్రకరణము.

వ్యాసునిద్రోహముచే మందోటీనగరము విధ్వస్తమగుట.

పూర్వోదాహృతాను వాదమునందలి మను సంతతీయులు. ప్రస్తుతము మందోటీ (Manottte) యనఁబరఁగుచున్న మహాంతీనగరమందలి స్వర్ణకారులు. "సిలన్ గజటీర్" (సింహళస్థలనిఘంటువు) 158 వ పుటయందిట్లు వ్రాయుచున్నది:—"మందోటీనార్థరన్ప్రావిన్సు (ఉత్తరరాష్ట్రము) నందరిపాక్కు 13 మైళ్ళదూరమునఁ గొలం

బో నుండి జన్నాకుం బోవు ప్రధానమార్గమున నున్న గ్రామముతప్పూర్వ దిశయందలి దవ్వుననున్న పురాతన గ్రామజీర్ణశేషము లోక స్వర్ణకారసంఘవాస స్థలమనియైతిహ్యగాథగలదు.” చనువరులింత మాత్రముననే మాంతి' (Manti) గ్రామమెట్టిదో, తన్నివాసులగును ప్రసిద్ధవర్ణస్థులెవ్వరో, తత్పాలకులగు నృపశేఖరు లెవ్వరో లెస్సగ గ్రహింపజాలరు.

మహాంతీనగరము క్రీస్తునకు 600 సంవత్సరములకు బూర్వము విశ్వకర్మ వంశస్థులందొక శాఖవారిచే నిర్మితమై తన్నివాసమై యుండెను. వారుమనుసంతతీయులనియు, వారిదిసూర్యవంశమనియుపూర్వోదాహృతసింహళవాక్యమేదృఢముగస్థాపించుచున్నది. అయస్కాంతదుర్గపరిరక్షిత మగునీనగరమునందత్పరిపాలకులగునాగ్ని రాజశేఖరులు వసించియుండిరి. వేదవ్యాసుడనబడు తొందరిమల సంభూతకృష్ణద్వైపాయనవ్యాసుడు పౌరులందు గలతలు గల్పించి భర్తృలహరి (Bartulahari) రాజును తత్పట్టణముపై నుసిగొల్పె. ఈతండా దుర్గమును ముట్టడించి, పైబడి తగులబెట్టె, నగరము నిర్మూలమయ్యె. విశ్వకర్మలును జెల్లాచెదరైరి. వ్యాసుడు తత్సంపూర్ణనాశార్థియై ధరణియను హిందూరాజును బ్రోత్సహించి వారిపై వృత్తిపన్ను విధింపజేసె. జంబూద్వీపమందలి యేబదియాఱుదేశముల ప్రభువులును దమసలహాతోడనే పాలించుచుండగా, నిట్టిపన్నిచ్చుటెంతవఱకు నెక్కుడనాచారమై యుండకపోగా నిప్పుడేల యీయవలెనని విశ్వకర్మలేయకరిమకర విధానమునొల్లమని ఖండితముగ జెప్పివేసిరి. తత్తిరస్కారమునకు ధరణికృద్ధుడై వారెల్లరిని బందియందుంచె. పరిసరపురపరిపాలకుడగు దేశాయి పెద్దన్నగారు (Tajei Patamarju) విశ్వకర్మలయెడ జూపబడిన యీ దురాదరణచే నొడలుమండి ధరణిరాజదుర్గమును ముట్టడించి వశము చేసికొనె. ధరణియిట్లు దుష్ప్రథావలంబియై విగతప్రాణుడయ్యె.

మహాంతీపురపతనము వైశ్వకర్మణుల రాజకీయాధికారమునకశనిపాతమయ్యె. తరతరములనుండి పాదుకొనియుండిన యొకనగరమును, నొకప్రభుత్వమునిట్టుపరమదుర్మార్గుఁడగు వ్యాసునిద్రోహకారణమున నంతరించె.

——:o:——

ఆరవ ప్రకరణము

వ్యాసుఁడు వైశ్వకర్మణుల మతాధికారమునకు భంగమొనర్చుట

వైశ్వకర్మణుల రాజకీయాధికార విధ్వంసమందుగృతకృత్యుఁడై యిఁకనేబుషితన్మతాధికారమునుఁ గూడ నడుగంటఁజేయబూనె. స్వచ్ఛమైన యాదిమబ్రాహ్మణులగు విశ్వబ్రాహ్మణులే జంబూద్వీపమునఁ బాలించి సర్వరాజకుటుంబములకును మతగురువులై యుండిరి. ఇట్టి ప్రబలస్థితినుండి వారిని దరిమివేయ, వ్యాసుఁడు తన తంత్రజాలముఁ బన్నఁజొచ్చె.

సొరీణ్ పరిమళ రాజు (Soreen Raja Parimaealam) కాలమున వ్యాసుఁడు స్వర్ణకారులను దప్పించి తన్నునువనకుటుంబము వారిని రాజకుటుంబపుటాచార్య పీఠమునఁ బ్రతిష్ఠింపుమని యధిపుఁ బ్రేరేపించె. పాపమీప్రార్థన కఱకుగనిరాకరింపఁబడె. ఇంతలో రాజుమృతినొందఁదత్సోదరుఁడు సింహాసనమధిష్ఠించె. వ్యాసుఁడీ నూతనరాజుకడఁజేరి పూర్వమువలెనే ప్రార్థించి మఱలపరాజితుఁడయ్యె. కాని యీపరిభూతిపట్టుదలను రెచ్చఁజేసి పునఃప్రయత్నమునకుఁ బురికొల్పె. పరిమళరాజునకుఁ గళింగుఁడను నొకలంజెకొమరుఁ డుండెను. ఈతఁడు పరమదుర్మార్గుఁడు. కూరప్రతిజ్ఞలచే నొసకొల్పఁబడి కళింగుఁడు పదంపడిగావించిన మహాఘోరపాతకమునుబట్టి చూడవ్యాసుఁడును దౌష్ట్యమున నాతనికణుమాత్రమును దీసిపోవువాఁడుగాఁ డనుటస్పష్టము. వ్యాసుఁడీ

కళింగునిజేరితన్నును దనకుటుంబమును రాజగృహాచార్య పీఠమునసుంప నొప్పుకొన్నయెడల, నపుడు పాలించుచున్న చక్రవర్తినిజంపి సింహాస నమాక్రమింప నాతనికిఁ దోడ్పుదునని ప్రతినసల్పె. ఇందువ్యాసుఁడు సంపూర్ణముగఁ గృతార్థుఁడయ్యె. వ్యాససహాయ్యమునఁ గళింగుఁడు పినతండ్రినిజంపి గద్దెమెట్టె. ఈబాలరాజు వైశ్వకర్మణులె మతగురువు లుగ నెల్లెడల నంగీకరింపఁబడుటచే వారికపకృతినెంచకయె వ్యాసునికిఁ దానొనర్చిన వాగ్దానముఁ జెల్లించుకొననెంచె. పవిత్రగౌరవములనిరు వాగులవారికిని బంచిపెట్టుటతో నిరువురిని సమాధానపఱుపఁదలఁచె. కానియాతఁడిసుమంతయు ననుమానింపని ప్రాంతము నుండియె ప్రతి ఘటనము ప్రారంభమయ్యె. వైశ్వకర్మణులీకార్యమున సత్యాగ్రహమును దృఢీకరించిరి. కళింగుఁడును గుపితుఁడై యాగౌరవస్థానమును వ్యాసు నికి నాతని కుటుంబమునకు నొసఁగ. ఇదయత్యంత విషపర్యవసానము గాఁ బరిణమించె. విశ్వబ్రాహ్మణులీక మతసంస్కారములు సలుపకుం డుటచేఁ బ్రజలు వ్యవసాయాదుల నుల్లంఘించిరి. వ్యాసుఁడు సింహుల కుఁదగినవాఁడే. రాజుచేఁదన్నుఁ జేరినవారెల్లఁ గుడిచేతివారనియుఁ గడ మవారెల్ల నెడమచేతివారనియుఁ జాటింపఁజేసె. చెన్నరాజధానియందలి సాంఘికపరివర్తనారంభమిట్టిది. ఇప్పటినుండి విశ్వబ్రాహ్మలీక స్వర్ణ కారకులస్థుల పరిచ్యుతియుఁ బదితరజాతులయభివృద్ధియుఁ బ్రారంభమ య్యె.

ఏడవ ప్రకరణము

చెన్నరాష్ట్రీయ వైశ్వకర్మణులు.

గతానేకశతాబ్దములనుండి చెన్నరాష్ట్రవిశ్వబ్రాహ్మణులుహిం దూసంఘమున నాధిపత్యమునకై యిప్పుడు బ్రాహ్మణులనబరగుచున్న

వారితో ఘనతమీఱ హోరాహోరిపోరుసల్పిరి. వీరువెల్లాలాలతోడను నాతఁగతిలోఁ జేరినయితర సంఘములతోడను బోరనిరసించిరి. వారి సంగరములన్నియుఁ బ్రిస్తుతగోబ్రాహ్మణులతోడనే. హంటరద్దానిని గట్టిగ బలపఱచుచు నిట్లుచెప్పుచున్నాఁడు:—"స్వర్ణకారులు బ్రాహ్మణాధికారము నతితీవ్రముఁగ నిరోధించి, పవిత్రసూత్ర [యజ్ఞోపవీత] ధారులై మతోపదేశకాచార్యాది నామములతో వ్యవహరించుఁ గొర మార్గికమార్గదర్శకులు తామేయని తరతరములనుండి వాదించుచుండిరి." ఇరుపక్షములకును గలయీస్థిరరూపము దాల్చినస్పర్థవలనఁ బెక్కు తగవులుద్భవింపఁ బలుమారులు న్యాయస్థానమధ్య వర్తిత్వమవశ్యమయ్యె.

ఇందుమొదటి వ్యాజ్యమగు నెం 18, 1894సం॥ మచిలీపట్టణం అసిస్టెంట్ మాజిస్ట్రేటుగారి కోర్టునజరిగెను. ఫిర్యాది, ప్రభుత్వమువారు; ఎదిరి, శివకోటివీరభద్రుఁడు. ఇండిక్ట్మెంట్ (దోషారోపణము) నందారోపింపఁబడిన యపరాధమేమన:—"ఒకతెగవారిచేఁ బవిత్రమైనదిగఁ జూడఁబడిన యొకవస్తువును, వారిమతమునవమానించునుద్దేశముతోఁగాని, యామనుష్యులు తమమతమునకదినిందగాఁ బరిగణింపవచ్చునని తానెఱిఁగియుండిగాని, మైలపఱచుట [అపవిత్రముచేయుట] మూలమున నిండియన్‌పీనల్‌కోడ్ సె 295 ప్రకారము శిక్షింపఁదగిననేరముచేయుట" అభిప్రాయము, నిరపరాధియని, తీర్పురీతిగనున్నది:—"ఈవ్యాజ్యము ప్రథమమున బందరుస్టేషనరీసబ్ మాజిస్ట్రేటువారిచేఁగైకొనఁబడినది. కాని యెదిరితరపు న్యాయవాదిప్రార్థనపై దానిని డిస్ట్రిక్ట్‌మాజిస్ట్రేటుగారు నాయొద్దకుమార్చిరి. కులముచేస్వర్ణకారుఁ (Gold Smithe)డైన యెదిరిగడచిన మహాశివరాత్రినాటిరాత్రి రుస్తుంబాదా, మచిలీపట్టణముననున్న కాశీవిశ్వేశ్వరస్వామియొక్క యాలయమును జొచ్చి నారికేళజలమును లింగముపైఁ బ్రోక్షించుటమూల

మున నభిషేకక్రియ నాచరించినాఁడనియు, నందుచే బ్రాహ్మణులు తమమతమునిందపఱుపఁ బడెననియు, లింగము మైలపఱుపఁ బడినదనియు, సంప్రోక్షణఁ పరిశుద్ధము చేయుటవశ్యమనియు, నెంచిరన్నదే యీఫిర్యాదు.

1885సం॥ నెం. 421, 422 క్రిమినల్ రివిజన్ కేసులలోఁ దీర్పు చెప్పిన యిరువురుపండితన్యాయమూర్తులు (Judges) భిన్నాభిప్రాయులై యుండిరి. కాని యీవిషయముసంపూర్ణన్యాయపీఠము (Full Bench) నెదుటబెట్టఁబడి యుండకపోవుటచేఁ బ్రామాణ్యములగు తీర్పు లోపముగనున్నది. కావున, "శె 295. భిన్నమతావలంబులయందె కాని కులవైషమ్యావేశితులగు భిన్నవర్ణములందు వర్తింపదనుటకుఁ దగిన కారణములులే" వన్న భిన్నాభిప్రాయులైన విద్వన్న్యాయమూర్తిగారి విముఖాభిప్రాయమునెడ గౌరవముంచుచు, "మైలపఱచుట"యను మాటతొలుతటి యర్థమును గోల్పోయి యీసందర్భములందు వలెనె యిచటను "ఆచారకర్మప్రకారము మైలపఱచుట" యని గ్రహించవలెనన్న జస్టిస్ ముత్తుస్వామిఅయ్యరుగారి యభిప్రాయమును స్వేచ్ఛగ ననుసరింపవచ్చునని తలఁచితిని.

నెం. 295, 298ల నేర్పఱచుటయందు దొమ్మిపోరాటములందు బరిణమింపఁ గలసర్వకారణముల నెఱుఁగఁద్రొస్సు-టీ శాసననిర్మాత (Lawcowissiongr) గారిముఖ్యోద్దేశము. ఈపురమునందే తమయథాకారస్వాతంత్ర్యములను సంరక్షించుకొనఁ బ్రయత్నించుచున్న కోమట్ల (వైశ్యుల) నును, బ్రాహ్మణులను, గలబలనస్మత్ ద్వేషమెంతటికృత్యములఁ జేయింపకుండఁ గలదో చెప్పఁదరముగాదు. ఒకకోమటికొట్లయందుఁ బనిచేయుచున్న ముద్దాయి యాతనిచే బ్రాహ్మణులనీవిధముగఁ బరాభవింపఁబురికొల్పఁ బడెననికూడ సూచింపఁబడినది. కాబట్టినేను సాక్ష్యము పుచ్చుకొన్నాను. ముద్దాయిస్వహస్తములతోడనే యభిషేకక్రియ గావించినట్లొప్పుకొనుచున్నాఁడు.

ఇట్లాతఁడు బ్రాహ్మణుల మతమును నిందపఱచుటకే చేసెనో, లేక, యట్లుగానియెడలఁ దానొనర్చిన కార్యము, "లింగమూర్తిని మైలపఱచుట," నుబ్రాహ్మణులు తమతమ నవమానించుటకే చేసినట్లు గ్రహింపవచ్చునని తెలిసియుండిచేసెనో యిఁక నిశ్చయింపవలసియున్నది. స్వర్ణకారుఁ (Gold Smith) డభిషేకక్రియ నాచరించుటచే, బ్రాహ్మణుల యుద్దేశప్రకారము లింగము మైలపడినదనియు, నందుచే సంప్రోక్షణ మవశ్యమైనదనియు ఫిర్యాదితరపు, సాక్ష్యమునిష్కర్షగాఁ దెల్పుచున్నది. ముద్దాయియొక్క యుద్దేశము— (ఎ) ప్రథమసాక్షియగు నర్చకుఁడు (గుడిపూజారి) ముద్దాయిని గుడియందుఁజూచెను. తానాతని స్వయముగ నెఱిఁగియుండెను. తాను తిరిగి వచ్చునంతవఱకు నాతనిని సందియొద్ద నుండుమనెను. (బి) ముద్దాయియొక్క సోదరుఁడీ యపరాధమునకే విశాఖపట్టణము టౌను మాజిస్ట్రేటుగారిచే శిక్షింపఁబడెను. (సి) ఈపురమున వైశ్యులకును బ్రాహ్మణులకును గొప్ప వివాదము ప్రజ్వలించుచున్నది. ముద్దాయి, యొకవైశ్యునిచే నిరువురికిని సమానశత్రులగు బ్రాహ్మణులఁ బరాభవింపఁ బురికొల్పఁబడెనను నీయంశముఁబట్టి యూహించవలెనని కోరుచున్నారు. ఐనను నాకిందుద్దేశము గోచరింపఁలేదు. అర్చకుఁడు తిరిగి వచ్చువఱకునేల వేచియుండవలయునో ముద్దాయికిఁగారణము తెలియదు. అందుచే వేచియుండలేదు. ఆతని సోదరుఁడు టౌను మాజిస్ట్రేటుగారిచే శిక్షింపఁబడినమాట సత్యమేకాని, యాదోషస్థాపన డిస్ట్రిక్టు మాజిస్ట్రేటుగారిచేఁ ద్రిప్పివేయబఁడి జరిమానా ముదరా యీఁబడినది. ఇట్లేలజరిగినదని నేను ముద్దాయినడుగ నతఁడు తనసోదరుఁడు చేసినదెంతమాత్రమును దోషము కాకపోవుటచేతనే యని చెప్పెను. నాకీయుత్తరము యదార్థమైనదిగను సకారణమైనదిగను గాన్పించినది. తృతీ (సి) యాంశమాధారములేని యూహామాత్రమగుటచే నిచట విచారింపనక్కఱలేదు. మీఁదు మిక్కిలి యాతఁడు బ్రాహ్మణుల నవమానింప నెంచి

యున్నయెడలఁ దనయుద్దేశమును సంపూర్ణముగ స్పష్టపఱచియే యుం
డును. నిజముగ, నాతఁడభిషేకము చేయుచున్నసమయమున నిద్దఱు
బ్రాహ్మణులు చెంతనే నిలువఁబడియుండిరి. ఆతఁడు స్వర్ణకారుఁడై
నట్లు తమకుఁ దెలియదని వారు చెప్పిరి. వారాతఁడు బ్రాహ్మణుఁడే
యనుకొనిరి. వివక్షించు సాధనము లేమియు లేవు. అర్చకుఁడతని స్వయ
ముగ నెఱిఁగియుండకపోయినయెడల నాతఁడు పూజావిధి గావించు
కొనినతరువాత నీసంగతి యెవరికి నెఱుఁగఁబడని వల్లగ దెలియుచుండెడి
వాఁడు. పైఁగా ముద్దాయి తాను కులముచే విశ్వబ్రాహ్మణుఁడనియు,
వృత్తిచేఁగంసాల (Gold Smith) యనియుఁ జెప్పుచుఁ గొంతమంది
విశ్వబ్రాహ్మణుల (Kammalars) రాసిన వారెల్ల బ్రహ్మకర్మగల
దనియు, నభిషేకముతో సహితము బ్రాహ్మణకర్మలన్నియుఁ జేసికొ
నవచ్చుననియుఁ జెప్పిరి. నాకీ విషయమును నిర్ణయింప నధికారము
లేదు. ఇది రెండుపక్షముల వారికినిగూడ దెలిసినదే యుండవలెను.
ఈవిషయమును దీర్చుట మతసభయొక్క కర్తవ్యము. ఐనను వీరి
(ముద్దాయితరపువారి) పోరు తప్పక యదార్థమైనదేయని నేను నిశ్చ
యించుచున్నాను. వారుతాము పరిపూర్ణముగ నమ్ముచున్నట్లుగాన్పిం
చు ననేక ప్రమాణగ్రంథముల ననేకైతిహ్యముల, నెదుటఁబెట్టిరి.
ఇంతేకాక కొన్నిసంవత్సరములక్రిందట నీపురమునందే, యొకముఖ్య
విశేషముగఁ బలుకుబడిగల యొకబ్రాహ్మణుని యధ్యక్షతక్రిందను
జరిగి, విశ్వబ్రాహ్మణుల బ్రాహ్మణాధికారములంగీకరింపఁబడిన సభా
విషయముల యాదస్తు (Record) నుగూడ సమర్పించిరి. దీనిచే దురు
ద్దేశము వినిశ్చితముగ శూన్యమగుచున్నది. తనకృత్యమును బ్రాహ్మ
ణులు తమమతమునకుఁ బరాభవముగ భావింపవచ్చునని ముద్దాయికి
తెలియునా? ఆతఁడెట్లు తెలిసికొనఁగలుగును? తనయెఱుకనే యీయాలయ
మునను విశ్వబ్రాహ్మణులనేకు లభిషేకము జరిపించి యున్నట్లును, నెట్టి
ఫిర్యాదునై యుండనట్లును, నెట్టిసంప్రోక్షణయు జరుగియుండనట్లును, ము

ద్దాయి సాక్ష్యమువలనఁ దెలియుచున్నది. సాక్ష్యమువలన స్పష్టపడి నంతవఱకు నీయభిషేకాధికార వివాదము పురమందలి ప్రస్తుతకలహము చేఁగల్గలేదు. ఆతని (ముద్దాయి) సోదరుఁడే యొకప్పుడు విచారణకుఁగొంపోఁబడి, యపీలు (Appeal) పై నిర్దోషిగా విడువఁబడినాఁడు. కడకు; దనయథార్థోద్దేశమును మైలపఱచుట కాఁబట్టి యొకపని నెవరి మతమునకుఁగాని, తుదకు బ్రాహ్మణ మతమునంటిదే యగు తనమతనకుఁగాని యవమానముగ నాతఁడొల్లించఁగలఁడు? అదివఱకెప్పుడు నీయాలయమున కరిగియుండఁడని ముద్దాయి తన్నభిషేకముచేయ నిషేధించు నెట్టి నిబంధనగాని యెఱిఁగి యుండలేదనియు, నాతఁడా పూజావిధి వాస్తవముగ భక్తిసంబంధమైనదే యనియెంచి, మహాశివరాత్రినాఁడీ కాశీవిశ్వేశ్వర స్వాములవారి యాలయమున నభిషేకము చేయుటచేఁ గల్గునని సాక్షులు చెప్పుచున్న యతిశయమగు పుణ్యమును సంపాదించు నుద్దేశముతోడనే యీపని చేసినాఁడనియు, నాయభిప్రాయము.

కాఁబట్టి ముద్దాయి క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, శె 258 ప్రకారము నిర్దోషిగా విడుదల కావలెను.

జె. డబ్ల్యు. హ్యూజెస్,
రెండవక్లాసు అసిస్టెంట్ మాజిస్ట్రేటు

నిత్యసంగర నిమగ్నులగు నీపక్షద్వయమువారికి జరిగిన రెండవ వ్యాజ్యమువలన బ్రాహ్మణస్థానగౌరవముల యధికారమువివాదము నఁబడి ప్రాముఖ్యమువహించె. ఇది ద్రవ్యవివాదసంబంధమైనవిషయము. ఇందువలనఁ బ్రస్తుతబ్రాహ్మణులనీచసంభవముఁబట్టబయలయ్యెను. వేదములందుఁ జెప్పఁబడినసరియగు నాదిమ బ్రాహ్మణులుగ నెంచబడు నధికారము స్వర్ణకారులదే యనిస్థిరముగ స్థాపింపఁబడెను.

ఈ వ్యాజ్యమిట్లుద్భవించినది, 1818 సం॥ చెన్నరాజధాని, చిత్తూరుజిల్లా, సత్యవేటి గ్రామమున గొందఱు విశ్వబ్రాహ్మణులు,

(Kammalars) వివాహశోభన మొనరించుచుండిరి. మార్గసహాయాచార్యులను నాయకగురువుగఁ బ్రశంసించుచుండెను. స్వర్ణకారులకును బ్రాహ్మణులకును వైవాహిక కర్మలందెట్టి భేదమును లేదని మొట్టమొదటనే తెలిసికొనుట యవశ్యము. రెంటికి సరిగ నొక్కరీతి నుండును. పంచాంగం గుండయ్య (Panchangan Kundyan)యను నా పురమందలి యొకదుష్టబ్రాహ్మణుఁడీ యాచారమును బలవంతముగ నడుగంటఁజేయ నుద్దేశించి యాస్వర్ణకారుని యావరణలోనికి దండెత్తిపోయి వివాహస్థలమునొద్దకుఁ బోవచ్చి పందిరిపీకి వైచి, యల్లకల్లోలమొనరించి, కుటుంబమునకుఁ గలహవిగ్గించె. మార్గసహాయాచార్యులు తాను నిజమగు దేవబ్రాహ్మణుఁడననియు వివాహముచేయించు నధికారము తనయందును దనజాతి బ్రాహ్మణులందునే యుంచఁబడినదని మొండిపట్టుపట్టె.

తరువాత నుభయపక్షములవారును తమతమ తగవులనుదీర్చుకొన, విద్వాంసులగు; విశ్వనాథశాస్త్రి, 2 నాగోజీరావు, 3 షణ్ముఖ పండితులు, 4 సుబ్బారాయ మొదలి, 5 వేంకటరామనాయుఁడు, గారలుగల్గిన పంచాయతీ సభామధ్యవర్తిత్వము నంగీకరించిరి. పంచాయతి వారతి జాగరూకమగు పరిశోధనపైని వివాద విషయములన్నిటియందు సంపూర్ణముగ స్వర్ణకారుల పక్షమున తీర్పిచ్చి వారే(Kammalars) సరియగు నాది బ్రాహ్మణులనియు నందుచే వారికే వివాహవిధి జరగింప నధికారముగలదనియు నిర్ధారణచేసిరి. విద్వచ్ఛేఖరుఁడగు వెల్లా వంశీయ సోమసుందర శిల్పిగారిట్టి కర్మలను, విధులను జరిగించుకొను నీదేవబ్రాహ్మణులకధికారమున్నదని బోధింప గుండయ్య కోపోద్దీపితుఁడై తదుపదేశమును దిరస్కరించి పంచాయతివారిపై నక్రమప్రవర్తన దోషమారోపించి సభయందల్లరి గావించె. మార్గసహాయాచార్యులు గుండయ్యపైఁ దద్దౌర్జన్యమునకై వ్యాజ్యము తెచ్చె. సమనేపురుసాక్షుల

వలన నేరము ఋజువైనది. గుండయ్యయు నాతని యనుచరులును "జరిమానా" విధింపఁబడిరి.

మాజిస్ట్రేటుగారీ యవిధేయు డగు గుండయ్యపైని, దుర్మార్గు లగు తదనుచరులపైని దావాతెచ్చుకొమ్మని మార్గసహాయాచార్యు లకు సలహాయిచ్చిరి. ఇట్లీదావా ప్రారంభమైనది.

వాదులు:—	ప్రతివాదులు:—
1 వెళ్ళియాచార్యులు,	1 పంచాంగం గుండయ్య.
2 మార్గసహాయాచార్యులు,	2 అరుణాచలయ్యరు,
4 రుద్రాచార్యులు,	3 వెంకటసుబ్బశాస్త్రి,
3 వెంకటాచలాచార్యులు,	4 విశ్వపతిశాస్త్రి,
5 నల్లాచార్యులు,	5 దొడ్డాచారి,
6 కులందయాచార్యులు,	6 ఇక్కియాట్టిక్ శేఖర్
7 చిన్నకణ్ణాచార్యులు,	7 వ్యాసశాస్త్రి,
9 అరుణాచలాచార్యులు	8 సూర్యనారాయణశాస్త్రి,
8 మహాదేవస్థపతి,	9 జ్యోతిశాస్త్రి,
10 వరదాచార్యులు,	10 వందవాసి సిరస్తారు,
11 దక్షిణామూర్తి.	
12 స్థ స్థ పతి.	

వాది వకీలు:— అబ్దుల్ సాహేబు. ప్రతివాది వకీలు:—అరుణాచలం మొదలి. వాదులుచూపిన ప్రమాణగ్రంథములు. ప్రతివాదులుచూపిన ప్రమాణగ్రంథములు.

వాదులుచూపిన ప్రమాణగ్రంథములు	ప్రతివాదులుచూపిన ప్రమాణగ్రంథములు
1 యజుర్వేదము. 2 పురుషసూక్తము. 3 మూలస్తంభము. 4 వజ్రసూచి. 5 వేమనపద్యము 6 కపిలరేకావళి.	ఏమియు లేవు.

వాది సాక్షులు:—1 ఆండియప్ప మొదలి.

2 శంకరనారాయణచెట్టి

3 గోపిచెట్టి.

4 అప్పలస్వామి పిళ్లె

5 వెంకట సుబ్బనాయకం.

వ్యాజ్యమిట్లు వక్కాణించుచున్నది:—

(1) వాదులు, విశ్వకర్మ పరమేశ్వరుని సద్యోజాతవామదేవాఘోరతత్పురుషేశానాఖ్య పంచముఖములనుండి, మనుమయత్వష్టశిల్పి విశ్వజ్ఞయను నామాంతరములుగల్గిన, సానగ, సనాతనాహభూన ప్రత్నసుపర్ణర్షులుద్భవించిరనియు; వాదులది తత్సంతతియే యగుటచే వారు నిష్కళంకమైన యాదిమబ్రాహ్మణులనియు;

(2) వారు వివాహోత్సవమును ప్రథమవాదియింటఁ జరుపుచుండగా నింటఁజొరఁబడి యతిథులఁ గొందఱినిఁగొట్టి, విశేషనష్టమునుగల్గించి కార్యమును భంగపఱచిరనియు.

(3) నష్టమునకును వ్యాజ్యపుఁగర్చులకును రూ 550—0—0 ప్యములుకావలెననియు.

(4) ఇఁకముందు వాదులిట్టి విధుల జరిగించుకొనునప్పుడు ప్రతివాదులిట్టి కలఁతలఁ గలుగఁజేయకుండ వారిని నిరోధించు గట్టియుత్తరువొసఁగవలెననియు, వారు (వాదులు) ప్రార్థించుచున్నారు.

ఇందులకుఁ బ్రతిఘాతముగఁ బ్రతివాదులు వాదులకు బ్రాహ్మణులైన తమఋషులతో సంబంధము లేదనియుఁ బ్రతివాదు లన్నినో యట్లుగాక, దేశమందెల్లెడ నంగీకరింపఁబడిన పురోహితులనియు, వాదులకెట్టి నష్టమును గలుగలేదనియుఁ దెల్పిరి.

వాదులప్రత్యుత్తరము బ్రాహ్మణులకపటవేషములఁజీల్చిచీల్చివిడచిపెట్టెను. నిముసములో వారి (ప్రతివాదుల) నీచోద్భవము బట్టబయ

లయ్యె. వారుతమమూలపురుషులుగ, జూపుచునేర్చురు ఋషులును నీచయోనిసంభూతులు.

శ్లో॥ [ఋష్యశృంగోమృగోజాతః కౌశికోగాధినందనః
జంబుకోజంబుకోత్పత్తిర్గౌ తమోంగౌతసంభవః
వాల్మీకోశరభోత్పత్తి రగస్త్యః కుంభసంభవాః
వ్యాసోలుబ్ధకసంభూతో వశిష్ఠోఊర్వశీసుతః
నారదోరజకీపుత్రోకౌండిన్యోమ్మండకీసుతః
మతంగస్యమతంగస్యాత్ మాండవ్యోమండూకీసుతః
సాంఖ్యాశ్వపచసంభూతో గార్గేయోగర్ధభస్సుతః
శునకీగర్భసంభూతో శౌనకాదిమహార్షయః]

(మనుస్మృతి)

ఋష్యశృంగుఁడు (Kalikot Rishi) వేడికిఁబుట్టెననియు; కౌశికుఁడొక మహారాజునుంపుడుకత్తెకుఁ బుట్టెననియు; జంబుకుఁడు నక్కకును, గౌతముఁడావునకును; వాల్మీకిమాలస్త్రీకిని, నగస్త్యుఁడు దకకుంభమునను, వ్యాసుఁడుపల్లెస్త్రీకిని, వశిష్టుఁడూర్వశియను వ్యభిచారిణి (వేశ్య) కిని, మతంగుఁడు మాదిగ (Chakkali) స్త్రీకిని, మాండవ్యుడు కప్పకును, సాంఖ్యుఁడు మాలస్త్రీకి, గార్గేయుఁడు గాడిదకును, వీరందరికిని వన్నె తెచ్చునట్లుశౌనకుఁడు కుక్కకును బుట్టిరనిపరితృప్తత్తరముద్ఘమముగఁ బల్కుచున్నది.

పరితివాదులు తమదౌర్బల్యమును దాముకెలకు కొనుటతక్క వేఱుదారిగానరైరి. వారు తమ మాడుమోములపై సిగ్గునమునుఁగుకొని తమఋషులు నీచజన్మగలవారైన నాపూర్వులకు బ్రహ్మత్వముగలదనియు, నించుమించుగ సర్వహిందూరాజులచేత సంగీకరింపఁబడిన యసలైన బ్రాహ్మణులు తామేయనియుఁ జెప్పి, పుంఱునుగప్పిపెట్ట జూచిరి;

జేకర్ న్యాయమూర్తి (Judge) గారి తీర్పుకూడ నింతతీవ్రముగనేయుండెను. నిర్మలమైన భాషాసరణితో సవక్రమైన హేతువాద నిరూపణలతో నలరారు తన తీర్పున నాతఁడు ప్రతివాదులను, వాదులకువ్యాజ్యవుఁ గర్చులసహితము నష్టపరిహారముగఁ గోరఁబడిన మొత్తమును సంపూర్ణముగ నిచ్చివేయునట్లుత్తరువిచ్చి, వాదులకిట్టి విషయములందిఁక ముందెట్టిహానిని గలుగఁజేయకుండునట్లు కట్టడిచేసెను.

తీర్పితీరుననున్నది:—

1 ఆధారపత్రి (Documents) ది సర్వసాక్ష్యములవలనను, నిర్వివాదమగుశృతిప్రమాణాధికారముచేవారు లేవిశ్వకర్మవంశోద్భవులైన సరియైనయాదిమ బ్రాహ్మణులని సిద్ధాంతీకరింపఁబడినది.

2 ప్రతివాదులు తామేనిజమగు బ్రాహ్మణులనియు, వాదులునిమ్నజాతివారని యుఁ జెప్పిరి. కాని యందులకాధారముగ నొక్క ప్రమాణమైనను జూపజాలరైరి.

3 ప్రతివాదుల ఋషులవిషయమగు పౌరాణికగాథ, వాదులు వజ్రసూచి (Vachchiras) వేదపద్యములనుండి యిచ్చిన యుదాహరణలతో సంపూర్ణముగనే కీభవించుచున్నది. ప్రతివాదులిందుదుజవాబుగ నీపదునేవురు ఋషులును దముపూర్వికులు గారనియుండుటయేగాక వారికి బ్రహ్మత్వముగలదనికూడఁ జెప్పిరి. నిజముగనీచజాతులనుండియు, జంతువులనుండియుఁ బుట్టినవారి సంతతి బ్రాహ్మణులుగానేరరు. ఇంతేగాక వా జన్మనీచమైనదిగానున్నఁ బురాణములే విషయమై విమర్శింపరాదని నిషేధింపనవసరములేదు.

4 సదరమాన్ పండితులు (Pundit saturman) సంపినఋషిజన్మవృత్తాంతముకును వాదులుచెప్పిన దానికిని సరిగసరిపోయినది. అంతేగాక యీఋషులు వర్ణాశ్రమము లేర్పడిన చాలకాలమునకుఁ దరువాత నేమనియుండిరి. ప్రతివాదులైన, నీఋషిసంతతియులు బ్రాహ్మణులేయని యూహించుటకుఁ దగినకారణమును జూపరైరి.

5 ప్రతివాదులితర వర్ణస్థులెల్లరికంటెను త్కృష్టమైనవారైనచో వారేదేని యోగ్యవృత్తి నవలంబించి యుండవలెను. ఇందుకుమాఱుగదే శదిమ్మరులై తిఱిపమెత్తుకొని కృష్ణజీవనము చేయుచున్నారు.

6 వేదములందొక పజ్త్తికిఁగాని, యక్షరమునకుఁ గాని ప్రతివాల కధికారమున్నట్లు కాన్పించదు. అజ్ఞులు వీరగ్రకులస్థులని నమ్మెదరు. వీరవివేకి జనమునుమంద బుద్ధులగు రాజులను మోసగించిపురోహితపదవిని సంపాదింపఁగల్గిరి. ఇఁక యదార్థమును దెలిసికొని యథావిధిఁబరిపాలించుటే ప్రభుత్వధర్మము.

7 విశ్వబ్రహ్మ పంచాననపరమేశ్వర సంతతీయులగు వాదులన్ననో ప్రతివాదులవలెఁగాక యజుర్వేద ప్రకారము పిపీలికాదిబ్రహ్మపర్యంతము సర్వజగదాధారములగు నుత్కృష్టకర్మలఁ జేయులోకసంరక్షకులు. అందుచేవాదులే సరియగుబ్రాహ్మణులన నొప్పను.

8 మహాభారతాది పురాణములు విశ్వకర్మనుగూర్చి నికృష్టముగఁ బల్కినసట్టి దూషణలువాదుల పూర్వులుగావించిన కట్టుకలతలని గ్రహించవలెను. ఇంతేగాక యవిప్రామాణ్యమున వేదములతో నెంత మాత్రమును సరిరావు.

9 ఈ వ్యాజ్యెము ప్రతివాదులపై సంపూర్ణముగ స్థాపింపఁబడి వారు వాదులకు నష్టపరిహార ధనమగు 559 రూప్యములనిత్తురుగాకని యుత్తరువీఁబడినది.

10 వాదులు మతవైదికాది కర్మలనెప్పటియట్లు వేదోక్తముగ జరుపుకొనవచ్చును; ప్రతివాదులికపైని వాదులతోఁ గలహింప నిషేధింపఁ బడుచున్నారు.

11 ప్రతివాదులు వ్యాజ్యపు ఖర్చులుగాను రు 91—12—0 అణాలు నిచ్చుకొన నాజ్ఞప్తులు.

15 డిశంబరు 1818.

ఓ. హెచ్. డేకర్.

మాజిస్ట్రేటు.

ఎనిమిదవ ప్రకరణము.

—:o:—

—:ఆంగ్లహైందవ న్యాయమూర్తులు:—

ఈయుభయ విపక్షి పక్షముల యొక్కయు, నధికార సంబంధమగు సుప్రసిద్ధ పరిశోధనయొక్క నిష్పాక్షిక సంగతిన్యాయమూర్తుల వలననిట్లు సాంతమయ్యె. ఈతీర్పు మతవైషమ్య కలుషిత మానసుండగు సింహాళ పౌరాది యేదేశీయుని చేతబడిన నాతండీరీతి విషయములందు మానవస్థాన సర్వస్వాధికారియేయని యెంచినను బర్వనపాసము పరమవ్యత్యాసముగా నుండియుండును. దానితోబాటు సత్యమార్గగతి పాలై, యసత్యము కుప్పకుప్పలగా నేర్పడియుండును. నిష్పక్షపాత విషయమునకీర్త నానందమగ్నులై యుండియుందురు. మా చెప్పినదంతయు సిదేశమందును, మనఃప్రవృత్తియందు, దీనితో నొక్కయుచ్ఛ్వాసంబోసి ఖొప్పు సమీపఖండమందు నార్జించిన [illegible]నుభవఫలమే. సామాన్యసింహాళ ప్రజలెగాక యాంగ్లభూమ [illegible] మతావేశవివశులైరి. ఈదుస్సహా దేశోపద్రవము న్యాయస్థానములపై దాటివెడలి తదభిప్రాయములంగూడ [illegible] ముద్రిర్చె. ఇందులకు [illegible] ర్యాణములిచ్చెదము. ఒకమన్యదేశపురరక్షకభటాస్థాన (Policecourt) న్యాయాధికారి (Magistrate) యొకవిశ్వబ్రాహ్మణునకొక [illegible] శిక్షవిధించె. ఎందులకు? తన్నుదిట్టిన [illegible] నట్టియతనిని [illegible] చెంపచపేట మర్పించిన మాత్రమునకే. నిరాభిమానమును [illegible] యుడగు విశ్వబ్రాహ్మణుడు [illegible] దానెంచు చట్టనే [illegible] టుటచేసపరాధమునకిమితమైయిట్టిఘోరశిక్షయగత్యమైనది. ఈయుత్రిమ చర్యను హైకోర్టు (ప్రధానన్యాయ స్థానము) నందలి మహాసీయ న్యాయమూర్తుల దృష్టింబడినతోడనే తద్విమర్శనమునకై వారందరును భీతిల్లిరి. శాంతమూర్తియగు సర్ ఆర్చి బాల్డులారీ న్యాయమూర్తిగారా న్యాయాధికారిని దుడుకుతనమునకై చీవాట్లుపెట్టి యాతని ప్రభావ

తియుఁ దన్న్యాయపాలనముపైఁ గళంకము నాపాదిల్లు నట్టియవమాన
కరమగు తీర్పును రద్దుపఱచెను. తన్నుఁ జెట్టి తిట్టుటచేతనె కోపావేశుఁడై
తానాతని గొట్టియున్న, నది రాజశాసనోల్లంఘనమగుటచేత నాతఁడు
నేరస్థుఁడేయగుటచే నీపండిత న్యాయమూర్తిగారాతని 10 రూప్యములు
'జరిమానా' గావిధించి యేతద్విషయిక సర్వాగత్యములకు నిదేచాలు
నని చెప్పిరి.

ఒక వెల్లాలా వంశీయుని "మేహా (Meha) యను దురయాకుల
స్తునికి 10 రూప్యముల (జరిమానా) విధింప సాహసించిన మధ్యదేశ
గణసభాధ్యక్షు(Ganasabhawa President)నిషాపకార్యమే ద్వితీయావ
మానకరవిషయము. అప్పుడు మధ్యరాష్ట్రము (Central Province)
నుబాలించుచుండిన యాంగ్లేయుని న్యాయబుద్ధి యీతీర్పుపైఁ దిరుగ
బడియొక్కక్షణములో దానిని రద్దుపఱచెను. సాధారణముగ పౌర,
(Burgher) లేక సైంహళన్యాయాధికారియొక్క యిష్టులు తనన్యా
యస్థానమున నభ్యసించు న్యాయవాదులలోనివారే యగుటచేనాతని
ప్రత్యక్ష పాక్షికత్వమునుజూచి తక్కిన న్యాయవాదులు కినియుటయు
నిష్పాక్షిక న్యాయప్రదానమునకు భంగమును గల్గుచున్నది.

హిందూదేశ పరిస్థితియు నిట్టిదే. హిందూదేవాలయమున హిం
దూస్వర్ణకారుఁడు లింగమున కభిషేకారాధనమొనర్చి యుండుటవలన
లింగము మైలపఱుపఁబడినదన్నమిషచే నాతనిని హిందూన్యాయాధికా
రిదోషిగా నిరూపించినను దద్దోషస్థాపనవాది విజ్ఞాపన(Appeal) పైఁబై
యధికారియగు నాంగ్లన్యాయ మూర్తియది సరికాదని దానినిరద్దుపఱ
చె. ఇట్టి విషయముల విచారణ హిందూన్యాయాధికారి పాలైనప్పు
డెల్లఁ జక్రముశకటమునట్లు, దోషస్థాపన మవార్యముగ ననుగమించి
యుండె. కానియది హూణన్యాయ మూర్తిచేఁబడినప్పుడెల్ల మానవు
నిస్వచ్ఛాయరీతి, నిర్దోషిత్వ నిర్ధారణపై విడుదల మానకయనుసరించె.

ఇట్టియగౌరవ విషయములనేకముల నుదాహరింపఁగలము. కాని యుభయదేశ దేశీయప్రజాభిరుచి ప్రవర్తనా విభంగమూల కారణమగు నిట్టిలజ్జా ప్రఖ్యాతికర ఘోరరంగముల స్మృతికిఁ దెచ్చి యిప్పటి కెడస్సియున్నరను చున్న చదువరుల మనముల బాధింపనొల్లము.

ఈమిూశకగాభిప్రాయము లన్నియు మతదురభిమానోత్పన్నములు. జనులుదుస్సహా బాధలొందుచు విమోచనమునకై మొఱపెట్టి యాకఠిన నిరర్థక నియమమును గూర్చిన సంపూర్ణ పాండిత్యముపూర్వానుస్వార మగుటగూడ యిద్దానికిఁ గారణమై యుండును.

నటుకొత్త చెట్టికొక చెంపపెట్టిచ్చినంతనె యావిశ్వబ్రాహ్మణుల నేకమాస కఠినశిక్షాపాత్రునిఁ జేసిన యామూఢన్యాయాధికారి కట్టి పాండితీపరిమళమేమేనియబ్బియుండినఁ దానెక్కుడుగ భావించినవాని నైచ్యమును, దాఁదక్కుడుగ గణించిన యాతని మహాత్మ్యత్వమునుగ న్గానియుండును. కాఁబట్టియాదేశీయ న్యాయాధికారి విశ్వబ్రాహ్మణు నిపై శిక్షవిధించు నప్పుడుతాదోషము చేయుచున్నట్లెఱింగి యుండునని మేముతలఁపలేము. తలఁపసాహసింపము. మాయనుభవము వలనమత దురభిమాన మెట్టిపోకడలకైనఁ బోఁగలదని దృఢముగఁజెప్పఁ గలము. కానిమానవ మానసమంతటి మూర్ఖతిదోషమును భరింపఁగలదని మేము తమాత్రమును నమ్మము, నమ్మఁదిరస్కరించెదము.

ఈయుపద్రవములు ప్రజాస్వాతంత్ర్యము నిట్టివిపత్కరవండయాత్రలనుండి సంరక్షింపఁబడి బరిపాకనేత్రోన్మీలన మొనర్పవలయు. ఈ ద్వీపమందలి సర్వన్యాయస్థానములందు నాంగ్లేయుల నియమించుటే దీనికిఁ జికిత్స. ఆంగ్లేయుని న్యాయస్థానము, విధ్యుక్తముగ, సహజమై యస్థిఁబట్టి యుగ్గుపాలతో వచ్చినది. తన్న్యాయపవిత్రత విద్యాభ్యాసంగముగల యాంగ్లేయుని చేతులందు సాధారణముగ భ్రష్టముగాదు.

మనపరిపాలకుల యాచారము వేఱై యున్నది. వారు న్యాయనిర్వహణమును సురక్షితముగ దేశీయన్యాయమూర్తులకే విడువవచ్చున

నియమించియు, రాజస్వశాఖ, (Revenwe Department) ను మాత్రము దేశీయులకొప్పగింపనొల్లక యీరెండవదానియందె వినిశ్చితముగనె క్కుడు ప్రాముఖ్యము నుంచుచున్నారు. ఈబుద్ధిమంతు లేసంయుక్తిక మూలసూత్రాధారమునఁ బ్రవర్తించుచున్నారో గ్రహించుట కష్టము కాని దానిమంచితనమును విశ్వసింతుముగాక.

తొమ్మిదవ ప్రకరణము.

వేదమునకు పూర్వకాలము.

విశ్వకర్మ సంతతీయులు నిజాధివాసమగు మధ్యాసియాప్రాంతములనుండి యేదోయొక యాకస్మికోపద్రవముచేతనె చెల్లాచెదరైరనుట కనేక చిహ్నములు గాన్పించుచున్నవి. ఇదిమనుమయత్వష్టలు సజీవులై యుండినకాలముననె సంభవించియున్నట్లు కాన్పించుచున్నది. ఏలనవారు వలసమూకలతోఁగూడి తుదకు హిందూదేశమును జేరిరి. శిల్పివిశ్వజ్ఞులను తక్కినయిరువురు బ్రాహ్మణుల సంగతి యేమైనదియుఁ జరిత్రి చెప్పఁజాలకున్నది. శిల్పినిజాభిరుచులఁబట్టి ప్రాగ్దేశముకంటె పశ్చిమదేశమే మేలనియోజించెఁ గాఁబోలు. అహాభూనర్ఘియగు శిల్పి శిలాకారుఁడు. వాస్తుశాస్త్రమందును విగ్రహనిర్మాణనైపుణ్యమందును గ్రీకులు చూపినయత్యద్భుతాభివృద్ధివంశపారంపరికాగతసహజకౌశలమే గాని తత్సంబంధరహితస్వార్జిత శక్తివలన గల్గినఫలముగాదనిసూచించు చున్నది. అందుచే, శిల్పియుఁదోడి వలసవారును గ్రీసుదేశమునఁ బాదుకొనిరనియుఁ బిదపగ్రీకులనఁబరఁగిన స్వసంతతీయులకు నిజకళాభినివేశనము గల్పించిరనియు, ననంతరము తత్సంతతీయులు వీరనన్యసామాన్య శిల్పకళాచాతురీ సమర్థులై జగద్విఖ్యాతకీర్తులైరనియు నూహింపవచ్చును. విశ్వజ్ఞర్షి స్వర్ణకారుఁడు. నిజాగ్రజులవలనలం

దాతఁడు వారి ననుగమించెనో లేదో చారిత్రిక వృత్తాంతములు మౌన ముద్రాంకితములై యున్నవి. కాని మనుమయులు స్వసంతతీయులతోఁ గూడఁ బూర్వమొకప్పుడు బ్రహ్మావర్తమనఁ బరఁగిన హిమాలయ వింధ్యాద్రి మధ్యప్రదేశమున నొక్కచో నెలకొనియుండిరనియు, నీనామము (బ్రహ్మావర్తము) ప్రస్తుతము సరస్వతీదృశద్వతులను దివ్యతరంగిణీ మధ్యస్థ భూభాగముగనెంచఁ బడుచున్నదనియు, స్వచ్ఛమైన ప్రాచీన బ్రాహ్మణులు వసించు తావని మనువు చెప్పినస్థానమిదియే యనియుఁ జెప్పఁజాలు.*

ఈవలసలవారు హిందూదేశమునకు నైఋత్యపుతావులనుండి దిగియుండుటచే వారెల్లరొక్కమారు బయలు వెడలలేదనియు, నొక్క మార్గము త్రొక్క లేదనియు, స్పష్టము. త్వష్ట తన తేజోవర్తిపురము (The City of Sighy) ను వీడి నేఁడిందుకుశ (Indukush) మనఁబడు నింద్రకృచ్ఛ్రము (Indrakrichram) నుఁజేరె. అటనుండి వారు దిశదిశలకును వ్యాపించి, కొందఱు కాశ్మీరమునను, గొందఱు సింధుసింధూనదీతటములందును గొందఱు గంగానదీ కూలములందును, యుధిష్ఠిరరాజసభానిర్మాతయు, దారుకారుఁడు నగు మయబ్రహ్మ హిమాలయమున నిట్లు హిందూదేశమందనేక ప్రాంతములయందు స్థిరపడిరి. వారెల్లరునుత్తర దిశనుండి బయల్దేరి మార్గమునందునిట్లు నేర్పఱచుకొనుచు దక్షిణాభిముఖులై ప్రయాణమొనర్చిరి.

---

* హిందూదేశమున భోజుఁడను నొకానొక మునీంద్రుఁడు హిందూదేశమునుండి యైరోపాకు వెడలి పోయినట్లు నుదగ్దేశ వాసులైయున్న జాతులన్నియు నాతనిసంతతియే యనియుఁ దలఁచు నొక సుప్రసిద్ధదంతకథ గలదు.

యూరోపాయను నామము బ్రహ్మయొక్క కూతురని చెప్పుదురు. దీనివలన ప్రాక్పశ్చిమ జనులకుఁ గలబాంధవ్యము తెలియగలదు.

భోజమునీంద్రుఁడు హిందూదేశమందలి ప్రాచీనశిల్పి సంఘమునకుఁ జెందినయాతఁడు. కావున నాతఁడు విశ్వకర్మ లేక కర్మారవర్ణపు సాంఘికుఁడు.

ఎందుచేతనో మయుఁడును హిమాద్రియందు స్థిరస్థాయియై యుండలేదు. అటనుండి బ్రహ్మపుత్రానదీజన్మస్థానోపాంతప్రాంతము నందవతరించి తద్దేశమునకు మొదట మయాశ్రమ (MayasRama) మనియుఁబదంపడి యంతకంటె శ్రావ్యతరముగనుండునట్లును, దాఁజిట్ట చివరకాఁగిన స్థానమనియర్థమిచ్చునట్లును భూస్థాననామమొసఁగె. ప్రాక్కున బ్రహ్మపుత్రమునుండి ప్రత్యక్కున గంగవఱకునున్న భూభాగము దివిజావాసమను సర్థమిచ్చు "దేవభూమి" యను పేరనొప్పారుచుండె. ఈదేవభూమియందు వసించియుండినదివ్యులెవ్వరు? విశ్వకర్మ జాతజనకుఁడగు విశ్వకర్మని యిరువురు జ్యేష్ఠపుత్రుల, సానగసనాతనుల, మనుమయుల సంతతీయులే గాకింకెవ్వరు? అనంతర మీప్రదేశమునకే మనువార్యదేశము, లేక ఆర్యావర్త (ఆర్యులస్థాన) మనినామకరణమొనర్చె. శ్రీరాహులశ్లోక మృదుమాధురీ సారము నెవనివీనులు మాత్రమె గ్రహించెనో యట్టివిద్వచ్ఛేఖరుఁడు, నాధునికకవీంద్రచూడామణియునగు జగద్విఖ్యాత సింహళదేశీయ బట్టరమల్లిస్వామితన "శూద్రనిర్ణయదర్పణ"మం "దార్యావర్తమందుత్తమ వంశస్థు (కులీను)లున్నా"రని వాక్రుచ్చె. ఇదివాస్తవము, వారెయాదివిజులు. నవందన్ని వంశజనకుఁడగు నావిశ్వకర్మవంశీయులు. వేయేల ప్రస్తుతకాలపు విశ్వబ్రాహ్మణులు వారే.

తమిళమున కమ్మాళరులు, తెనుగున కంసాల, సంస్కృతమున పాంచాల, యనఁబరఁగుచున్న వర్తమానకాలపు శిల్పులవ్యాస జననమునకుఁజాలకాలము నకుపూర్వమె పంచనదీ ప్రదేశము (పంజాబు) నుదాటి వచ్చియుండిన యార్యసంతతీయులే; ప్రాచీనకాలముననే యీ తెగయార్యులు పూర్వోదాహృత రీతి నీచజన్ములగు వసిష్ఠాదిసంయమి సంతతీయులైన ప్రస్తుత గోబ్రాహ్మణులనుండి వ్యత్యాసము దెల్ప విశ్వబ్రాహ్మణ దేవబ్రాహ్మణ, దేవకమ్మలాది నామములతో వ్యవహరింపఁబడుచుండిరి. ఈయార్యులు హిందూదేశస్థాయులై యున్నప్పుడు

దేవాలయరాజగృహాపురాద్యనేక సుప్రసిద్ధనిర్మాణములఁగావించి యుండిరి. అవినేటికిని నిలచి తచ్ఛిల్పనైపుణ్యమును జగమెల్లఁజాటుచు నసామాన్యజ్ఞాపక చిహ్నములై విరాజిల్లుచున్నవి.

పదియవ ప్రకరణము.

—:o:—

ప్రాచీనార్యమతము

ప్రాచీనార్యులకుఁ బ్రత్యేకమైన యారాధనాపద్ధతిలేదు. వారుసత్యమైన యొక్కదేవుని ధ్యానమూలమున నారాధించుచుండిరి. ఈమతమునసె యనంతరమనేక వత్సరములకు మహమ్మదు మష్టప్రాయమవలంబించి తత్ప్రసిద్ధవీరుఁడయ్యె. ఇదియె ప్రస్తుతారాధనాపద్ధతి, సర్వశక్తుఁడగు పరమేశ్వరునందు భక్తిచే మానవహృదయమునుత్తమ స్థితికిఁదెచ్చు నిర్మలమనోవాహిని.

మానవుఁడు తానుత్కృష్టముగ నెంచిన భక్తిమార్గమున నిష్కపటదృఢతమవిశ్వాసముగల్గియుట నిష్కళంక జీవనముచేయుచున్నంతవఱకు నాతఁడే యారాధనావిధ మవలంబించిననేమి? పరమునసత్య నిరంతరస్వచ్ఛందసుఖజీవనా సామ్రాజ్యాధికార బహుళాకృతిగల్గు ననునార్యనిశ్చయముతో నిహామున నైతిక ప్రవర్తనుఁడై ధర్మమనుష్ఠించుటే సర్వమతసారమై యున్నది. సర్వమతములు నీశ్వరారాధనామార్గములే. "నాకు సర్వమానవులును సమానమే. ఇతరదేవుల భజించువారెల్ల సప్రయత్నపూర్వకముగ నన్నే కొల్చుచున్నారు. సర్వారాధనలందును భాగ్యానువాఁడను నేనే. భక్తుల పారితోషికమును నేనే" యని బ్రహ్మవచించె. ఇతరదేవుల వలుకులతోఁ బోల్చిచూడ నీపరమశాంతమూర్తియగు హైందవుని నుమువులెంత విపులార్థయుతము; యెంతదయారసపరిపూరితములు! ఇందెందుకు మానవుండిట నిష్కళంక జీవన

ముజేయుచు, నెట్టిదేవతార్చనాక్రమము ననుసరింపకే యుండిననేమి? నిజముగ, సత్పథావలంబన, మిచ్చట నీపృథ్విపై నీజీవితకాలమందు, రాజశిక్షాదాస్యమును నటుపిమ్మట కఠినదండనయుఁ బొందనేరదు.

మనపూర్వులప్రాచీనసరళ మతమా యేకదేవతారాధనా మతము, కృష్యన్వేషణమువలనఁ గాకతాళీయముగ సంభవించిన విషయమును గించిద్విచారించుటవలని ఫలమగునయ్యన్వేషణము వలన గట్టి మార్పొంద విధింపఁబడినది. జన్నిదము (Jangums) లను నేపాళదేశపుటార్యులు గొందఱు వింధ్యాద్రికిఁబోవుచు, నగస్త్యుఁడు దండధారియై తత్పర్వతముల దాటఁబోడగాంచిరి. వారీఋషి దండమువలన నేర్పడిన చిన్నగుంటల బాఱునుండి వర్షానంతరముముద్భిజ్జము లతిసమృద్ధిగనేపుగఁ బెరుఁగఁగాంచిరి. దీనివలన వ్యవసాయమునకు భూమిని దున్నవలయునని వారుద్దేశపడిరి. హిందూదేశమునఁ గృషియిట్లుద్భవించెనని జనాభిప్రాయము. ఈయన్వేషణా కాలమునఁ బ్రజలు, యవ, వేణుయవవనౌషధీ గోక్షీరాదులవలనఁ జీవించుచుండిరి. ఇదియేదోమద్యసారమునకు మారుగ నుపయోగింపఁబడి మైకముఁ గల్గుజేయుటయందునవీనకాలపు మత్తుపదార్థము కద్వితీయమైయుండెను. శాస్త్రములు తాగుబోతుపైఁ బ్రయోగించిన శాపచయామమూ చెప్పుదానిని బలపఱచుచున్నది. చిత్తభ్రమ విషయములు తెలుచ కల్గుటయు మధ్యగంధముఁబోఁగొట్టఁ గనిపెట్టబడిన యౌషధయోగాధిక్యమును నుత్తమవంశజులుకూడ నేదోయొక పులియఁబెట్టఁబడిన సారాయినుపయోగించుచుండిరనుటకు దార్కాణములై యున్నవి. ఇదెంతయు వాస్తవము. ఇట్టి యాసవములందు నాల్గుపేర్కొనఁబడినవి. అందు సోమామృతము (Soma Nectery) సుప్రసిద్ధమైనది. ఋగ్వేదము దీనికమితస్తోత్రము నర్పుచున్నది. దానిందాగినకొలఁది యింకను దాగవ నిచ్చకల్గెడిది. ఈయంటుగోగము లౌకికులతోడనె యంతమొందలేదు. అదిదేవశ్రేణి

పైకిని, దత్పురోహితుని మీఁదికినిగూడ దాఁటి వెడలె. తామ్రకారుఁడగు త్వష్ట ప్రజాపతిపుత్రుఁడు, దేవపురోహితుఁడు, విశ్వరూపుఁడు, ఋభులనంబడు స్వచ్ఛాత్రులతోఁగూడ దేవసంఘమున సోమపానమునరుచ్చ ప్రత్యేకగౌరవముగల్గి, యొకప్పుడు సోమయజ్ఞసమయమున నీయాసవాస్వాదన మమితముగ నొనర్చుచుఁ దక్కలశమందలి పవిత్రపానమును బలిపశువులపైఁ బారఁబోసె. అది యక్కాలమున నార్యులగు గోత్రితడు. బిల్వాసనమాత్రముగాక మానవానమాకరములగు పరమపానస్థి మద్యమువలెనె యుల్లాసకరమైన యొకవిధమైనది. వారు వ్యవసాయవృత్తినవలంబించినపిదపనె పృథివ్యగ్న్యాది భూతారాధన ప్రసిద్ధమమున దలయెత్తె. ఈభూతారాధనమే యవ్యక్తదేవతయో యొకొక్కఁడొక్కొక్క భూతమున కధిపతియైయుండెననియుఁ దల్లాభము నొందవలెనన్నఁ దదధిపతిని సంతోషపఱుపవలెననియు నూహించు పురాతనాభిప్రాయమువలననేకల్గినది. ఇదిజ్ఞానమజ్ఞానము ముందట సాష్టాంగపడుట గాని వేఱుగాదు. ఈయభిప్రాయము పునాదినుండియు గేవలమసత్యము. ఈసూత్నమతము సూర్యసంస్థకుఁడగు నొక్కదేవునారాధించు ముని (Magi) మతమునకు విభూతిమయ్యె. పిదప గాలక్రమమున నీదివ్యసూత్రము తత్సంస్థాపరవశమై సూర్యుఁడే దేవుఁడుగ నారాధింపబడె. సూర్యారాధనము భూతారాధనముగఁ బరిణమించుట వ్యవసాయవ్యాపార ఫలితమే.

పదునొకండవ ప్రకరణము.

వేదకాలము.

హిందువులు కాలమును బహుసంఖ్యాపరిమితాబ్దములచే గణింతురు. జెండవేస్టా (Jendawesta) కాలముగూడ నిట్లే యుదిచ్చ

తముగనున్నది. తద్విఖ్యాత కావ్యకర్తయగు జోరోష్టరు(Zoraster) డతి పురాణకాలముననె జీవించియుండెను. విద్వాన్ కుంతి (Prof-kunti) గారు 'విసిసిట్యూడ్స్ ఆఫ్ ఆరియన్ సివిలిజేషన్' [ఆర్యనాగరికతా విపర్యయములు] అను తమ గ్రంథమునఁ జెప్పినట్లు జరత్వష్ట [Zartthustra] నామాంతరుఁడగు జొరోష్టరుఁను మనుభ్రాతృఁడగు త్వష్టయే యన్నది సత్యమైనయెడల నీయుద్గ్రంథములు రెండును, వేదములును, జండవేష్టయు సమకాలీనములైన యుండవలెను. జోరోష్టరుని కాలమునుబట్టి వేదకాలమునుగూడ నొక్కించుక యూహింపవచ్చును. ప్లైనీ, యూతనిని హీబ్రుశాసనకారకుఁడగు మోజెసునితో బోల్చుచు నాతఁడు శ్రీభకారుఁడగు సిమైసిరీయు [Israelite] లనేకవేలేండ్లకుఁబూర్వముననె యుండెనని వచించుచున్నాఁడు. అరిష్టాటిలుఁడు[Aristatle] నెక్సోడసు [Exodus దేశత్యాగము] నాతనిప్లేటో [Plato] కు, 6000 వత్సరముల పూర్వపు వాఁడని చెప్పెను. లిడియాదేశీయుఁడగు జాంతసు [Xanthus క్రీ. పూ. 470] డాతఁడు ట్రాజను యుద్ధమునకు 600వత్సరములకుఁ బూర్వముండెనని విశ్వసించుచున్నాఁడు. ఈతేదులన్నియుఁ బృచ్ఛనీయములే యనుటసత్యము. అవన్నియు నించుమించుగ ననిశ్చితాతృప్తికర సందేహాస్పదమూల సిద్ధాంతములనుండి యూహింపఁబడినవే. ఈయాధునిక విద్వాంసులగ్రంథము జండవేష్టాఋగ్వేదసంహితలవలె మన యాదిమ పూర్వీకులకాలమునాటికి మనలఁ గొంపోఁజాలవు. కాన, నాతని (జరోష్టరుని) కాలనిర్ణయమునకై జండవేష్టాఋగ్వేదసంహితలసాక్ష్యమునెనిరుత్తరముగనొప్పుకొని తీరవలయును. ఈరెండు పవిత్ర గ్రంథములును నిజకర్తల నార్యులుగఁ బేర్కొనుచున్నవి. వైదికహిందువులు తమ్ముఁదామార్యులుగను నిజావాసదేశము నార్యదేశముగను జెప్పుకొనిరి. జొరోష్టరుని పూర్వుల నివాసస్థాన ''మరీనోవైజి'' (Ariens Vaije) ఘనుఁడగు దరియ

సుఁడు(Daruis) తానార్యుఁడనని చెప్పుకొనెను. తత్తద్వితీయాంతరార్థ
మును దిలకించినచో వీరినాటి వైశ్వకర్మణుల భ్రాంతలేయని గ్రహింప
వచ్చును.

జండవేస్తాశబ్దార్థ మసామాన్యమైనది. అదిటీక, వ్యాఖ్యాన
మని యర్థమిచ్చును. దేనివ్యాఖ్యానము ? వేదములదికాదా ? ఏతద్వి
షయక సర్వసంశయముల నివారింప నీరెండు పుస్తకముల (వేదజండు
వేస్తముల) యందలి పరిభాష భాగములు కొన్నిఁటిఁగైకొని పోల్చిసం
పరితించి చూచినఁజాలు. అదెట్లున్నను వేదకాలము నత్యంత దూరస్థ
పూర్వకాలముగాఁజూపవచ్చును. ఈపవిత్ర గ్రంథము లార్యులనఁగా
మనుమయాది సహజసంతతీయులు హిందూదేశమునఁ బ్రవేశించిన
యనంతరమే లిఖింపఁబడినవని జనాభిప్రాయము. వేదములార్యావర్త
మున జన్మించెనన్న మయ చరిత్రాంశ మీయూహను దృఢపఱచు
చున్నది.

చెన్నపురివాసులగు డాక్టర్ ఆండీగారిట్లు వ్రాయుచున్నారు.
,,సాధారణముగ మనుమయులనఁబరగు సానగసనాతనుల సంతతీయు
లు, దేవభూమి, దివిజావాసము, నజీవించుచుండిన సమయమునను
వారనేక యాగములు, లేక, బలులొనర్చిరి. దేవస్తోత్రములఁ గీర్తించి
రి. ఈకీర్తనలు ప్రథమమున మంత్రములుగను, బిదపవాక్యములుగను,
ననంతరము సూత్రములుగను మారి, క్రమముగ జన్మస్థా, నాదిస్థా,
నోపత్తిస్థాన (Vppathistunan) ములగు ,,అ,, ,,ఉ,, ,,మ,, య
నుపత్తురసంయోగము వలననేర్పడిన ,,ఓం,, అను నవ్యక్తశబ్దముగుప్రణ
వముతోఁగూడ తుదకు వేదాకృతిఁదాల్చి పూజితములయ్యె. వేదవిష
యమంతయు ఖండములుగఁ జెప్పఁబడినది. అనికాలక్రమమున వాను
కనుండితప్పిపోఁగా రావణుఁడు* వానినిసముద్ధరింపఁ గోరి కొన్నిటిని సంగ్ర
హించి, సామవేదమును శతశాఖలుగ భాగించె. ఈవేదములు మగల

*రావణుని గూర్చి సింహళమున నెల్లరకుఁ బూర్తిగఁ దెలిసినదే గావున నిట వేఁగ
చెప్పనవసరము లేదు. అతఁడు విశ్వకర్మవర్ణ బ్రాహ్మణుఁడు అతఁడు విశ్వకర్మకుమా
రియగు మండోదరిని బెండ్లియాడె. సింహళముపై నాతని వంశము ప్రబలగాదరిని
న విషయమే ! అతని సామ్రాజ్యము సింహపురము Sing.uore నందుండెను.

జీర్ణములుకాఁగా వేదవ్యాసుఁడు వానిని క్రోడీకరించి స్తోత్రకాండమ
ఋగ్వేదముగను, యజ్ఞాదికర్మకాండమును యజుర్వేదముగను, గీ
గమును సామవేదముగను, శ్లోకభాగను నథర్వణవేదముగను విభ
నివియే యిప్పటి చతుర్వేదములై యున్నవి."

ఈసుప్రసిద్ధగ్రంథకర్తయేయిట్లు నుడువుచున్నాఁడు. "ప్రతి
గమునెట్లుసంభవించెనో నిరూపింపఁదగినప్రమాణములుగలవు. త
ణ్ణితక్రియాచరణకీయాగముల యొద్దనలువ్వరు పురోహితులుండ
ప్రథముఁడధ్వర్యుఁడు, యజుర్వేది, మయప్రతినిధి, యజ్ఞపురోహి
డు. ద్వితీయుఁడు హోతృుఁడు, ఋగ్వేది, మనుప్రతినిధి,స్తోత్రపు
హితుఁడు. తృతీయు డుద్గాత, సామవేది, త్వష్టప్రతినిధిగా పురో
తుఁడు. తురీయుఁడు బ్రాహ్మణు (బ్రహ్మ) డథర్వణవేది, శిల్పిప్రతి
ప్రధానపురోహితుఁడు." దీనివలన వేదములు పురాతనశిల్పి బ్రా
ణకృతములని స్పష్టముగఁ గాన్పించును. తత్సంతతీయులు నరిగనయ
దిమబ్రాహ్మణవంశజులేయనిగుర్తింపబడఁబోరు షీయాఖ్యవిఖ్యాతులై
వీరేప్రస్తుతవైశ్వకర్మణుల పూర్వికులు. సామాన్యముగ వీరాచార్య
మముసఁ బరగుచున్నారు. ఈనామము "ఆ" "చా" "రి" యనుత్ర
క్షరపరిమితము. ఆ, కారము వేదజ్ఞానమును, చా, కారము శా
పాండిత్యమును, రీ, కారము శిల్పపరిచయమును సూచించున

శ్లో॥ ఆకారఆగమాఖ్యాసీ ।
చ్చాచకారశ్శాస్త్రకోవిదః ।
రీకారోదేవతోత్పత్తి ।
రాచారీతుత్ర్యక్షరః॥

ఈత్రియంవిధస్థానపారీణుఁడే గురువనుసర్థమిచ్చు నీయాచా
నామమునకర్హుఁడు.

కావున, బూర్వోదాహృత ప్రమాణవిషయముల వలన, ప్ర
స్తుతమునింహాళమున ననందనోన్నలనఁ బరఁగుచున్న యీయాచార్య

లస్థులు, జన్మచేతను వంశక్రమము చేతనుగూడ, జగదుత్కృష్టకులము గు సూర్యవంశీయమను వంశమునకుఁ జెందినవారనుట తెల్లము. గోపి గోబ్రాహ్మణ ప్రబలసమ్మేళనముచే సింహళ, చెన్నరాష్ట్రీయవైశ్వకర్మణుల సంఘస్థానము ధ్వంసీభూతమైనది. కానియెట్టిసమ్మేళనము గాని యదెంతబలిష్ఠమైనదైనను, నెంతవీర్యవంతమైనదైనను, బరమోత్కృష్టవంశక్రమాన్వితులగు నీస్వచ్ఛమైన, యదార్థమైన, పౌరుషేయబ్రాహ్మణులనుండి తజ్జన్మాధికారము నపహరింప నసమర్థము.

పదిరెండవ ప్రకరణము.

విశ్వబ్రాహ్మణాగ్రగణ్యత:—

గతదినములందు విశ్వకర్మవంశమహోన్నత స్థానభ్రష్టతా నల్పకారణములగు వినిశ్చిత విరోధకృత్యములను, జెనుపన్నుగడలతో డికుట్రలను గావించి యుండిన బలవచ్ఛత్రువు లుండిరనుటకుఁబూర్వ పుటలందువివరింపఁబడిన యదార్థవిషయములే ప్రబలదృష్టాంతములై యున్నవి. ఈప్రబలశత్రువులందు, సాధారణముగ వేదవ్యాసుఁడనఁబడు కృష్ణద్వైపాయన వ్యాససంతతి ప్రజ్ఞావంతులు లేరు. ఆతఁడు విశ్వబ్రాహ్మణుల సహజశత్రువు. ఒకవేళ, యేవిషయమును గూడనేత జాత్యుత్కృష్టతను గూర్చి తచ్ఛత్రులే వ్రాసిన గ్రంథములిచ్చు సాక్ష్యముకంటెఁ బ్రబలదృష్టాంతముగా నేరదేమో.

సుప్రసిద్ధమగు మహాభారత గ్రంథము వ్యాసునసదృశలేఖినీకృతముగ భావింపఁబడు చున్నది. విశ్వకర్మను గూర్చి మహాభారత మిట్లు వచించుచున్నది:—

,,విశ్వకర్మ మహాభాగో
చండీశిల్పప్రజాపతిః

కర్తాశిల్పసహస్రాణాం
త్రిదశానాం మహావర్ధకిః
భూషణానాంచసర్వేషాన్
కర్తాశిల్పవతాంవరః
యోదివ్యానివిమానాని
త్రిదశానా మహాకారః(పా Text)
మనుష్యాశ్చోపజీవంతి
తస్యశిల్పాన్ మహాత్మనః
పూజయంతీచ యాం నిత్యం
విశ్వకర్మణ మవ్యయం"

విశ్వకర్మ ప్రజాపతి. లేకసర్వహారిశాస్త్రమిక కళాధిపతి, నిఖిల
లంకార కారుఁడు, విశ్వశిల్పులకునురాజు. ప్రజలాతని వ్యాపారము
లంబించి విధేయులై యాతనిని సర్వశక్తుఁడగు శాశ్వత బ్రహ్మము
నారాధించిరి. (మహాభారతము 1. 2592).

వైజయంతమను మఱియొక ప్రసిద్ధ ప్రమాణగ్రంథము విశ్వ
కర్మకులస్తోత్రమున నిట్టివచో ధాటితోడనె ప్రవర్తిల్లుచున్నది. ప
త్కాలమునకది యగ్రస్థానమొసఁగుచున్నది. తత్కర్తకైలాసకూట
ర్వతవాసియగు వైజయంతర్షి. అతఁడీ యున్నతాసనమునుండి స్కం
(Skhanda) రాజును సంబోధించుచున్నాఁడు. మానవశాస్త్రము
నాల్గిఁటిని, మనుమయత్వష్టకృతగ్రంథములను వర్ణించి యీబుద్ధి
ట్లు నుడువుచున్నాఁడు. "ఈమానవశాస్త్రములన్నిఁటి కర్తలను వి
బ్రాహ్మణర్షులే." అతఁడు మకుట నిర్మాణ శాలోచిత స్థానమును,
చ్ఛాలాపరిమాణాదులను, గిరీట నిర్మాత కాఁబోవు నాచార్యుని లక్ష
మును, నాతని దుస్తులను, యజ్ఞోపకరణముల నభివర్ణించి యిట్లు చెప్
చున్నాఁడు.

సన్సృత బ్రహ్మపురాహిలోకం।
పూర్వాగ్నియామ్యాదిగ్దేశవ్యాప్తం।
తదస్యభూతాని బలానితత్ శిఖం।
సత్యాదవిచ్ఛేదసప్రజాపతిభ్యః"॥

"అతిదూరస్థ పూర్వకాలమున, ప్రాగాగ్నేయ దక్షిణదిశలఁ బాలించిన బ్రహ్మ ప్రపంచమును సృజించెను. ఇట్లుసృజింపఁబడిన ప్రపంచమునఁ గిరీటములు చేయుటకు బ్రహ్మతక్కఁ దక్కిన దేవతలనిపుణులనర్హులు. వాస్తవముగ నీమనుట నిర్మాణకులము (విశ్వకర్మకులము) సరిగ నాబ్రహ్మసంతతియే ?

ఆవిఖ్యాత గ్రంథమునుండియే గైకొనఁబడిన యీక్రిందియుదాహరణ మీకులోత్కృష్టతను బూర్ణముగ స్థాపించుచున్నది:—

" విశ్వదేవకులేజాతా సంశుద్ధిభ్యర్ణవంశజః
సర్వశాస్త్ర ధరోదక్షః స్తపతిః దశకర్మణి."॥

విశ్వకర్మవంశీయుఁడై జనించిన యాచారి, స్వచ్ఛమైనయుత్తమ విశ్వకర్మవంశసంభవులగు జననీ జనకులకు జన్మించి, సర్వశాస్త్రసండితుఁడై దశకర్మనిపుణుఁడైనయెడలఁ బ్రధానాచార్యుఁడగును."

ఈగ్రంథమునుండియె మఱియొక యుదాహరణ మెట్టివానిని బ్రధానాచార్యునిగ గ్రహింపవచ్చునో యెవ్వనిఁగూడదో వర్ణించుచున్నది.

"తాంబ్రిన్ స్వతాదికష్టంచ
పీతకోన్మత్తకాణ్ణకం
శూద్రాది మాన్యజాతిన్వా
స్థపతిన్ పరివర్జయేత్॥"

కష్ట, సేవకోన్మత్తాంధులను, శూద్రవంశజులను, శూద్రవంశమువంటి యితరవంశములందుఁబుట్టినవారిని బ్రధానాచార్యులుగ నంగీకరింపరాదు. ఉత్తమవిశ్వకర్మ వంశీయునే గ్రహింపవలయును.

అందుండియే యింకొక యుదాహరణ మాచార్యుల నెట్లుగౌర వింపవలయునో బోధించు చున్నది.

««ఏతచ్చతుర్విధాచార్యాన్

మానయేద్బ్రహ్మపుత్రవత్

సర్వకర్మ క్రియాచితం

యీశము క్త్ర ప్రమాణతః»

««ఈ చతుర్విధాచార్యులు, లేక, గురువులను, [illegible] కళానిపుణులుగుటచే వారిని బ్రాహ్మణశ్రేష్ఠులుగ Brahmin Princes గౌరవించి యారాధించవలెను.

పూర్వము కుతాంత్రిక పురోహితులు పట్టాభిషేకము చేయు నధికారము నక్రమముగ స్వాధీనపఱచుకొనక పూర్వము తదుత్కృష్ట క్రియాచార్యుని, లేక, కిరీటకారుఁడగు వైశ్వకర్మణుని ప్రత్యేకాధికార మైయుండెను. విశ్వకర్మ వంశీయుఁడగు నాచార్యునకుతక్క మఱియెవ్వ డు నికార్యాచరణమునకు నామోదింపఁబడలేదు. ఈయాచారము ప్రా గ్దేశములందెల్లెడల వ్యాపించియుండెను.

ఇదియొక యద్భుతకర్మ. ఆచార్యుఁడు సర్వాభరణాలంకృతుఁ డై శ్వేతధ్వజధారులగు స్వచ్ఛులు వెంటరా, మత్తదంతావళారూఢుఁ డై, రాజునకు సరిగ ముందుకూర్చుండి, రాజగృహమునుండి పట్టాభి షేక మందిరమునకు మహోత్సవమునఁ బోయియట రాజుమస్తకము నమకుట ముంచెడివాఁడు.

పూర్వరాజులకు విశ్వకర్మ వంశీయుఁడగు నాచార్యునెడనుండిన గౌరవమత్యంతము. అదియొక ద్వంద్వవిషయమువలన సంభవించె. అదియాతని యుత్తమవంశము నెడఁజూపఁబడిన గౌరవమును నాఁటి గౌరవవృత్తి యార్జించిన గౌరవమును, రాజగృహమునఁగూడ నీతనికి వస్త్రాసనమను పీఠమొసఁగఁబడుచుండెడిది. ఈయాసనములనుస్థానము లచే నధికుఁడగు వానికి మాత్రమె యర్పింపఁబడెడిది.

ఆచార్యుని సూస్తులు నాతని శిఖాధారణపద్ధతియు, తద్వంశో త్కృష్టతకుఁ బ్రబలనిదర్శనములై యున్నవి. ఈక్రింది యుదాహరణ విష్ణుస్మృతిలోనిది:—

"శూద్రశ్చతుర్థ వర్ణస్తు
సర్వసంస్కార వర్జితః
ఉక్తస్తస్యతు సంస్కారో
ద్విజేష్వాత్మనివేదనం"

దీనివలనఁ 'గుటించి' యనుమంత్ర బలాన్వితమగు జపమాలను బవిత్రసూత్రమగు యజ్ఞోపవీతమును ధరించుటకును, గ్రతువులనొనర్చు టకును, బ్రాహ్మణులకుమాత్రమే యధికారముగలదనియు; శూద్రులకు లేదనియుస్థిరపడుచున్నది.

సాగర, రాజుశాసనమువలన బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులుమా త్రమె 'కుటుంబి' ధారణాధికారము గల్గియుండిరి. ఇదియెట్టి మతవిధ్యను సరణసూచకముగాదు. కాని యదియార్యుని గుర్తింపదగిన యార్య జన్మచిహ్నము.

గౌతమ్మగాపించిన యజ్ఞోపవీతధారణాచారోత్పత్తివర్ణన "మ నుభవిసికామని" యందుదాహరింపఁ బడినది. అది గంభీరరాజప్రార్థన ముపైనొసఁగఁబడినది. ఈపవిత్రచిహ్నమునుత్తమకులజులు(కులీనులు)మా త్రమెధరించుచుండిరనుటశతపథబ్రాహ్మణము(Satapata Brahmana) నందలి యీక్రిందిభాగమువలన విశదము.

"ప్రజాపతిర్వై భూతాని ఉపాసిదన్ ప్రజాఃవై భూతాని దనోదే హియధచవామ్మ(Eathachavama) ఇతితతోదేవ యజ్ఞోపయతినోభు త్వదక్షిణం జాత్వాచ్యాఉపాశిదన్ అబ్రువిత్ యజ్ఞోవోన్నం అమృత త్వంచ ఉర్గవః సూర్యోవోజ్యోతిర్ ఇతిఅధ ఏసంపితరఃప్రాచీన ద్వీతినః సవ్యంజాత్వాచ్చ్య ఉపసిదన్తన్ అబ్రువిత్ మాసెమాసి."

"యజ్ఞోపవీతధారులైన దేవతలు దక్షిణకూర్పమును, దక్షిణ భుజమున నీపవిత్రిసూత్రమును ధరించిన కులీనులు వామకూర్పమును వంచుచు విశ్వజంతువిభుఁడగు ప్రజాపతియొద్దకుఁజని ప్రాణాధారమగు నాహారముఁ గోరిరి."

శిల్పశాస్త్రము శిల్పినభివర్ణించుచున్నది. శిల్పియన్నది వైశ్వకర్మణనామాంతరము. కంఠమున నక్షమాలాధారియై, భుజమునద్వితీయయజ్ఞోపవీతపవిత్రిసూత్రుఁడై యంగుళీగుళ్ముద్రికాయుతుఁడై, దైవారాధనాతత్పరుఁడై, నేకపత్నీవ్రతుఁడై, పరాంగనాసహవాసవివర్జితుఁడై, స్వకుటుంబాసక్తుఁడై, నిష్కళంకహృదయుఁడై యున్నయెడల నినిమనఃపటమునఁ జిత్రించుకొనుము. అదేశిల్పినీవు సాక్షాత్కరించుచున్నాఁడు.

అట్టిన యజ్ఞోపవీత పవిత్రిసూత్రిధారణాధికారముశిల్పిదేయై యున్నది. అదియుత్తమ వంశజన్మఁడన్నాడు.

వ్యాసకృత విష్ణుపురాణమునందలి యీక్రిందియుదాహరణము శిల్పికత్యుత్తమస్థాన మొసఁగుచున్నది.

"భూషణానాంచ సర్వేషాం
కర్తాశిల్ప వతోవరః
యః సర్వేషాం విమానాని
దేవతానాంచ కారః
మానుష్యస్యాపజీవంతి
తస్యశిల్పన్ మహాత్మనః॥"

అలంకార, గృహ, దేవతా విగ్రహనిర్మాణ నిపుణుఁడగు నాతఁడె యుత్తముఁడు. బృహత్ సంహితదీనినే బలపరుచుచున్నది.

"స్థాపకదై వజ్ఞద్విజస్థపతీ
విశేషతో భవ్యకల్యాణానాం భాగిభవతి

పరత్రించ స్వర్గాగ్”

“విగ్రహాకారుఁడు, జ్యోతిష్కుఁడు, బ్రాహ్మణులు, పండితులు, శిల్పులు, వీరిని గౌరవించి తీరవలయును.”

మానసారమింకొక దృష్టాంతమిచ్చుచున్నది:— “మహాబ్రహ్మ చతుర్వర్ణముల సృజించునట్లు, తత్పూర్వాననమునుండి విశ్వకర్మయు, దక్షిణాస్యమునుండి మయుఁడును, నుత్తరముఖమునుండి త్వష్టయును, బశ్చాదాననమునుండి మనువునుద్భవించిరి. ఈనలుగురినుండి మఱినలుగురు జనించిరి. విశ్వకర్మకు స్థపతియు, మయునకు సూత్రగ్రాహియు, త్వష్టకు వర్ధకియు, మనువునకు తక్షకుఁడును గల్గిరి. విశ్వమునందలి శిల్పులు వీరు మాత్రమె. ఈనలుగురిలోను స్థపతి, తక్కినమువ్వురికిని, సూత్రగ్రాహి, వర్ధకీ, తక్షకులకును, వర్ధకి, తక్షకునకును గురువులై యుండిరి. స్థపతి సర్వకళానిపుణుఁడు నిఖిలశాస్త్రకోవిదుఁడు. సూత్రగ్రాహియన్ననో యుపేక్షావ్యతిరేకముగ శూద్రస్వభావముదాల్చె. కాని యాతఁడు జన్మచే విశ్వకర్మబ్రాహ్మణుడే, తద్గుణస్వభావమాతనిని జన్మాధికారదూరునిఁ గావింపఁలేదు.”

శిల్పి తక్కినవిషయములతోఁబాటు యజ్ఞోపవీతమును దప్పక ధరించవలెనన్న శిల్పశాస్త్రవాక్యమును బట్టి శిల్పులు బ్రాహ్మణులనుట నిర్వివాదాంశము. తక్కిన విషయములట్లుండ శిల్పులు, లేక, విశ్వకర్మవంశీయులు శూద్రులుగారని నిస్సందేహముగ నొక్కి వక్కాణింపనీయొక్కయంశమే చాలును.

త్వష్టశిష్యులు కఠినవైరాగ్యము (మునివృత్తి) నవలంబించుటచే ఋభువులనఁబడిరి. ఆహా, యేమి ! వారిశిల్పకళానైపుణ్యము ! నిజగురుకృతభిక్షాపాత్రములనుదాల్చిదానినుండి యొకమూఁడింటిఁజేసిరి. ఇట్లు చేయగల్గిన యెడలఁ దమ్ము దేవశ్రేణియందుఁ జేర్చుకొందుమన్న దేవతావాగ్దానమునుఁజేసినట్లు కృతకృత్యులై దివిజసంఘమునఁ జేరిరి. జనులు వారి నిట్లుప్రార్థించిరి.

„యేదేవేశో అభవత సుకృత్యస్యేనః ఇవఇతి అధివిని
స్థేతరత్నంధాతసవ సోనపటః సస్థనాప్వసః అభవత అమతాశః"॥

స్వకీయాద్భుతకౌశల, కళలచే దేవతలై, స్వర్గమున శిల్పపుత్త్రు
లుగ జీవించుచున్న యో మహానుభావులారా! మాకై శ్వర్యమీయుమి
మ్ముఁ బ్రార్థించుచున్నాము."

„ఋభవో వై దేషు తపసా సోమపీతం అభ్యజయం."

„ఋభువులు తమకఠిన వైరాగ్యమువలన దేవసంఘమునసో
మామృతాస్వాదన మొనర్చ నధికారమును సంపాదించిరి."

[ఐతరేయబ్రాహ్మణ]

ఋభువులఁగూర్చి చెప్పుచుఁ బ్రజాపతి త్వష్టకిట్లనును:—

„తవవై ఇమిః అంతి వాసన్ ఏవ ఏభి సం పిబస్వ"

„వీరు నీశిష్యులు. నీవు నీశిష్యులును [మాతో] సోమామృత
పాన మొనర్పవచ్చును."

గతదినములందీ విశ్వబ్రాహ్మణ వర్ణమునకంతటి గౌరవముండె
ను. దేవతలే యీ వైశ్వకర్మణులఁదమ యుత్కృష్టసంఘమునఁ జేర్చు
కొని, వారిని దేవతలుగనె గౌరవించినప్పుడు, ప్రజలను వారిని దేవత
లుగనె గ్రహించి యైశ్వర్యమునకై వారిని ప్రార్థించినప్పుడు, తద్వం
శోత్కృష్టతా నిదర్శనములకై యింకను వేదములను వెదకి ప్రయాస
పడనేల? కాని, వర్తమాన హిందూసంఘమునందుఁ ద్వష్టయొక్క,
శిల్పాచార్యచక్రవర్తియగు త్వష్టయొక్క జ్యాకులుఁడగు తుబల్కైను
(Tubal-cain) నతిశయించిన త్వష్టయొక్క, గ్రీకుల హిఫైస్టసు
(Hepaistos) మించిన త్వష్టయొక్క, రోమనులవల్కను (Vulcan)
నధికరించిన త్వష్టయొక్క, పవిత్రబృందారక బృందమున సోమపాన
మొనర్ప గ్రహింపఁబడిన త్వష్టయొక్క, దేవపురోహితుఁడగు విశ్వరూ
పుని తండ్రియగు నాత్వష్టయొక్క స్థానమెట్టిదై యున్నది? ఏమి! నూ

ద్రవెల్లాలాతనిని నిష్ప్రయోజకునిగను, నిమ్నజాతీయునిగను, నీచు గను నయోగ్యునిగను, గణించి కేవలాపహాస్యమునఁ దత్తురనుచున్నారుగదా! వ్యాఖ్యానమనవసరము.

“బదల్’ శబ్దము పాలీభాషాభవము, క్రోశాధ్యక్షుఁడని దాని యర్థము. ‘ఆచారి’ శబ్దము సంస్కృతపదము. గురువని దానియర్థము. ఈయుభయపదములు సత్యధిక గౌరవార్థయుతములే, యైనను, వైశ్వకర్మణుల సంఘస్థాన ధ్వంసముచేయ గోపీలు, మేనీపుటలం దెవరి సాంఘికోద్గమన మొకింత ముచ్చటింపనుంటిమో గోపీలు, గావించిన పన్నుగడల బలమువలన, “బదల్” “ఆచారి” శబ్దములపై నీచార్థము బలవంతముగఁ గట్టబడుటచే, సువర్ణాద్యుత్తమ లోహములతోఁబని చేయుటే నీచవృత్తియయ్యెఁ; గాని బురదలోఁబొర్లి, దొర్లి, నేలసాగుబడిచేయుటే గౌరవకర వ్యాపారమైనది. పాక్షికవైషమ్యమును మతవైరుధ్యమునుబోఁగలవా; యింతకంటె నెక్కుడుదప్పు? ఒక్క విషయము పరిశంసార్హము—ఏవిరోధి విమర్శకుఁడుగాని వైశ్వకర్మణులను శూద్రకులమునఁబేర్వైచి యవమానించి యుండలేదు.

పదమూడవ ప్రకరణము.

సింహళమున గోపీకులము తలయెత్తివ్యాపించుట.

సింహళ ప్రజాచరిత్రముఁజదువు నెవఁడును గోపీకులస్థులయద్భుతాభివృద్ధిఁజూచి యాశ్చర్యపడకుండ నేరఁడు. సింహళదేశమును వంశరాజప్రభుత్వములందు, సింహళీయ పాలనాంత్యదశయందు విపరీత శక్తిప్రేరితులై చెలఁగిన యాంకులజనుల ప్రాబల్యము, తచ్ఛతాబ్దారంభదివసములందా యచంచల మనస్కులగు నధిపుల చేతులఁ బ్రవిచ్ఛన్నమైనది. ఈమాయుద్దేశము క్రీ॥ శ॥ 1198 లోఁ బాలించిన సుప్రసిద్ధుఁడగు కీర్తి నిశ్శంక మల్లరాజు నాజ్ఞచే గావింపఁబడి పొలొన్నరువా యొద్దనున్న శిలాశాసనమువలన దృఢపడుచున్నది. తద్వ్యాదార్థ భాషాం

తరీకరణ మీక్రిందఁబొందుపఱచుచున్నాము. అది యేమని చెప్పుచున్న దో చూడుఁడు.

"రాజునెడ ద్రోహముఁ దలఁపనైనఁగూడదు. రాజులేకుండ జీవింపకుము. కాఁబట్టి రాజులుగాని, రాజప్రతినిధులుగాని, యువరాజులుగాని, లేకున్నయెడల దేశమును రాణులు బాలింపనిండు. కానిబుద్ధమతవైరులగు చోళకేరళాది రాజులను బుద్ధస్వాములు సీలంకాద్వీపమునకుఁ దేనుద్దేశింపకుఁడు. వారిపైఁ దిరుగఁబడినవారు ద్రోహులు. కాకి హంసతోడను, గార్ధభ మశ్వముతోడను, కీటకము సరీసృపముతోడను, మిణుగురులఁబురుగు మిత్రునితోడను, మశకము మాతంగముతోడను, ఫేరవము కంఠీరవముతోడనుఁ బోలదుగాన గోవీలస్థు నెన్నఁడును రాజుగాఁగోరకుఁడు. వారెంతప్రబలులైయున్నను గోవీలను బాధ్యతాయుతోద్యోగములందుఁ బ్రవేశపెట్టకుఁడు. వారొంటియొంటి సక్కవినయములఁగావింతురు. కాని, యొక్కనికొక యుద్యోగమిచ్చిచూడుడు. ఆతఁడు ద్రోహియైతీరును. రాజవంశజుఁడు వారితోఁ గలిసినయెడల నాతని శిరచ్ఛేదన మొనర్పవలెను. కాఁబట్టి విజయును (Wijayo) ని రాజవంశమునఁబుట్టిన వానినొక్కనిని రాజుగనేర్పఱచుకొని యాతనిని మీనేత్రమువలెఁ గాపాడుకొనుఁడు."

శాసనమందిది తీవ్రమైన భాష. ప్రజలందొక ప్రబలపక్షాశాంకూరములను విధ్వంసమొనర్ప నింతటి విఖ్యాతరాజశేఖరుఁ డేల స్థిరశాసనమొనర్పవలసి వచ్చెనో చెప్పనసాధ్యము. కాని దీనికి, రాజును సింహాసనభ్రష్టునొనర్పఁ బ్రబల గోవీదుష్టవర్గముచే గావింపఁబడిన యొక యత్యుగ్రాందోళనమె మూలకారణమైయుండుననుట నిస్సందేహము. కాకున్న రాజుక్రోధమునకుఁ గారణమెఱుఁగలేము. ఈశాసన ప్రథమవాక్యమిచ్చు సూచన తత్కారణావహమై యుండవచ్చును. అదియెట్లున్నను, 15వ శతాబ్దాంతము వఱకును గోవీలనుగూర్చి కొం

చెముగాని యసలేగాని మనకు వినఁబడకుండుటచే నీరాజాజ్ఞ తత్ప్రకటనమునుండి తఱువాతి ప్రభుత్వములందుఁగూడ కఠినాచరణయందుండె నని సంపూర్ణముగ నమ్మవచ్చును.

15వ శతాబ్దాంరంభమునుండి మధురలోని నెల్లాలా, తమిళ శక్తి సింహళీయ గోపీసంఘముపై గట్టిగఁజిందులు త్రొక్కుచుఁ దద్దేశరాజసంఘములఁగూడఁ బ్రవేశింపఁజొచ్చె. తమిళనామములు, తమిళాచారములు, తమిళప్రవర్తనలు, కాలవైఖరులయ్యె. ప్రథమరాజసింహుని నామము తికిరిబండ. ఈబండ, రాజసింహా, శబ్దములు రెండును దమిళసంభవములు. రాజసింహుఁడు ఘోరమైన పితృహంతకుఁడు. నిజ జననకారకునిఁజంపిన యమితపాప నివృత్తికై యాతఁడు హిందూమతమునవలంబించె. శివార్చకులీ పశ్చాత్తప్తరాజునకు, బుద్ధార్చకులీయఁజాలనిదాని, నీఘోరపాపమునకు క్షమాపణము నర్పించిరి. ఇది తమిళార్చకత్వమున గల్గిన ఫలమనుట స్పష్టము. ఏతత్కార్యప్రేరితుఁడై యీయుగ్రనిరంకుశాధిపతి బౌధమతమును, బౌద్ధగురువులను సమూలనాశనమొనరింప సన్నాహమొనర్చె.

బౌద్ధగురువులనఁ బునర్జన్మముఖ్యకారణములగు తమో Tanha బంధములఁ ద్రెంచి, జననమరణమధ్యస్థమై యుభయాన్యమైన నిర్వాణమను ప్రశాంతవైరాగ్యస్థితిఁ బ్రవేశించుటకుఁ బవిత్రజీవనములొనర్చి, నీపాపభూయిష్ఠప్రపంచమును దద్వ్యామోహములఁ బరిత్యజించునట్లు నటించు పచ్చవలువతాల్పు పెద్దల సంఘమని మాయభిప్రాయము.

ఈగురుసంఘమిప్పుడు సింహళమునను్నప్రకారము ముత్తెగలుగ విభజింపఁబడియున్నది. అవి సయామీ, అమరాపుర, రామన్నాతెగలు. ఈముత్తెగలకును మతసిద్ధాంతములందెట్టిమూల భేదమును లేదు. కాని పవిత్రచేలధారణా పద్ధతియందు మాత్రము భేదముగలదు. సయామీతెగవా రొక్కభుజమును మాత్రమె యాచ్ఛాదించుకొం

దురు. కాని యమరాపురా, రామన్నా తెగలు కొన్నిసమయములందు ద్విభుజాచ్ఛాదనమొనరించి తీరవలసి వచ్చుచున్నది. ఈరెండవదే సరియైన పద్ధతి. కాని మొదటిది గోపీకులస్థులగు గురువుల నితరకులములందలి గురువులనుండి వివక్షించుటకు రాజాజ్ఞవలన నేర్పడినట్లూహింపఁబడుచున్నది. మతవైషమ్యఫలితమై యంతకంటెను బహిస్ఫుట, లజ్జాహీనభేదమింకొకటి గలదు. అదే మనఁదక్కిన రెండుతెగలును దమలోనికి భేదముపాటింపక సర్వకులస్థులను జేర్చుకొనుచుండ నీసయామీాలు మహనీయుఁడగు బుద్ధుని దయాకరనిష్పాక్షికనియమముల యర్థభావముల నుల్లంఘించుచు గోపీకులస్థునిఁదక్క మఱియొక్కనిఁ జేర్చుకొననొల్లరు, అత్యుత్తమకులమునందుద్భవించి రాకొమరుఁడైన బుద్ధుఁడీమతోపదేశమును నాభీలసహస్రశీష్ణాదంతశూకవాశము గావింపనెంచి తానేభిక్షుకావమానమును సహించుచు, భిక్షుకవేషధారియై భైక్షుకజీవనమొనరించియుండ గోపీలు వ్యతిరేకప్రవర్తనులై తత్ప్రతిష్ఠకు తిరస్కారులైరి. ఆమహాత్ముని ప్రయత్నములన్నియు బూడిదలోఁబోసిన పన్నీరయ్యె. సింహళప్రజలెల్లరియందునే జాతివారుగాని యీాపిచ్చిమతభేదములను సింహళీయగోపీకుల బౌధగురువులకంటె నెక్కుడు మొండిపట్టుతోఁ బాటింపరు. వారు సయామీాతెగ గురువులుగాని, యమరాపురావారుగాని, రామన్నావారుగాని, కానిండెవరైననుసరే. మహోద్రేకమతావేశోన్మాద వివశులై కులమన్నఁ జెవికోసుకొను నీశిలీభూత నిస్సారపురాతన వస్తువులు లేకున్నయెడల నాయుపద్రవకరనిబంధన నిర్మూలమై, సింహళప్రజలెల్ల నేకీభవించియుందురు. నిజపవిత్రవసనమిట్టి పరమనికృష్టకార్యముల నాచ్ఛాదింప దుర్వినియుక్తమగునని యాకపిలవస్తుపురమునీంద్రుఁ డిసుమంతయు నెంచియుండలేదు. భిక్షుకవేషమునదాఁగి తమపచ్ఛవలువల వివేకుల పాలిటి వలలుగా నాగురువులుకొందఱు పాపమూర్తులగు నతిభయం

కర ప్రత్యక్షరాక్షసులుగఁ బ్రవర్తించియుండిరి. ఈగురువర్గమందనేకు లించుమించుగ సర్వవిధదోషకృత్యములను గావించియుండిరి. అణఁచి వేయకున్న దమసంఘమునకును, మతమునకును నపఖ్యాతినవమానము నాపాదించు నీయనిర్జ్ఞేయ నిరంకుశమానవ మాత్రులశాసింప మతని బంధనము గావించనిప్పటికి చాలప్రొద్దెక్కె.

ఉపకథాకృష్టులమై నిల్పియుంచిన మాప్రధానకథ నుపక్రమింప వలెనన్న, నీ ద్వీపమునఁ దమిళాచార తమిళప్రవర్తనావిస్తరణము తదాప్రభృత్యరిష్టదాయకముగా విధింపఁబడె. దీనివలన దేశమునకు మహోపద్రవము వాటిల్లె. ఇట్టివిపదనుభవమీ దేశమునకు నదృష్టమై యుండె. ప్రస్తుతోపద్రవముద్దేశనాశకారియై పరిణమించె, సింహళప్రభుత్వము మధురలోని నడిగాతమిళులఁ జిక్కుటని మాయుద్దేశము. అదీరీతిగసంభవించె. నరేంద్రసింహుఁడు సింహళీయవంశమునఁ గడపటిరాజు. ప్రస్తుతచరిత్రకారులీతనిభార్య మధురలోనియొక తమిళరాజపుత్రిక యని నుడువుదురు. చరిత్రావృత్తాంతమెట్లున్నను దంతకథమాత్రమీ నరేంద్రసింహరాజపత్ని యెంతమాత్రమును రాజవంశోద్భవ కాదని వక్కాణించుచున్నది. ఈ యంగనసౌందర్యవిల్లా లావంశసంభవయు నియు నరేంద్రసింహుని యనూయుకరాజమాతలీమెను నిష్కళంకక్షత్రియ వంశజాతయగు రాజకన్యకగా నమ్మ, ప్రమోసగింపఁబడిరనియుఁ బ్రజాగాథగలదు. ఇంతేగాక యీమెమధురలో నున్నప్పుడామె నైతికవర్తనము పృచ్ఛనీయమై యుండినట్లు కాన్పించుచున్నది. కాని భార్యమగనిపైఁ జెల్లించునధికారముచేనైననేమి, యీమెయనన్యసామాన్య రూపరేఖావిలాసములవలననైననేమి, యొకవేళ రెండిటిచేనైన యుండవచ్చు, నరేంద్రసింహుఁడామె నడుచుదనపుచేష్టలను క్షమించియామె కధీనుఁడయ్యె. ఆమెకు సుబ్బయ్యనాయకరను సోదరుఁడుండె. నరేంద్రసింహుఁడే యీతనియొక [illegible]

జూపఁజొచ్చె. మనుష్యుఁడు, తా, నీటమునుఁగునప్పుడు తాఁబట్టితుదను దన
భార్యసోదరునికే యిచ్చునుగాఁ దనభ్రాతృనునమ్మి యాతనికొప్పగింప
నొల్లఁడను లోకోక్తి గలదు. ఈ విపరీతధర్మమునకు శారీరశాస్త్రయుక్త
మగు కారణమేమో తెలిసికొనఁగష్టము. కాని యదిమాత్రము స
త్యము. నరేంద్రసింహుఁడు నిజమరణపూర్వము రాజ్యమును దన బావ
మఱఁదియగు సుబ్బయ్యనాయకరునకిచ్చె. ఈతఁడు సింహళరాజ్యసింహా
సనమును శ్రీవిజయరాజసింహుఁడను మారుపేరున నధిష్ఠించె.
సుబ్బయ్యనాయకరు మధురాతమిళుఁడగుటచే నదృష్టవశమునఁ బ్రాప్తిం
చిన యారాజ్యమునకుఁ దనతోఁ దన యిష్టానిష్టములన్నిఁటిఁ గొనితెచ్చె.
తత్పట్టాభిషేకదివసమునుండి డెబ్బయాఱేండ్ల కాలపరిమితిలో నిరువది
మూఁడు శతాబ్దములు, కాలములపవిత్రధ్వంసకార్యముల ధిక్కరించి
మహావైభవమున వెల్గియుండిన యొకప్రభుత్వముయొక్క వినాశమును,
నీయల్పకాలముననె తనకుఁగల్గిన ప్రేరణచే రాజశాసన రాజాజ్ఞలలెక్క
సేయక గుప్పుగుప్పున దాట్లపై నతిత్వరితగతి నీద్వీపమందలి యితర
కులముల యసూయాశ్చర్యములు రెండిఁటికి నొక్కసారి నెలవుకాఁ
దగినంతటియున్నత స్థానమునకు వేచినయొకకులము యొక్క వ్యాప్తియుఁ
బొడగన్న కాలముగయించె. సింహళగోపీలని మాయుద్దేశము.
మేము, నేఁడదియాక్రమించుచున్న యున్నతసాంఘిక స్థానమునకురాఁ
నీజాతిగావింపవలసియుండిన బ్రహ్మాండప్రయత్నములఁ దలఁచుకొన్న
ప్పుడట్టి శక్తులశ్లాఘింపకుండ నేరము.

పదునాల్గవ ప్రకరణము.

—:o:—

వైశ్వకర్మణుల పతనము.

ఇఁకనీద్వీప దేశీయప్రభు పాలనావైభవదశయందును, దత్క్షీ
ణావస్థయందును, యూరోపియను పాలనారంభమందును సింహళీసంఘ

మున వైశ్వకర్మణ స్థానమెట్టిదై యుండెనో యొకింత విచారించుట వస్యముగాదు.

మహేంద్రుఁడంతముగాఁ గల్గిన మహావంశనామాంతరమనువంశ మందలి రాజులెల్లరి కాలమునను వైశ్వకర్మణులు సాధికారాధిక్యము లసంపూర్ణముగఁ గల్గియుండిరి. మన్వాదిసోదరుల సంతతివారగుటచేనది తజ్జన్మాధికారమే. విశ్వకర్మవంశ పూర్వికులందొకఁ డగుమనువాదిపురు షుఁడుగఁ గల్గిన చోళవంశమున జనించి దుటుగెమునుని (Dutugemunu) వైరియైన యేలాలరాజశేఖరుని పాలనమునఁ గూడ వైశ్వకర్మణులు నిజవైభవోచ్ఛదశ యందే యుండిరి. అందేమియు నాశ్చర్యములేదు. తామేనిష్కళంకాదిమ బ్రాహ్మణుల మనివాదించుచు మధురాగో బ్రాహ్మణులతోఁ దీక్ష విరోధమునఁ బ్రబలుజాతివారల యెడనీమధు రా వెల్లాలా తమిళులు నెయ్యముఁ జూపలేకుండి యుందురు. మఱియా వెల్లాలాలెవ రందురేమో. హిందూ దేశగోబ్రాహ్మణుల సేవకులుగా కింకెవ్వరు ?

రాజసింహుని ప్రభుత్వమునఁ జెన్నపురి తమిళసంపర్కముఁ దూషి తమగు సింహాళీయ సంఘమందు వైశ్వకర్మణులు కండియను రాష్ట్రము (Kandyan Provinces) లందష్టకసనగు, జాతిక్రమమున ద్వితీయస్థాన మునకుఁ ద్రోసివేయఁ బడిరి. అప్పుడంగీకరింపఁబడిన క్రమమిదేయ నుట నిష్పాక్షిక స్వార్థాపేక్షా రహితపరదేశ చరిత్రకారులిచ్చువృత్తాం తబలమును బట్టితప్పక యొప్పుకొన వచ్చును. చరిత్రకారులు గనిశ్శం కితసత్యవాదులగునార్మరు, 'గ్రామర్ ఆఫ్ కండియన్ లా,(కండియనుశాస నవ్యాకరణము)నను, నాక్స్, 'హిస్టరీఆఫ్ సిలన్'(సింహాళచరిత్రము) నను, రొబీరో, 'క్రానికిల్స్'(చరిత్రలు)లోను, వీరెల్లఁబ్రథమస్థానమును క్రైస్త వబనకాలకును, మతగురువులకు నొసఁగుచు, ద్వితీయస్థానమును వైశ్వ కర్మణుల కీనేకీభవించు చున్నారు. ఇందుకు తార్కాణముగ రొబీరో

నుండియొక భాగమును దాహరింతుము. ''తరువాత వచ్చువారు చిట్టీలు. స్వర్ణకారులును సుత్తెతోఁ బనిచేయుని తరశిల్పులును గూడియీ జాతివారగు చున్నారు. బనకాలు, లేక, ప్రభువంశీయులు చిట్టీలయి ల్లకుఁ బోవచ్చును. గానివారితో భోజన బాంధవ్యములఁ నల్పరు. చిట్టీలుబనకాల యెదుటఁ గూర్చుండ వచ్చునుగాని తక్కినజాతి వారెవర నట్లుచేయఁ గూడదు." ఈయంశము ప్రధమరాజ సింహుని కాలమున సింహాళీయ సంఘమున వైశ్వకర్మణుల కొసఁగఁబడిన స్థానవిషయమై దృఢ సాక్ష్యముగ నున్నది. అప్పుడువారు చిట్టీలని పిలువఁబడిరి. ఇది సంస్కృత భవము. ''శ్రేష్ఠ" యనితన్మూలార్థము. వారుబనకాలనెడు ప్రభుగురుకులములకు మాత్రమె ద్వితీయమగు స్థానముతో నాదరింపఁబడిరి. కానివారు తక్కినయే యితరజాతికిఁ గాని తెగకుఁగాని ద్వితీయులుగారు ; గోవీలకు ద్వితీయు లెందునుగారు. స్వార్థాపేక్షారహితుఁడగు పరదేశీయుని యీనిష్పాక్షిక చారిత్రిక వృత్తాంతమును నీతి నిఘంటువు, దిశారాము (Desaram)నిర్ణ వర్ణన, కెహిలపన్నలునిమెహిలపోల (Kehelpannalas Ehelapola)కాశిచెట్టి సింహాళస్థలని ఘంట్వనుబంధము (Appendix to the Ceylongazateer) కతిరేశునిజఫ్నాద్వీపకల్పవుచే పొత్తము(Hand book to the Peninsula Jaffna) మొదలగు వానియందలి పక్షపాత విషయములతోఁ బోల్చిచూతుము. ఈయుప్రఖ్యాతి కరపుస్తకము లందు మొదటిది వైశ్వకర్మణులకుఁ దృతీయస్థానమును, రెండవది చతుర్థస్థానము నిచ్చుచున్నది. నాల్గైదులు దానినధః పాతాళమునఁ బారవేసి శూద్రవెళ్లాలాల నీచసేవకులందుఁ గల్పుచున్నవి. ఎవుడుజరిగె, నీమహాపరి వర్తనము, వైశ్వకర్మణులను బ్రభుకులము చెంతనుండి నీచులకడకుఁ ద్రోసివేసి న్యూనపఱచినయీ మహాప్రళయము ? చెట్టిస్థానము నుండి నీచసేవస్థానమునకు మాఱుట త్యంత విపరీత పరిణామము. కానియీసాంఘిక మహాహితమునుగూ

ర్పుచరిత్రమేమియుఁ జెప్పకున్నది. ఈవిషయమును, గిట్టునఁ దీర్ఘసంవత్సర మందొకప్పుడనే యుక్తియుగముగానితమపైఁబ్రసరించి యుండినపాప మునకు బోనంతటి 'ప్రఖ్యాత పురుషులగు మున్నుదాహరింపఁబడిన గ్రంథకర్తల వలననె తొలుదొల్త వినుచున్నాము. నిజాభిప్రాయమున మాత్రమె యశోవంతులగు నీగ్రంథకర్త లెల్లవెల్లాలాలని యొకించుక తలంచి నపుడీనిందాకర వృత్తాంతములన్నియు నసత్యము లనియువైశ్వ కర్మణులను నాశము చేయదుష్టులగు ద్వేషబుద్ధులు కుట్రపన్నిగావించిన ద్వేషకల్పనలనియుఁ జదువరి తెలిసికొనఁగలఁడు.

విద్వచ్ఛిఖామణియగు ఎం. నారారాణశాస్త్రిగారు. ఎం. ఏ. యను నొకచెన్నపురి బ్రాహ్మణుఁడు 1896 ఏప్రియల్‌లో "హిందూ" పత్రికకు వ్రాసినయొకలేఖయందు వైశ్వకర్మణులఁ గూర్చియిట్లువ్రాయుచున్నాఁడు:—"వారివ్యాపారము ఋగ్వేదమంతటి ప్రాచీనమైనది. వారుహిందూదేశమునకు బ్రాహ్మణులు రాకపూర్వమే యతినాగరికులై యుండిరి." సిలన్‌గజెటీర్‌నకు 1883 లోన నఖ్యాతికరమైన బుద్ధిలేని యనుబంధము లిఖించిన సిమనకాసిచెట్టి గతించియుండెను. ఆతఁడుతనంతటతానే చచ్చెను. ఆయనుబంధమున నాతఁడు వైశ్వకర్మణులను వెల్లాలాంపరిచారిక వర్గములోఁబారవేసె. ఈయుద్దేశము రాబీరో, నారాయణశాస్త్రిచ్చు వృత్తాంతమునకుఁ బ్రత్యక్షవిరుద్ధముగ నున్నది. 'ఋగ్వేదమంత ప్రాచీనమైన గౌరవవ్యాపారముగల్గి' వశిష్టాది బ్రాహ్మణులు హిందూదేశమునకు వచ్చుటకు, జాలపూర్వమునుండియు నాగరికులై యుండిన జాతివారలను బరిచారకవర్గములోఁదాఁ జేర్చుటకుఁ దగిన కారణములెవ్వియూ గతించిన యీ శుద్ధమనుష్యుఁడు స్పష్టీకరించియుండలేదు. పూర్ణముగమఱువఁబడి యేనూాలనో మడఁగి యుండిన యీ యనుబాధమును, దాఁజేరినపక్షము వారెంతయుఁ జిదఱపడ, దెబ్బదిన్నై

దేంల్లైయినపిదప, యింతకాలమునను, [illegible]ముగ, సంస్కర్త ల్లయీఘోరసాంఘికవిపత్తును [illegible]యు విశ్వప్రయత్న ములు సల్పుచున్న యీకాలమున [illegible], పైకెత్తి దా నూతనోజ్జీవనము గల్పింప నుద్దేశము[illegible] (Katiresv గారు తమగురువుగారా[illegible]చే బెంపొంది చుకొనిరో తెలిసికొనియే యుండును [illegible]ది. హిందూ శమునకు నాగరికతను దెచ్చిన [illegible]వారు, [illegible]విద్య, నితరు లంగల్పించినవర్ణమువారు. [illegible], రాయునవిప్ప శూద్రవెల్లాలాల దాసులుగ[illegible] చేసినవారు నూకొకింత ధింతురా ? గృహసేవకుండు (దాసుండు) [illegible] మతి నికిబద్ధుడై సామాన్యముగ, నియమిత[illegible]వేతనము (కూలి) నాతనిగృహమందలి సర్వనీచకార్యములను [illegible]యుండును. దవ్యతిరేకముగ వైశ్వకర్మ[illegible] ప్రవేశింపడు. అ డుశిల్పకర్మలనె చేయుచు, దారు, [illegible]వస్తువులను వెలకాయిత్త చును. అది యాతనివ్యాపారము. కాబట్టి [illegible] వెల్లాలాదులన్న యింటవనకర్మశాలం దెటువదియట పని చేసికొనుచున్నంత మాత్రము న్యాయమగునే తర్కశాస్త్రబలముచే నా[illegible] యొక్క గృహ దాసుండగును ? ఈవిషయమై [illegible], [illegible]గారును బుద్ధిమ తుండగుతచ్ఛిష్యుండు, కంటికేశు[illegible]గారును వైశ్వకర్మలకుం దత్తా ఘికస్థానభ్రష్టతం గావింప నిష్కారణముగాను[illegible] మానవ్యక్తి హెచ్చగుచున్నది. నీచకర్మలం జేయని జాతియేదేని సింహళమున నున్న య్యాదివిశ్వకర్మవంశమే.

పదినైదవ ప్రకరణము.

గోపీలు, వెల్లలాలు.

తమయందుదాదులు, వంటవాండ్రు, కూలివాండ్రు, బండి తోలువాండ్రు, పీన్గును బాతుగోతులు త్రవ్వువాండ్రు, మొదలగు నీచకర్మములులేరనుట వైశ్వకర్మణులెంతయు గర్వింపఁదగిన విషయము. ఈఘనులందఱును గోపీకులమునుండియె బయల్వెడలుచున్నారు.

ఒకజాతియొక్క సాంఘికస్థానమును నీచపఱచుచుఁ బుస్తకము వ్రాయుట సులభతమమైన కార్యము. కాని యీయనాలోచనాపరులఁ దొక్కఁడును దాను వైశ్వకర్మణుల కొసఁగినస్థానమున కాధారముగనే యంగీకృతప్రమాణగ్రంథమునుండి కాని యొక్క యుదాహరణమైన నీయఁజాలఁడయ్యె. గోపీవెల్లాలాల విషయమన్ననో వేఱు, సంపూర్ణముగ వేఱు! పురాణనామావళి, 2 పియమ్మల (Prummala) 3 రూవన్మాల (Ruam mala) 4 కావ్యలక్షణమణిమాల, 5 కావ్య కాంతాపాశము, 6 వరాహమిహిరము మొదలగు నించుమించొక శతగ్రంథయూథము గోపీలను శూద్రులుగ వక్కాణించుచున్నవి. చూడామణినిఘంటువు తక్కయించుమించు సర్వహింమాప్రమాణికగ్రంథములును వెల్లాలాలనుగూడ యీతరగతిలోనె చేర్చుచున్నవి. సింహళమందలి గోపీలును హిందూదేశమందలి వెల్లాలాలు నొక్కకులమువారు. వారు కేవలశూద్రులు, పట్టిశూద్రులు. వారిపై త్రవ్య వృత్తిమనువుచే సహజనీచత్వముపక్కై ఖండింపఁబడిన వరిసాగుబడి హిందూదేశమున నేడుతెగల వెల్లాలాలున్నారు. వారెవరనః- కొండ కత్తివెల్లాలాలు, తులువవెల్లాలాలు, చీనావెల్లాలాలు, నత్తిమూనవెల్లాలాలు, చోళవెల్లాలాలు, పాండివెల్లాలాలు, మలయమాన్ వెల్లాలాలు; ఇటుత్రివిధవైశ్యులుగలరు. వారు, గోవైశ్యులు, భూవైశ్యులు, ధనవైశ్యులు. వీరెల్ల వెల్లాలాలతోఁగూడ విన్స్లోనిఘంటువు (Winslow's

Distconary.) ప్రకారము, శూద్రులేకాని యిట్టినిందారోపణ వైశ్వకర్మణులపై సకారణముగఁ దేశక్యముగాదు. అంగీకృత ప్రమాణమెద్దియు వైశ్వకర్మణులను శూద్రులందుఁ బడవేయలేదు. ఈపుస్తకపూర్వపుటలం దుదాహరింపఁబడిన ప్రమాణగ్రంథములన్నియు వేదములందు జేర్కొనఁబడిన యాదిమబ్రాహ్మణులు వీరేయని వాదించుచున్నవి. వైశ్వకర్మణులు గోపీవెల్లాలాలను దమపొలమున సాగుబడిచేయు నీచసేవకులని చెప్ప నెక్కుడుకారణము కల్గియున్నారు. ఇతేల, నీలవాల, మంగళాగమగ్రామములం దీయాచారము నిజముగనేఁ జరుగుచున్నది.

మేమీనాపరిశీలనమును మాదేశీయులగు గోపీవెల్లాలాల మనములనొప్పించు దురుద్దేశముతోఁ బ్రకటించియుండలేదు. ఒకజాతిని బడగొట్టి తజ్జీర్ణభాగములపై నేతలోకవర్ణమును లేవనెత్త మాసంకల్పముగాదు. మానిష్కళంకోద్దేశములట్టి యేయయోగ్యాభిప్రాయముల చేతను గలుషితములుగావు. మాచెప్పినదంతయు జఫ్నావాసియగు, కటిరేశుఁడుగారు వైశ్వకర్మణులు వెల్లాలాలసేవకులను సూచనను గావించియుండుటచే, వైశ్వకర్మణ సాంఘికస్థానభంగకరమగు నీసూచనను ధ్వంసమొనర్చుటకు మాత్రమెయుద్దేశింపఁ బడినది. కటిరేశుఁడుగారు తామెంతపండితులైనను తమ పిచ్చిమతాభిప్రాయములచేఁ బాషాణకల్పులగుచున్నారు. కాని పూర్వోదాహృతగ్రంథావలోకనమున, వెల్లాలాలుత్తమ జాతివారనిపించుకొనునట్టి యధికారమును లేదని తెలిసికొన్నప్పుడు, దేశానర్థదాయకమగు నీయుపద్రవమును నిర్మూలింపఁజేయు మాయత్నమునఁ దోడ్పడఁగలరని మానిశ్చయము.

తాము పూర్వపుబసకాలసంతతి వారమనుకొనుచున్న మాదేశీయులగు గోపీలయసంగతాభిప్రాయమును ఖండించి వారిపొరబాటును దొలఁగింపనొక్కించుక తడయవలసియున్నది. ఈబసకాలెవరో స్పష్ట

ముగ దెలియుటలేదు. వారేదేశమునకుఁ జెందినవారో చెప్పచరిత్ర సహాయ్యపడదు. వారొకతెగ క్రైస్తవులనియు, రోమనుకాథొలిక్కులై యుండవచ్చుననియు, వ్యవసాయము చేయువారనియు, మాత్రము మనకు నిశ్చయముగఁ దెలియును. గోవీబసకాల వృత్తాంతము సాదృశ్యము తత్కాలమొక్కటే యనుటకాధారము కాజాలదు. పోర్చుగీసువారిచే స్థాపింపఁబడిన క్రైస్తవమతమును గోవీలంగీకరించి యుండకపోవుటచే నీమతవిషయకము చిక్కెగాక, కీర్తినిశ్శంకమల్లునికాలమున బసకాలను వారుండియుండలేదు. కాని గోవీలప్పటికే కులముగ నంగీకరింపఁబడియేయుండిరి. వారుగావించిన ద్రోహముచేతనే యావిఖ్యాతచక్రవర్తి యసహ్యపడి వారిని రాజకీయోద్యోగబహిష్కృతులఁ గావింప శిలాశాసనములఁ బ్రకటించె. బసకాలుగోవీలనుండి గాని గోవీలుబసకాలనుండి గాని గల్గిరని సకారణముగఁ జెప్పనెంతమాత్రమును జొప్పడదు. గోవీలు శూద్రులని చెప్పుపుస్తకానీకము బసకాలఁగూర్చి యేమియుఁ జెప్పుటలేదు. మతవిషయమై యీయిరువురికిని గలవిశేషవ్యత్యాసమువలన బసకాలుసింహళమునకుఁ బోర్చుగీసు దండయాత్రాప్రారంభమున నిద్వీపమున స్థిరపడినయొకప్రత్యేకజాతివారని తెలుచున్నది.

సింహాళీయగోవీలార్య వంశీయులుగారు. వారుసింహళదేశపుటాదిమావాసులగు యక్కలగత శేషము. ఋగ్వేదమువారిని "దానులు" లేక, దస్యులు" గవర్ణించుచున్నది. వారార్యులరాక నెదుర్కొని పరాజితులై వ్యవసాయమవలంబించినస్వదేశీయులు. (కుంతీ) (Kunte) గారి "విసిసిట్యూడ్స్ఆఫ్ఆర్యక్ సివిలిజేషన్ "ను" హిస్టోరియన్సహిస్టరీ" యను గ్రంథములఁజూడుము.)

ప్రస్తుతప్రయత్నమున మాయుద్దేశములు రెండు. మొదటిదిపూర్వము మహోన్నతస్థితియందుండి యిపుడధోగతిపాలైన వైశ్యకర్మజు

లను న్యాయమగు సర్వవిధములఁ బూర్వోత్తేజమునకుఁ దేసమకట్టుట. అంతకంటెను ముఖ్యమైనదగు రెండవది, విచ్ఛిన్నవర్ణ భేదములవలన వ్యర్థత్వమును బయల్పెట్టి, వానిని గమనించుటచే దేశమునకుఁగల్గు ప్రమాదమునుజూపి, వారించి, యీరీతిగ నీఘోర విపత్తుఁ దాగఁ ద్రొక్కుట.

సింహాళీయులీయ నాగరికస్థితినుండి నిర్గమింపఁదలంచునెడల సాంఘిక వ్యాపారమును సంపూర్ణముగ నాటంకపఱచు నీ వెడగు సాంఘిక వ్యత్యాసముల విధ్వంసమొనర్చుటే ముక్తికి మూలమార్గము. పరస్పర దూషణమైకమత్య, సమ్మేళనాకార్యములకు విఘాతము. సంఘీభావము బలమనుసామాన్యలోకోక్తి మా దేశీయులకు బోధింపవలెయీనవు కథలనుండి నీతియేల ?

సింహాళగోపీలు నాగరికతయందుఁ గేవలము మోటుజాతివారుగనున్న తమదేశీయుల నాస్థితినుండి విముక్తులఁ జేయునుత్తమాశయకృత చైతన్యులై యున్నట్లుకాన్పించదు. పరజాతిధ్వంసమున స్వాధిక్యమునుస్థాపించుకొనవలెనను స్వార్థపరత్వమె వారిప్రధానకుతూహలము. ఇంచుమించొక శతాబ్దమునుండి యిదియె తత్స్వభావసూత్రమైయుండెను. తత్ప్రచరితనూత్న గ్రంథవైఖరిని విచారింప నీవినాశకరమార్గావలంబనమింకను గొన్ని యేండ్లవఱకు వ్యాపించునట్లు పొడకట్టుచున్నది. ఇఁకనైనమా దేశీయులు తమప్రవర్తనము మహాదోషయుక్తమగు పథమునఁ బడినదని గ్రహింపవచ్చు. ఈమాత్రము గ్రహింపఁగు శాగ్రబుద్ధియవసరము లేదు. దీనివలనఁ దక్కిన జాతులు తమనుండి విడిపోవుటయు దేశీయపునరుజ్జీవనమపారదూరము తొలఁగిపోవుటయుఁ దటస్థించును,

వైశ్వకర్మణులను, దమదేశీయులందితరులఁ గొందఱిని నీచపఱుపఁ బొత్తములువ్రాసిన యాయేవురు పెద్దమనుష్యులనుగూడ వెల్లాలాతే. వారు స్వకులస్తోత్రములతో నారంభించి నిజకులమును దక్కినవర్ణములన్నిఁటికి నగ్రిమందుంచుచున్నారు. ఇదియుత్తమవంశమని చెప్పు

గొనుప్రతివర్ణమునకును ముఖ్యముగనుండు సామాన్యదౌర్బల్యమే, కాని యేప్రమాణగ్రంథములుగాని యుత్తమకులముగఁ జెప్పియుండని వర్ణమునట్లుమిన్నంటునఁ బొగడుట సిగ్గుమాలిన సాహసమునను, మొండి మోటుదనమునను సాటిలేని ముద్దుమోమును బ్రదర్శించుకొనుటే గదా !

అమ్మహానుభావులు జాతివిషయక గ్రంథావలోకనమేమేని కావించియుండినయెడల నేతద్ద్వీపస్థజాతులను స్థానములో నుంగుటకుఁబూర్వమొకించుకతాళియుందురు. అయ్యసమర్థులుగావించిన యీదుష్కర్మ, వైశ్వకర్మ్యులకు నిజోత్తమజన్మవిషయమై సింహళమందెల్ల జాతులకంటె నెక్కువప్రామాణిక గ్రంథనిదర్శనములఁ జూపఁగలవైశ్వకర్మణుల, కమిశ్రిత బాధాకరములయ్యె.

పదియాఱవ ప్రకరణము.

చతుర్వర్ణములు.

ఏతద్ద్వీప వర్ణములఁదత్తదుచితస్థానములందుఁ దరగతులుగనేర్పఱచుటయందు సహేతుక సూత్రమవలంబింపవలయు. ఇట్లుచేయుటయందుఁదద్విషయకను ప్రసిద్ధ ప్రమాణ గ్రంథాభిప్రాయానుసారముగఁతద్గ్రంథములే జాతికే స్థానము నిర్ణయించు నా స్థానము నాజాతికొసఁగవలయు. ఈసరణి ననుసరింపక వెడగునడకల నడచుఁజపల బుద్ధిసూచించునట్లు బాత్మికత్వము పేరించునట్లు స్థాననిర్ణయ మొనర్చుటతప్పక మహాదోషయుక్తమైన, దత్యంత వంచకమైనది.

మేమె యీదిగువఁ బ్రతిజాతిస్థానమును జూపునొక పట్టీనిచ్చుచున్నాము. మేమిద్దాని నాయితపఱచుట యందుఁ దద్విషయమందప్ర

చ్ఛనీయాధి కారులగు మహావిద్వాంసుల యభిప్రాయముల మీదనె సంపూర్ణముగ నాధారపడియున్నాము.

సర్వజాతులును జతుర్వర్ణములుగ విభజింపఁ బడియున్నవి. అవి బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యశూద్రులనునవి. ఈచతుర్వర్ణములును బ్రహ్మశరీరమునుండి, యీక్రమముగ, బ్రాహ్మణులు వక్త్రమునుండియు, క్షత్రియులు బాహువులనుండియు, వైశ్యులూరువులనుండియు, శూద్రులు పాదముల నుండియు, నుద్భవించినట్లు తెలుపుచున్నారు. ఈక్రిందిది యజుర్వేదోదాహరణము:—

"బ్రాహ్మణోస్య ముఖమాసీత్ ।
బాహూ రాజన్యఃకృతః ।
ఊరూ తదస్య యద్వైశ్యః ।
పద్భ్యాగ్ం శూద్రో అజాయతః ।

"బ్రాహ్మణులు ముఖము నుండియు, రాజులు చేతుల నుండియు, వైశ్యులుతొడల నుండియు, శూద్రులు కాళ్ళ నుండియు, జన్మించిరి."

మానవ శరీర నాభ్యధోభాగ మంతయు, నపవిత్రమైనదని మనువు చెప్పుచున్నాఁడు. మనుష్య దేహ మందిట్టి యవస్య భాగమును నిందించుట యగౌరవ స్థానమందుంచుట చేతనై యుండవచ్చు. కాని యీనాభీస్థానమున కూర్ధ్వమున నున్న భాగము పవిత్రముగ నెంచఁబడుచున్నది. మనుజ కాయమిట్లునాభి పరిహద్దుగఁగల్గిన రెండు భాగములుగఁబైది పవిత్రమైనది, క్రిందిద పవిత్రమైనదిగ విభాగింపఁబడియున్నది. ఇంతేకాక, ముఖకరముల కంటెను, గరములూరువులకంటె, నూరువు లంఘ్రులకంటెను బూత మైనవనియు నందుచేఁదత్తద్భాగోద్భూత జాతులు సహజముగఁ దత్తత్స్థానను గుణస్వభావము నేఁగాంచుననియు, ననఁగాబ్రాహ్మ ముఖోత్పన్నుఁడగు బ్రాహ్మణుఁడు బాహుజుఁడగు క్షత్రియుని కంటె నుత్కృష్టుఁడు. ఇట్లు క్షత్రియుఁడు వైశ్యుని కంటె

నుఁ వైశ్యుడు శూద్రుని కంటెనధికులు. జన్మ పవిత్రత నిర్ణయ సూత్రానుసారియనుట స్పష్టము. కావున జన్మ పవిత్రతాక్రమానుసారముగ నగ్రస్థానమందప్పక బ్రాహ్మణునికే యొసంగ వలసియున్నది. ఆతఁడు సృష్టికారకుఁడుగ వర్ణింపఁబడు చున్నాఁడు. అందుచేఁగూడ నాతఁడు తద్గౌరవార్హుఁ డనుట తెల్లము.

పంచానన బ్రహ్మయగు విశ్వకర్మ జగత్కారకుఁడని మూల స్తంభము ఘోషించుచున్నది. తత్పంచాస్యము నుండియు, మను మయ శిల్పి విశ్వజ్ఞలను పంచ పుత్రులుదయించిరి. వీరే ఋగ్వేద మందుఁ బేర్కొనఁ బడిన పంచబ్రహ్మలు. వీరే ప్రస్తుత విశ్వబ్రాహ్మణుల పూర్వికులు కావునఁ వైశ్వకర్మణులు, లేక, నవందనోష్ఠులు, జన్మబ్రాహ్మణులగుటచే వారుప్రతిసాంఘిక వృత్తమునను గూడఁబ్రప్రథమ స్థానార్హులగుట సహజము. నేటి గోబ్రాహ్మణుల కట్టియధికార మావంతయు లేదు. తత్పూర్వికులు బ్రహ్మ ముఖోత్పన్నులు గారు. తదాది పురుషులగు పంచ దశర్షులును బరమ నీచ యోని సంభూతులు.

ద్వితీయ వర్ణ నిర్ణయము కష్టము గాదు. రాజులును తత్సంతతీయులును మాత్రమే దీనికిఁజెందిన వారు. తృతీయ వర్ణము శూద్రాక్రమణ భయమునకుఁబాలగు చున్నది. వర్తక సంఘము మాత్రమె దానికిఁజెందనగును. భూవైశ్య, గోవైశ్య, ధనవైశ్య. పదముల నాగరికములు. అవి వెల్లాలాకల్పనా ముద్రితములై, వెల్లాలా తృతీయ వర్ణమునఁజేరసల్పిన యత్నముల స్పష్టము గఁజూపుచుఁదత్సంపర్క వాసనాయుతములై యున్నవి. కాని వైశ్యులును వెల్లాలును శూద్రకులస్థులే యని సర్వ ప్రమాణములు సంఘోషించు చుండుటచే నీప్రయత్నములన్నియు వ్యర్థగదా !

బ్రహ్మ పాదోద్భవులు చతుర్థ వర్ణమైరి. సింహళదేశగోవీలును హిందూదేశవెల్లాలును, నీచానహ్య కర్మాచరణులగు నితరకులులు నెల్ల

యీవర్ణమునకుఁజెందుదురు. వారార్యాగమనము నాటంక పఱుప నెంచిన దేశీయానార్య సంతతీయులు.

పూర్వసంగతులఁబట్టి యీక్రింది తరగతుల నేర్పఱచుచున్నాము

1 బ్రాహ్మణులు:—విశ్వబ్రాహ్మణులు, సానగ వందనోన్నలను, దేవబ్రాహ్మణ, దేవకమ్మల, కమ్మల, కంశాల, పాంచాల, తరచాఖ, శిల్పియను నామాంతరములుగలవు. "ఆచారి" "వసు" "గాల్వసు" "లోగురు" "బదల్" అనువారుసింధళివారే. లోహకారు 'లాచార్యులు' దారుకారులు 'వసులు' తామ్రకారులు 'లోగురులు; శిల్పులు 'గాల్వసులు' 'బద' లనునది పాళీభాషాభవము. కోశాధ్యక్షుఁడని దాని యర్థము. స్వర్ణ రజిత కారులుదీనికిఁజెందినవారు.

2 క్షత్రియయులు:—రాజులును దత్సంతతీయులును సింహళముననామ మాత్రావశిష్టులు.

3 వైశ్యులు:—వణిక్సంఘము—మొదటెంటికిని నాల్గవ దానికినిఁజెందిన వారెల్లరు నిందలివారు. ఇపుడు నశించిరి.

4 శూద్రులు:—గోపీలు. తక్కినయెల్లరు దీనికిఁజెందుదురు.

ఇట్లుతరగతు లొనర్చుట వలన మాదేశీయులగుగోపీలమనము లనెంత మాత్రమును నొప్పింపఁదలఁచుటలేదు. వారి శ్రద్ధాశ్రమములు దేశైశ్వర్యమునకుఁ దోడ్పడినవి. కాని, యన్నియు నున్నవ దొక్కటే లోటన్నట్లీయచ్చపుఁగోనము లెన్నియున్న నపుడపుడు నిజజన్మమును గూర్చిన పిచ్చియభిప్రాయములపై నితరకులము నెంతయుఁదీవ్రముగ బాధించుట, యందుపయోగించు నయ్యభిప్రాయములపై బుద్ధిఁబొలనిత్తురు. ఇక్కారణమున నితరులందుఁ బ్రతీకారభావము రగుల్కొని యనే

కవర్ణములఁగూర్చి యదార్థవృత్తాంతము బయల్వడెఁ. ఇందువలన నీజాతినిర్ణయము వెల్వడెఁ. ఇది ప్రామాణిక గ్రంథసామర్థ్యమునఁ గుహానాకులముల డంబములఁనుడిచివైచి, తక్కినవానికిఁదక్క దుచితస్థానముల నొసఁగుచున్నది. దీనివలన మాదేశీయులు కొందఱువఱపునఁబడి కేవలమలక్షితములైయున్న విషయముల, మఱలకెలఁకి ప్రజాదృష్టిఁబెట్టరాదని తెలివి తెచ్చుకొనగలరని మానిశ్చయము.

దిశారాము (De Saram) ని వివిధవర్ణములందలి ముదలియారులు, ముహాందిరములు, ధరింపవలసిన వస్త్రవస్తువులనిర్ణయము కూడఁగేవలన్యాయవిరుద్ధము సత్యంతావమాన కరముగానున్నది. ఈబుద్ధిలేని విభంజనమున నీదురహంకారులే సహేతుకసూత్రము ననుసరించి నట్లుకాన్పించదు. అదిచిత్తచాపల్య, కల్పనాశక్తులు గావించు సచించి తకార్యమని చూచియుఁజూడకుండనె స్పష్టమగును. ఆవిభజనప్రకారము స్వర్ణరక్షితాదుల ధరింపఁదనజాతి ముదలియారులకు మాత్రమె యధికారముగలదు. స్వర్ణమునుగని పెట్టి, స్వర్ణవస్తురచనయె పైతృవ్య వృత్తిగఁగగ్గినవైశ్యకర్మణులకు స్వర్ణాభరణముల ధరించుటకే యధికారము లేనట్లు కాన్పించుచున్నది. నిజ నీచసేవక, రజకులవలె, నెనుక గుండీలు, వెండికొండీలు, మాత్రమెధరింపవలయును. ఇట్టిసిగ్గుమాలిన సాహసమింకను దగుకఠిన ఖండనముఁబడనియుండ కుంకుటాశ్చర్యము.

ఈ హాలికరపుస్తకముఁ ప్రభుత్వోద్యోగులకుఁ బంచిపెట్టిఁప్రచురింపఁబడినదని వినియున్నాము. మాపరిశీలన దానిఁదగురీతి ఖండింప నయ్యుద్యోగులకుఁ దోడ్పడగలదని తలంచుచున్నాము.

పదినేడవ పరికరణము.

—:o:—

లంకాద్వీపమునకు ప్రథమరాజగు విజయుఁడు విశ్వబ్రాహ్మణుఁడు.

నిజ జన్మస్థానమగువైరానులోయ (Vale of Iran) నుండిన ప్రాచీనార్యులీ హాలికరవర్ణభేదముల నెఱుఁగరు. జన్మచేవారెల్ల నొక్క

తరగతివారు. కానికాలక్రమమునఁజారిత్రకమగు నిజపైతృవ్యావాస దేశత్యాగానంతరము గొన్నితరములకు మర్త్యపాపములు వారియకల్మషావక్రమానసములఁజొచ్చుటతోడనే గుణభేదమువలనంచేగాని యదివర్ణసంబధమైనదేగాని కులసంబంధమైనదిగాదు. తెలుపెరుపు పసుపు నలుపు చాయలఁబట్టి క్రమముగ బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులను మహాభాగములేర్పడె. వర్ణాకర్షణాసూత్రము విభజనా ప్రేరణకర్తయయ్యె. ఈవర్ణభేదములే పిదప వర్ణములుగాక జన్మమువిభాగ రేఖగఁగల్గిన ప్రస్తుతకాలపుఁగులములుగఁబరిభ్రమించె. మొదటిదాని యందుఁగొంత యర్థమున్నది గానిరెండవ దర్థగహీనమే కాక యనర్థము గూడ నగుచున్నది. మొదటిది శరీర సౌందర్యసంబంధమైన దగుటచే నందుఁబవిస్పష్టాధిక్యముకలదు. రెండవది కేవలభ్రాంతి, చపలచిత్త స్వప్నము. ఈభేదమిప్పటికినున్నది. అదియనేక సహస్రవర్షములనుండి యుండియున్నది.

కలియుగ 2558సం॥ వైశాఖశుద్ధపౌర్ణమినాఁడనఁగా మహానుభావుడగు బుద్ధుఁడు నిర్వాణమునొందిన దివసమునవిజయుఁడు (Wijayo) సప్తశత పరివార జనసమేతుఁడై సింహళమున నౌకదిగె. క్వేణీ (Queni) యప్పుడీద్వీపమును బాలించుచుండె. ఆమెరూపరేఖా విలాసాదులఁగూర్చిచారిత్రక వర్ణన మేమియుఁగానరావు. వర్తమాన కాలపు హెడ్డాలు, క్వేణీపాలించి, తానయందొక కరణ్మైన యక్కోల సంతతీయులే మైనయెడల మేమామె విలాసముల నంతగఁగొనియాడఁ జాలము. ఆమెదివ్య సుందరరూపిణియగు నప్సరాంగన వలె జగన్మోహిని యెంతమాత్రమునై యుండనేరదు. కాని యామెప్రస్తుత ప్రాచీన ప్రపంచమునందే యువతీశరీరము నలంకరించని యనన్య సామాన్య మహాద్భుత శరీర విశేషభూషితయైయుండె. ఏలన సామాన్య స్త్రీల యురో పరిభాగమున్నతనద్వంద్వ మాత్రాలంకృతమైయుండ నేప్రాంచీ

నాంగన కొఱెంటిమధ్య నింకొకటి యదనముగ మొలచుటచేత నీమెస్త
నత్రయాంచితయయ్యె. ఈవిపరీత వైఖరి శరీరసౌందర్య చిహ్నమో,
లేకశరీరప్రకృతి వికారమో చెప్పఁదరముగాదు. కాని జ్యోతిష్కులీమె
తనభవిష్యనాథుఁడుఁ ప్రభువునగు వానిపైదృష్టిపఱచిన క్షణమునందె
యీయధికస్తనము తచ్ఛరీరమునుండి యదృశ్యమై పోవునని చెప్పిరి.

చరిత్రమువిజయుని యాంతరంగిక సౌందర్యముఁగూర్చి యేమి
యుఁజెప్పకున్నది. ఆతఁడుదుర్మార్గుఁడై తండ్రిరాజ్యమున నుపద్రవములు
గావించుచుండుటచేత నావృద్ధరాజీతని, నతని దుష్టానుచరుల నోడ
లందెక్కించి యదృష్టమెక్కడకుఁగొట్టుకొని పోయినఁబోవుఁగాకని
హిందూమహాసముద్రమున విడచెనని మాత్రము మనకుఁ దెలియును.
వారులంకాద్వీపమును జేరుట కేవల మదృష్టవశమునసె. అపుడు పాలించు
చున్న క్వేణీ యీయజ్ఞాత పరదేశీయుల యాగమనమును గూర్చి
తెలుసుకొనెను. వారెవరో యామెయెఱుఁగదు. కాని యీరాజప్రియ
సుని జూచుటతోడనె తనకధికముగనున్న మధ్యస్తన మకస్మాత్తుగ
మాయమైపోవుటచే భావిదన కాతఁడేయి కావలెనో తెలిసికొనెను.
జ్యోతిషభావి వృత్తాంతమిట్లు ప్రత్యక్ష నిదర్శనమయ్యె. విజయుఁడు
క్వేణీహృదయ విజయుఁడయ్యె.

క్వేణీపాలించిన, లగ్గాలాయకొల్లిద్దానిని గొంతప్రతిఘటించిరి.
కానివిజయుఁడు నిజవల్లభాసహాయ్యమున వారిననుగంటు నణఁగఁద్రొ
క్కి తానీ ద్వీపమునఁ స్థిరముగఁ బాదుకొనియె. క్వేణీవలన నాతఁడుజ
వహస్తుఁడనుపుత్రుని, దిశాలయను నొకపుత్రికనుఁబడసి కొన్నాళ్ళకు
వారిఁబరిత్యజించె. పాపమా తల్లికూడ నీక్రూరకృతఘ్నుని చేతులనిట్టి
యాదరణకే పాలయ్యె.

విజయుఁడు మనువంశీయ సింహాళలాజులందుఁ బ్రథముఁడు.
అందుచేతనాతఁడు విశ్వబ్రాహ్మణుఁడే. హిందూదేశమునుండి విశ్వాత

ర్మవంశీయులగు నైదుగురు గొప్పవారాతనితోఁ గూడవచ్చిరి. వారు సిరిత్ ప్రక్రమరడల, సిరిత్ అభిషేకరడల, సిరిత్ పానాఅర శరణరడల, సిరిత్ దేవనారాయణరడల, నామాంకితులు. వారు వైశ్వకర్మణ పూర్వీకులందొకఁడగు మనువ్రుకుఁ బట్టాభిషేక మొనర్చిన విశ్వకర్మకుల దేవబ్రాహ్మణ సంతతీయులు మనుచెప్పఁబడిన యీయేవురు విశ్వదేవకులస్థులును విజయుని నాతనిబట్టాభిషిక్తుల నొనర్చుఁదనుపకార బహూకృతిగ వారికివిశ్వ దేవకులముఁబుట్టె మధురనుండి పాండవ రాజ్ఞికూడ వచ్చినగొప్పయింటిస్త్రీల నిచ్చివివాహ మొనర్చె * రాజు వారలకుఁగమపిలీయ, కిమ్మలతోట, పత్తంబున, వేవగమ, నిమ్మగళ, ఐవందమ మున్నగు గ్రామము లొసఁగియాదరించె. మధురరాజు విజయున కేయే బహుమానములంపె నో వివరింపనవసరము లేదు. కానియా పాండవరాజ్ఞి వెంటసింహళమునకుఁజన్న వారు విశ్వకర్మకులస్థులేయనిచెప్పఁజాలు. వైశ్వకర్మణులుత్తమ కులోద్భవులని స్థాపించుటకీయుక్కసంగతియేయెక్కువ.

పదునెనిమిదవ ప్రకరణము.

శాస్త్ర శిల్పకర్మలు.

సింహళమందలి శిల్పులుసాధారణముగ స్వర్ణకారు (Gold Smitho) లాచార్యులు, లేకనవందన్నోలసఁ బరఁగుదురు. ఈతుదిపదము యొక్క మూలార్థము నిర్మాణసామర్థ్యమును, నూత్న వస్తుకల్పనాశక్తి

5 * "కురునేగళనిహగయ" యను గ్రంథము, వారు హిందూదేశ మందలివిశాల మహానువరమందలి యేడువేల, యేడువందల యేడులచ్చేవీ (Latchchavi) ల రాజులకుఁ బట్టాభిషేక మొనర్చిన పండితవంశము నకుఁజెందిన వారనివర్ణించుచున్నది.

ని ధ్వనించుచున్నది. వారు పాళీభాషయందు, “సువణ్ణకార” యనియు సంస్కృతమున “స్వర్ణకార” యనియుఁ బిలువఁబడుదురు. ఈ రెంటికిని బంగరుపనిచేయు వారనియర్థము. కర్మర, కమ్మల, తరచ్ఛా, యన్న వికూడ తన్నామాంతరములే. హిందూదేశమున సంస్కృతమందువారు” “పాంచాల” నామమునఁ జెన్నారుచున్నారు. వారికి “క్రియావః” నామముగూడ కలదు, “క్రియా వహీంతిహ వైఘార పాంచాలన్ అన్వక్సీతి” (శతపథబ్రాహ్మణ) మనువారు వసించియుండిన మండలములఁ జెప్పఁబడుచున్నవి. అవేవనఁ, కురుక్షేత్ర, మత్స్య, పాంచాల, శూరసేనక, దేశములు. (మను 2 19)

అశోకచక్రవర్తి కాలమునఁ దరచ్ఛాకులస్థితియెట్లుండెను ? అశోకపుత్త్రియగు సంఘమిత్త్ర బుద్ధగయ నుండి సింహళమున కశ్వత్థ (Botrua) శాఖనుగొని పోయినప్పుడు పదునెనమండ్రు దేవతాకులస్థులు, నెనమండ్రు బ్రాహ్మణులు, గలంబీ లెనమండ్రు, గోపకులెనమండ్రుఁ, దరచ్ఛాకులస్థు లెనమండ్రుఁ, కళింగకులు, లెనమండ్రు, నాయమవెంటఁ జనిరి. ఈ యెనమండ్రు తరచ్ఛాపండితులెవరనః—1 సిరిత్ తరల్నారడల, 2 సిగిత్ పోకతరల్నారడల, 3 సిరిత్ వీసరడల, 4 సిరిత్ నారాయణరడల, 5 సిరిత్ ఉభయరడల, 6 మహానెకెత్ రడల 7 విద్యాచక్రవర్తిరడల, 8 సిరిత్ విక్రమరడల, యనువారు. ఈ తరచ్ఛాపండితులెల్ల మన్వాదిభ్రాతృల సంతతీయులై గొప్పకుటుంబముల వారనితన్నామముల వలనను తెలియును. *

మతమును జక్రవర్తి స్వదేశీయులనేకు లొల్లక కిన్కతోఁ జూచుచున్నను, నవలంబించిన మతమును, వ్యాపింపజేయుట, మహారాజు నానందభరితు నొనర్చుట, యను కార్యద్వంద్వ నిర్వాహణమునకై భూభాగస్థవృక్షములందెల్ల సతిపూజిత మగుదాని శాఖనుగొనిపోవ ప

 * “కురుశేగళ విష్టరయను గ్రంథమునఁ జూడుడు.

విచిత్రకార్యభారమును వహించిన పూతచరిత్రయగు నిజపుత్రికారత్నము వెంటనకొనుచు, పంపిన యీపండితులనామము లానగూర్చుసాక్ష్యమట్లుండఁ దరచ్చా కులము స్వాభావికముగనే పరమోత్కృష్టవర్ణము. తరహా లనునది తరచ్ఛ పదభవము. శాఠవాణీపనియిట్లు నుడువుచున్నది:—"కళింగునగరమునను న్న జాతులన్నిటిలోఁ గళింగుకులముత్తమమైనది. తరచ్చావర్ణము గూడ కళింగుకులమువలె యుత్కృష్టమైనదియై, దానివలెనే గౌరవింపఁబడు పరిధాన, విశ్వసనీయ వర్ణముగనున్నది." ఇది పృథక్సాహిత్యాధార యుతమగు నిష్పాక్షిక శాస్త్రీయముదీనికి నిర్వురు సింహాళీయ గ్రంథపరిశోధకులచేఁ బరిష్కృతమగు 'కుశజాతక' మందలి 171, 175. పద్యములలోని తరహాల్వశబ్దమునకువ్రాయఁబడిన వ్యాఖ్యానమునకును గలవ్యత్యాసమును విచారించి చూడుఁడు. మతవైషమ్యప్రజ్వలితమగు మానవద్వేషమెంత దుర్వారముగఁ గలదో తత్క్షణమె విశదమగును. ఈయిర్వురు పరిశోధకులలో నొకఁడు బాహ్య వర్చస్సెంతయో కల్గి సక్లాకింతడంబమును, గొంతపాండిత్యమును గల్గినమొదలియారుఁడు. తరహాల్వశబ్దార్థమిచ్చుట కాతఁడేర్చుకొన్న పదస్వరూప ముద్దేశపూర్వకముగ నవమానింప వలెననియే గావించినమహాదోషము నాతనిపైనది మోపి తీరువంత సుజ్ఞానతిరస్కారకముగను, నాగరికాభిమాని కత్యంతగర్హ్యముగ నుండి, యాతనిపై డంబంతయుఁ గృత్రిమమగు పైపైపూతమెఱుంగు మాత్రమే యనియు దానికిఁదగినమనఃపరిశుభ్రిత నుత్తియులోకమునకు వెల్లడించును.

బదల్వశబ్దము పాళీభాషాభవమై మొదటఁగోశాధ్యక్షుఁడను నర్థముగల్గియుండెను. పూర్వముకోశాధిపతులెల్ల వైశ్వకర్మణులే యైయుండుటచేఁ దచ్ఛబ్దార్థముభావప్రతిబింబనహావాసమువలననొకస్థానమునుండి వేఱొకస్థానమునకు మార్చఁబడి యీశబ్దము జాతినామముగనుపయోగింపఁబడుచువచ్చె. కానియిది యితరభాషలందనేక శబ్దములవలె, నాం

గ్లమున ‘‘నేవ్’’ ‘‘విలన్’’ మొదలగు వానివలెను, దనగౌరవయుక్తమ
గు మూలార్థమును గోల్పోయియిపుడు దూష్యార్థసమన్వితము గావిం
పఁబడినది. ‘‘హాందురువా’’ ‘‘కెవ్రులా’’ ‘‘హాలియా’’ యనుశబ్దరూప
ములు వానిచే గుర్తింపఁబడు నాయాజాతుల కత్యంతనింద్యము లైన
ట్లు బదల్, తరహాల్ శబ్దములు ‘‘బదలా’’ ‘‘తరహాలువా’’ రూపము
లందు వానిచేగుర్తింపఁబడు జాతిని దూషించుటకు మాత్రమే యుప
యోగింపఁబడు చున్నవి. విశ్వకర్మకులమునకుఁ గల్గినన్ని నామాంతర
ములుగల్గిన జాతిభూతము నందెచ్చటను లేదు. అవి విశ్వబ్రాహ్మణ,
దేవబ్రాహ్మణ, దేవకమ్మల, కంసాల, పాంచాల, శిల్పి, జగద్గురు,
కమ్మల, తరహాల్ , స్వర్ణకార, రాంకరు, నవందనోళ్ల మొదలగునవి.
వీరివృత్తి జాతులఁదెల్పు నిరపాయ కరమైన యుక్తిసాధు శబ్దములనేక
ములుండఁ బై కేమియు నెఱుగని యమాయకుని వలెఁగాన్పించు నీము
దలియారుఁడు నిజకావ్యార్థము నింద్యస్వరూపమును గ్రహించితత్కుల
మున కనవసర బాధకల్గించుట కాతనినేమి యావేశించెనో తెలియదు.
ఈతరహాల్ పదమును 179 వ పద్యమునఁగూడపట్టియర్థమున నేయాతఁ
డుపయోగించి యుండుటచేత నదిక్షమింపఁ దగిన పొరబాటై యుండ,
నేరదు. కవిస్వర్ణకారుఁడను సామాన్యార్థమునే గాని యవినీతిపరుఁడను
నర్థము నుద్దేశించి యుండక పోవుటచే సందర్భమును బట్టియీనింద్యరూ
ప మవసరమై యుండలేదు. నిజముగ కవియతిగౌరవ నీయుఁడగు స్వర్ణ
కారుఁడనియే యుద్దేశించె. బదల్, తరహాల్ పదములు హాందురు,
కెవ్రుల్, హాలీ, పదములవలె నెంతయు సాధువులు కాని ‘‘ఆ’’ యను
చ్చు నంతమునఁజేర్చుటచే వారియర్థమసహ్య మగుచున్నది. ఆయ
చ్చును జేర్చుటవలన గల్గునర్థభేదమును ముదలియారుఁడెఱిఁగి యుండి
యు నితరకులము కంటె హెచ్చైన విశ్వకర్మవంశమునజన్మించియుండు
టొక్కటే తమతప్పుగఁగల్గిన జాతివారలయెడ, రేఁపఁబడకె యకారణ
నముగ నెంతయు బుద్ధిపూర్వక దూషణ మొనరించియుండె. కావుననీ

మొదలియారుఁడు గావించిన యీజాతిదూషణ మకారణముగనె గా
వింపఁబడియుండిన యెడల, సారులఘోర వేదనఁజూచి యానందమొం
దు నాత్మయొక్క సహజదుష్టత్వము తత్స్వభావకారణమైయుండవలె.
ద్వితీయగ్రంథ పరికాశకుని గూర్చియేమియుఁ జెప్పము. నిష్పాక్షిక
త్వము న్యాయవర్తనమునను త్రాసులందుఁ దూఁచినప్పుడు మొదలి
యారుఁడే తీసిపోయినప్పుడు రెండవవానిఁగూర్చి చెప్పనేల ? ఇరువురు
ను సమానదోషులే. వారొకింత తాత్త్వికమనుష్యులైన నభేద్యములు
గావనియు, స్వైరసంబరుల మగతాత్మ నుష్టిపోషవులనుండి విముక్తము
లుగావనియుఁ గొంచెము చింతించుకొనియుండిన యెడల వివేకవంతుల
లై వేఱొకజాతిని దూషించు నవివేకాభ్యాసమునుండి విరమించియుం
దురు. మర్యాదగలవారుగఁ గాన్పించు మనుష్యులేయిట్టి యమర్యాదా
దురభి రుచులచేఁ గలుషితులగుటాశ్చర్యము !!

నిజవృత్తియే యుత్తమమైనదను దుర్భ్రాంతిచే గోపికులస్థులకు
మొనమొన్నటి వఱకును వైశ్వకర్మ్యుల వ్యాపారమును నీచముగఁజూ
చుటొక్కింత యాచారమైయుండె. సుత్తెను బట్టుటే యొకగొప్పయవ
మాన, మాకుజాతిని ముట్టుటయు సంతకుఁదీసిపోని యపకీర్తియె. ఇట్లు
దూషింపఁబడిన వృత్తినిగూర్చి మహానీయుఁడగు బుద్ధుఁడిట్లు వచించు
చున్నాఁడు.

"బాహుసచ్చంచసిప్పంచ
వినయంచ సుశిక్షితో (Susikkhito)
సుభాషితంచ యావాచా
ఏతాన్ మంగళ ముత్తమమ్."

"కార్మికపరిజ్ఞానము, వినయసత్ప్రవర్తనా నియమవివేకము,
విభ్రాంతికర నాగరిక సంభాషణము. గల్గియుండుట మహోన్నత ప్రసాద
తుల్యములు"

గోపికలాభివృద్ధియు, నాచార్యపతనము, నందువలన సింహళమునఁగల్గిన కళాక్షీణత్వమునుఁ దుదకుఁ దద్దేశ నాశకములై పరిణమించిన మహోపద్రవములయ్యె.

వైశ్వకర్మణుల స్వచ్ఛమగు నుత్తమవ్యాపారమునకును రైతు జాలరుల వృత్తులకును పోలికయు లేదు. కృషీవలునివృత్తిని చన్వభావమైనదని మనువు నిందించె. జాలరివృత్తిని ఖండింప దానిపేరు చెప్పిననేచాలు. కానిపాత్రిక వైరస్యము వలనఁబుట్టిన సమ్మేళనాకుత్సితములబలమున నిష్ప్రమన్వర్ణ రజిత వస్తురచన యగౌరవమైనదై బురదలోఁ బొరలాడుచు నేలదున్నుకొనుటయు, సంద్రములందె గంబడికలను బుట్టను దాల్చి చేపలఁబట్టుటయు గౌరవనీయవ్యాపారములయ్యె. ఖండనతనమోహమునను గలదానిని ఖండింపఁదర్కమేటికి ?

పదితొమ్మిదవ ప్రకరణము.

శాక్యముని చందుని యింటికేతెంచుట.

పూర్వము విశ్వకర్మకులోత్పన్నులెల్ల ప్రసిద్ధపురుషులవలనను సమధిక గౌరవముఁబడయుచుండిరి. బుద్ధుని జీవితకాలమునఁ బావానగరమునఁ జందుఁడను విఖ్యాత విశ్వబ్రాహ్మణుఁడొకఁడుండెను. అతఁడు ధనమునసపరకు బేరుఁడే. ప్రథమమున నాతఁడు శైవుఁడు. కానిశాక్యముని బోధనామృతముఁగ్రోలి బౌద్ధమతమునవలంబించె. ఈశాక్యరాజపుత్త్రుఁడు చందునెట్లుసంబోధించెను? తక్కువజాతివారలను సంబోధించు రీతిగనా? నిమ్నజాతీయులతో భాషించుగతినా? పరమపావనుఁడగు నీమునీంద్రుఁడు చందుని "ఆయుష్మత్" అనిసంబోధించె. ఈశబ్దము పూర్వ

ము నిప్పుడునుగూడ జాతిస్థానముచే ఘనులగువారలకు మాత్రమె యుపయోగింపఁబడినది; యుపయోగింపఁబడుచున్నది.

చందుఁడు బుద్ధుని నాతనిశిష్యులం దేనూర్వురిని నిజభవనమునఁ బ్రాతఃకాల భోజనమున కాహ్వానించె. విందు బంగారు పళ్ళెరముల సేవింపఁబడ నందొకదాని నతిథులందొకఁ డపహరించె. బుద్ధునికై ప్రత్యేకముగ సిద్ధపఱుపఁబడిన యొకపళ్ళెము సూకరాశనసమన్వితము. అతఁ డద్దాని నారగింపఁ దీవ్రగ్రాహిణిరోగ మంకురించితుఁడను మృత్యువప్రద మయ్యె. సూకరమన నేమియో బాలతర్కముదయించె. బాలకిరిమాంస మని సాధారణముగఁ దలఁపఁబడుచున్నది. బుద్ధుఁడు పందిమాంసము దినుటచే మృతినొందెనను పరిహాసాస్పదాభిప్రాయము క్రైస్తవసంఘమా మహనీయునెడ నగతాళిమాటల గుప్పించుట కెడమిచ్చె. కాని యనేక కారణములచే మేమీజనాభిప్రాయము సరియైనదిగ నంగీకరింపఁ జాలము. చందుఁడు మొట్టమొదట బ్రాహ్మణుఁడు. కావునఁ బందియుఁ బందిచియ్యయు నాతనికసహ్యములు. ఆతనికిఁ దత్స్పర్శ మాత్రమైనను బ్రాయశ్చిత్తము గావించుకొనవలసినంతటి యశౌచము. ఈసంయమి బోధనాచాతుర్యమునఁ జందుఁడు బౌద్ధమతావలంబియయ్యె. తన్మతప్రథమసిద్ధాంతము సర్వవిధహింసానిషేధకము (అహింసాపరమోధర్మః) ప్రత్యేకమొకనికై చంపఁబడిన జంతువుయొక్కమాంసము నారగించుట యదియెవరికై యుద్దేశింపఁబడెనా భోక్త తద్ధర్మాతిక్రమణపాతక పరివృతుఁడగును. చందుఁడు నూత్నముగ నన్యమత స్వీకరణమొనర్చు వాఁడు గాన నట్టియెడఁ దన్మత సిద్ధాంతములఁ బాటించుట యం దెంతయుఁ గచ్చితముగ నుండునని యుఁ గిటినిఁ జంపి యుండఁజాలఁడనియు నట్టి పలలము నసహ్యముగను నిషిద్ధముగను జూచు బుద్ధునికద్దాని నర్పించి యుండఁజాలఁడనియు మనమిపుడు నిస్సంశయముగ నమ్మవచ్చును. ఇఁకసూకరమన నేమి? అదిచాల రుచిగలపదార్థముగ నెంచఁబడు దుం

డలోలు"(Indalolu) అను నొకవిధమగు పుట్టగొడుగు సంబంధమైనది.
మేమీయభిప్రాయమునె యంగీకరింతుము.

ఇరువదవ ప్రకరణము.

చంద్రుఁడు సూర్యవంశీయ వైశ్యకర్మకుఁడు.

పండితరిజ్ డేవిడ్స్ (Professor Rhys davods) యూరపియను బౌద్ధమతవిద్వాంసులందు సుప్రసిద్ధులలో నొకఁడు. తన్మతమును గూర్చియు, యశోవంతుఁడగు తద్ధ్యాపకునిగూర్చియు, నాతఁడువ్రాసిన గ్రంథము శ్లాఘాలంఘనము. అందుద్గ్రాహ్యమగు తద్గంభీర వేదాంతమందలి ప్రధానసూత్రములు విపులముగ, విస్పష్టముగ వివరింపఁబడియున్నవి. గౌతమ మహామునుగూర్చి సరియగుజ్ఞానము సంపాదింపగోరువారీ పండితరిజ్ డేవిడ్స్ గారిబౌద్ధమతమును దాటి వేఱొకచోటు వెదకనవసరములేదు. కానియిట్టి ప్రసిద్ధవిద్వాంసుఁడు తద్గ్రంథమునఁదన విషయమునకెంతయు ననవసరమై, తనగ్రంథోత్కృష్టతకుఁగొఱత కాకుండనె విసర్జింపవీలై, గురదృష్టవశమున హిందూసింహళదేశ ప్రజలయందధమ ముకపటమువారి మనములనైన బాధించినట్టి విషయముచే నొకపుటను గళంకపఱచియుండుటెంతయు విచారకరము. అనగా జంద్రుని కులమునుగూర్చి యాతఁడుచెప్పిన విషయమని మాయభిప్రాయము. ఈపండితుఁడు తనగ్రంథమున 80 పుటలోనిట్లు వచించుచున్నాఁడు:—"ఆతఁడు (బుద్ధుఁడు) పావాచేరఁగనే తత్పురవాసియగు చందుఁడను నొకస్వర్ణకారుఁడందుచే దక్కుజాతియాతఁడాతని కాతిథ్యమిచ్చె." ఈపండితుని మాటలందలి యభిప్రాయమును గ్రహింపఁగష్టముగాదు. ఏకులమునఁజెందు భాగ్యమాచందునికబ్బె. నా స్వర్ణకారవర్ణము తక్కువజాతియని యాతనియభిప్రాయము. పండితరిజ్ డేవిడ్స్ నిశ్చయముగ మహావిద్వాంసుఁడే. కానికులముఁగూర్చిన పాండిత్య

మాతని కంతగఁ దెలియునని మేమునమ్మెదము. ఆతఁడు చంద్రుని వంశము తక్కువదను నాధారములేని నట్టియూహ కెడమిచ్చుట మాయుద్దేశమునకుఁ బ్రబలసాక్ష్యము.

కుహానా పండితులఁగనుఁగొను వైశ్వకర్మణుని జాతివిషయము కకు మంచిపరీక్ష. స్వర్ణకారునికులము తన స్వజాతియన్న యాతనికిజాతి విషయముగాని, యేజాతివిషయముగాని, కొంచెముగాని, యసలేగాని, తెలియదనుటకిదే సరియైనచిహ్నము. చంద్రునికులమువారలకు హానికరముగనుండిన యీపండితుని యభిప్రాయమీరీతి యేకారణమువలననో కల్గియుండును.

రిజ్ డేవిడ్సుగారే యేయాధారమునుండి చంద్రునికులవిషయమగు జ్ఞానమునంపాదించిరో తెలిసికొనఁగష్టముగాను. ఈపండితుఁడు యౌవనమునసింహాళమందొక మండలాధిపు (Civil Servant) డై యుండెను. ఆపదము వినుచుప్పుడాతనికి వైశ్వకర్మణ జన్మశత్రువునగు గోవిగమా (Goigama) కులమందలి లౌకికపురోహితులతోఁ జాల సంబధముండెడిది. కావుననీపండితునికిఁ జంద్రుని కులమట్టిదిగ,దట్టుట కాతఁడు సింహాళమందార్జించిన యనుభవముయొక్క ఫలమేయనినిరాటంకముగ నమ్మవచ్చును.

మానవ జీవితపుఁదొలిభాగమున నేర్పడినపట్టువల తోడి భావముల పైశాచికశక్తి ననేకపర్యాయములు గాంచియుంటిమి. అవిసాధారణముగ శాశ్వతత్వోన్ముఖములై యుండును. మూర్ఖపుబట్టుదలయె తద్గుణవిశేషము. దృఢసంకల్పులగు ధైర్యవంతులుమాత్రమె యీ ప్రథమభావములకు బానిసలుగాకుండఁదప్పించుకొనఁగల్గుదురు.

చాలచదువుకొన్న యీపండితుఁడు తనయమూల్యకాల మందొక్కింతభాగమును-జాతులఁగూర్చి చదువవినియోగించియుండిన యెడలఁదాఁదక్కువజాతి యాతఁడుగఁ బరిగణించిన పాహాపురచందుఁడను,

దాను నిస్సంశయముగ నెక్కుడుజాతి యాతఁడుగగణించుచుండాతిధియ గుబుద్ధుఁడు, నాకాలమునజందుఁడంత సుప్రసిద్ధుఁడై జనించిన విశ్వక ర్మకులముయొక్క యాదిపురుషుఁడగు విశ్వకర్మయును నొక్కమూల మునుండి సంభవించిరని తప్పకకన్గొనియుండును.

ప్రాచీనార్యుఁడును, ధర్మశాస్త్రకారకుఁడగు వైవస్వతమనువు నుండి సూర్య (Soorayya) చోళ, చాళుక్య వంశములు మూఁడుద్భ వించె. ఈమూఁడువంశములందును సూర్యవంశము ఘనతమమైనది. శాక్యమునియగు గౌతముఁడీ వంశమునజన్మించె. కాని వైవస్వతమను వెవ్వరు? అతఁడువిశ్వకర్మ జ్యేష్ఠపుత్రుఁడు. ఈతఁడెయనంతరము మ హాసమ్మతరాజయ్యె. అతఁడుచందునివలెనే వంశముచేతను గులముచేత నుశిల్పి. సూర్యవంశము తజ్జన్మాధికారము. ఇట్టికులమువారిపై నాతఁ డుప్రకటించిన యవమానకరోద్దేశము వారికమిత బాధాకరముగదా! చందకులము (విశ్వబ్రాహ్మణ) నుగూర్చి తెల్పుపురాతన గ్రంధసము దాయ దంతకథా పరిచయమొక్కించుక గల్గినయెవ్వఁడేనియీపాపాపట్ట ణ కోటీశ్వరునికులము భూగోళముననున్న జాతులన్నిటికంటె నుత్కృష్ట మైన పరిశోభబ్రాహ్మణ వర్ణమని తెలిసికొనగల్గును. ఈయదార్థవృ త్తాంతమును మాదేశీయులందు వ్యాపింపజేయుటచే నీజాతియెడ నితర కులముల్లు చూపుశాత్రవభావము నీర్ష్యయు సణాఁగిజాత్యైశ్వర్యాభి వృద్ధులకు ముఖ్యమగునఖ్యభావము వారియందంకురించునని మావి శ్వాసము.

పండిత రిజ్ డేవిడ్సుగారు బుద్ధిపూర్వకముగనె యీతిరస్కరణ గావించిరని మేముతలఁపము. అదియచింతితముగ జారినమాట, యమా యికముగనె గుభాలుమన్న యాశ్చర్యవాక్కు; ఆలోచింపక మాటలవ రుసఁబడిన దగుటచేక్షంతవ్యము.

ఇరువది యొకటవ ప్రకరణము.

కాష్ఠవాహనరాజును హిందూభిషగ్రాజగు ధన్వంతరియు వైశ్వకర్మణులు.

హిందూదేశ వెల్లాలాలా దేశ విశ్వబ్రాహ్మణుల పారంపరిక ప్రతి పంధులైనట్లు సింహళగోవీలలో నొకభాగమగు గోవిగమాలీదేశ వైశ్వకర్మణుల సహజశత్రువులు. హిందూదేశవెల్లాలాలు వైశ్వకర్మణుల సాంఘికౌన్నత్యమును న్యూనపఱుపఁజాల ప్రయత్నించిరి. సింహళ గోవీలుకూడ నిట్టిహానికర ప్రయత్నములందుఁ దత్సమానముగనె ప్రవర్తించిరి. ఈరెండుజాతులకుఁగల వైరము దీర్ఘకాలమునుండి వేళ్ళుపాతియుండెను. వారిశత్రుత్వము వృద్ధిగతమై మొదతెగని పట్టువలలతోఁ బ్రబలుచుండెను. ఈస్వభావమీరెండువర్ణములందు మాత్రమెగనఁబడు విశేషముగాదు. అదియీద్వీపమందలి యితరజాతులనేకములఁగల సామాన్య సఖ్యభావమే. ఇదిప్రేమ పాశమును ద్రెంచి, సాంఘికైకమత్యమును, దేశాభివృద్ధికి ముఖ్యమగు సమైక్యకమత్యమును, ధ్వంసమొనర్చు జాతినియమము వలననెకల్గిన దనుటస్పష్టము. సింహళప్రజలందు సోదరభావమును రూపుమాపిన యీప్రత్యక్షోపద్రవమునకు, విద్య, విద్యయే దివ్యౌషధము.

ప్రాచీనప్రపంచమున ఘనతగాంచిన విశ్వకర్మణుఁడు చంద్రుఁ డొక్కఁడేకాఁడు. చంద్రునికంటెను గొప్పపదవినలంకరించిన యాతఁడింకొకఁడుగలఁడు. అతఁడుకాష్ఠవాహనరాజు. అతఁడేబోధిరాజ (Bodhiraja) నృపుని రాజధానియగు కోకనదపట్టణమును నిర్మించిన శిల్పాచార్యుఁడు. అనంతర మీరాజుక్రూరుఁడై యీదారుకారునిఁదత్పట్టణము నుండివెడలఁగొట్టె, నాతఁడు హిమాలయములకరిగి "కాష్ఠవాహన నామమున నచటరాజ్యమేలె. (ధర్మపదార్థకథ, (Prehissorie Ceylon in National Review)

దిగంతవిశ్రాంత యశోవంతుఁడగు నింకొక మహనీయుఁడుగలడు. ఆతఁడు విక్రమభూపాలుని మంత్రులందు, బ్రిప్రధానుఁడు. హిందూవైద్యచక్రవర్తియగు ధన్వంతరియని మాయుద్దేశము. ఆతఁడుత్వష్టశిష్యుఁడగు ధన్వగణసంజాతుఁడు. * హిందూదేశ తమిళులెగతాళికిఁ దత్తరను నీత్వష్ట పారసీకు (Persians) జరతష్ట్రుఁడు లేక జొరోష్ట్రరుఁడే కాని యన్యుఁడుగాఁడు. సౌధన్వ, ఋభు, (Ribhawa) గణములనుండి సింధు, కేరళ, కర్నాట, పాలికాదేశములందు నివసించియుండిరి. కావున మునువివరించిన సంగతులఁబట్టి జండవేస్టా గ్రంథకర్తయుఁ బారసీకర్షియునగు జొరోష్ట్రరుఁడు విశ్వకర్మజాతి మూలపురుషులగు నైదువురిలో నొక్కఁడని యిపుడుగ్రహించవచ్చును.

---

7 * హిందూదేశపుఁదమిళు లపహాస్యమునకుఁ దత్తరని పిలుచుత్వష్టయ లేక త్వష్ట్రియను నాతఁడాచార్యబ్రాహ్మణుఁడు. ఈతని దేజరత్వష్ట్రి, ఈనామమె యనంతరము, పారసీకుల జండవేస్టాగ్రంథకర్తయగు జరత్వష్ట్రియను నపభ్రంశముగా మారినది. అతనికుమారుఁడు దేవతాపురోహితుఁడగు విశ్వరూపుఁడు. ఆతఁడు [త్వష్ట్రి] నాతని శిష్యులగుఋభులు మాత్రమే దేవతలతోఁ బాటు సోమపానమొనర్పనధికారముగల్గియుండిరి. ఇంద్రుఁడువిశ్వరూపునవమానించెను. దేవతలద్దానికి శిక్షగనింద్రునికి సోమపానమొనర్పనధికారమును నూడఁబెఱికివేసిరి. అనంతర మాతఁడు కడుదీనముగ విశ్వరూపుని క్షమాపణము గోరుకొని మఱలనయ్యధికారమును సంపాదించుకొనెను. కాని యింద్రుఁడధిదేవతగఁగల్గిన క్షత్రియులకయ్యధికారము శాశ్వతముగఁబోయెను.

ఒకానొకప్పు "దరియానా" యందలి యార్యులందొకయంతఃకలహ ముదయించెను. వారియందు మజయస్నియనుబ పూర్వాచారపరాయణులు. జరత్రిష్టుఁడు, లేక త్వష్ట్రి వారినాయకుఁడక్రమక్రముగ నాతని "కనురమజ్ద" యని పేరిడిరి" అనురయన, దేవత, మేధిష్టయన నత్యధికధీమంతుఁడగుటచే దాని ["అనురమజ్దకి దేవతా ప్రభువనియర్థము. ఈత్వష్ట లేకత్వష్ట్రి, లేక జరత్రిష్ట్రి, వైశ్వకరణ పూర్వికులందొకఁడై యున్నాఁడు.

పూర్వపుటలందు వైశ్వకర్మణులె బ్రాహ్మణులని మాపించియుంటిమి. జాతకకథలోని యీక్రిందియుదాహరణ మీవిషయము నింకను దృఢపఱచుచున్నది:—

బ్రహ్మదత్తనృపుని పాలనమునఁ బట్టణమునకు వెలుపల దారుకారుల గ్రామమొకటియుండెను. ఆగ్రామస్థుఁడగు దారుకారబ్రాహ్మణుఁడొకడు శకటములుచేసి జీవనముఁ గడపుచుండెను. దారుకారుబ్రాహ్మణుఁడన దారుకారవృత్తి నవలంబించిన బ్రాహ్మణుఁడని యర్థముగాదు. సందర్భమునుబట్టి యట్టియర్థ మనువుగాదు. దారుకర్మ పారంపరికవృత్తిగఁగల్గిన బ్రాహ్మణుఁడని తదర్థము. నాగసేనుఁడను బౌద్ధగురువునకును మీనాండరుఁడను గ్రీకురాజునకును జరిగినవివాదమున నిట్టివిషయమే పేర్కొనఁబడినది. అంకోన వృక్ష (Kon- Tree) చ్ఛేదన మొనర్పనెంచిన భారద్వాజుఁడు దారుకారబ్రాహ్మణుఁడు(Carpentr Brahmin) గ వర్ణింపఁబడియున్నాఁడు—

ఇరువది రెండవ ప్రకరణము.

పట్టాభిషేకము వైశ్వకర్మణుల ప్రత్యేకాధికారము.

పవిత్రాశ్వత్థ వృక్షశాఖను సింహళమునకుఁగొనిపోవు రాజకుమారిసంఘమిత్త వెంటఁజన్న యెనమండ్రు వైశ్వకర్మణ రథలాలను దేవనంపియతీశ (Davanampiyatissa) నృపుఁడసామాన్యగౌరవమున నాదరించె. శ్రీసంగవ (Srisangava) రాజునకుఁబట్టాభిషేక మొనర్చిన పండితవిశ్వకుల శేఖరుఁడా రథలాలందొకని సంతతియుఁను. సంకర వివాహములచే సంతానాభివృద్ధిగాంచ నొల్లకుండుటయే విశ్వకుటుంబముల ప్రత్యేకస్వభావము. వారుసింహళ ప్రజల నితరులతో మిశ్రముగా నిరాకరించు ప్రత్యేక భాగముగనుండిరి. ఈసాంఘిక విశేషము సింహళమందలి వైశ్వకర్మణ ఘనకుటుంబము లందెంతయుఁ గాన్పించును.

మహాలుప్రక్రమ బాహురాజు పట్టాభిషిక్తుఁడు గాఁదలంచున ప్పటికా మొనమండ్రితరచ్చా రడలాల వంశములు నించుమించుగ నశించి తద్వంశక్రమమునఁగడపటిదగు సప్తవర్షప్రాయముగల యొక బాలికమాత్రము మిగిలియుండెను. రాజామెను దననగరున నెపెంచి, తుదకువివాహమాడి, యామెవలన నహోపండితుఁ (Abo, pandeta) డను నొకపుత్రునింబడసె. ఈతఁడేపిదప, రాజగు తనతండ్రిమస్తకమున మకుటముంచె. తఱువాత చరిత్రమునందీతఁడు పండితనీలముఁ (Pandit–Nilam)డనఁబరఁగె.

సింహళదేశ పండితరాజగు ఘనతగాంచిన ప్రక్రమబాహుఁడు పండితరాజశేఖరునిచేఁ బట్టాభిషిక్తుఁడయ్యె. ఈతఁడు పైఁబేర్కొనఁబడిన పండితనీలముని వంశమునజనించె. ఆతఁడుగావించిన యుపకారముల యెడలఁగృతజ్ఞుఁడై రాజాతని కెన్మిది గ్రామములిచ్చి బహూకరించె. పండితప్రక్రమ బాహుఁడు తనుబట్టాభిషిక్తుఁ గావించిన యాచార్యునకుఁదన పేరిటఁబ్రక్రమాచారి యనునామమొసఁగె. పెరదేనియలోఁ బాలించిన విక్రమబాహురాజు కొత్తాయందలి నల్వురు వైశ్వకర్మణ పండితులచేఁబట్టాభిషిక్తుఁడయ్యె. పట్టాభిషేకానంతరమా భూపాలుఁడువారొక్కొక్కరి కొక్కొక్కగ్రామమును మాన్యముగ నిచ్చె.

ఇరువదిమూఁడవ ప్రకరణము.

దంతశేషపలాయనము.

సింహళమహాయోధరాజగు ప్రథమరాజసింహుఁడు సీతవాకపురమునుఁ బాలించెను. ఆతనిమహాసాహసకార్యములురాజభక్తిగ

లవ్రితి సైంహాళీయుని హృదయమును గర్వముచే నుప్పొంగఁజేయును. ఆతఁడు శైవమతము నవలంబించుచు, యాతఁడు బౌద్ధభిక్షువులపై దాడి వెడలుచిహ్నము. వారిని బాగిలపుంగూర్రిగత్వముతో నెచ్చటదొరికి ననచ్చట వేటాడి మంటపాలుగావించె. పరమసాధు వగుసోమధీరుఁడాతని క్రూరకోపానలాహుతులగు వారిలోఁ బ్రథముఁడు. ఈసాధుని హాననమునకై దేవతలాగ్రహ మొందిదేశమును క్షామబాధితఁగావించిరని చరిత్రకారులు తెల్పుచున్నారు. దంతశేషము కూడ నపహ్యముచెంది తనబాగరుచోటువాసి కండియందలి ముల్గంపోలాలో నొకపుష్పము (Sapu-Fl ower)నందుడాఁగె. రాజభటులు పూజితమగు నీవస్తువుదాని చుట్టును బ్రసరించిన ప్రభామండలముతో రాజిల్లుచున్న విషయము నురాజున కెఱింగించిరి. రాజును దదాస్థానికులును మస్తిష్కపర్యంత మావ్యంద్య వస్తువునావర్ణ వాసనుమునుండి దిగిరమ్మని ప్రార్థించిరి ; గాని తద్యత్నములన్నియు విఫలములయ్యె. పిదపవారు జోతిష్కులతో నాలోచించిరి. విజయునితో సింహళమునకే తెంచిన యేనురువిశ్వదేవకుల పండితుల సంతతీయులుగాని యశ్వత్థశాఖఁ దెచ్చురాజకుమారి సంఘమిత్త్రతో వచ్చిన యెనమండ్రు తరచాప్యరడ లాలసంతతీయులు గాని యున్నవందలి యాతఁడు మాత్రమే యీదంతశేషమును గదల్పఁగలఁడని యాదైవజ్ఞులు చెప్పిరి. అట్టివారున్న రమ్మనిచాటించిరి. పైవారిలో రెండవతరగతి వారిసంతతీయుఁడనని ప్రక్రమబాహుపండితుఁడు ముందునకువచ్చె. ఆతఁడు మేల్మిబంగరు తమ్మిపూవొకటి నిర్మించియుత్సవమున నూరేగి యాపవిత్రవస్తువున్న చోటికేగి "తానాప్రసిద్ధవంశసంభవుఁడే యైననాదంత మాపుత్త్రడిపూవునదిగుగాకని" "సత్యక్రియ"నాచరించె. ఆపండితుఁడీమాటలనియు పలుకుచుండఁగనె యాపవిత్రవస్తు శేషమాపైడి పూవునందవతరించె. రాజాపవిత్రవస్తువునుద దాత్రియమున నుంచి యాపండితుని దనరాజశకటముననె తనచెంతఁ గూర్చుండఁబెట్టుకొని సచివులంగూడి మహోత్సవమున నామూఁగిగవనుఁజనియుటనాదం

త శేషమునుంచె. అనంతరమూరాజాపండితుని వననగరికిఁదోడ్కొని పో యియుత్కృష్టవంశజుని బూజింపఁదగు మర్యాదతో నాతని నాదరించె. ఆదినము నుండియు నాతఁడు మహాగమ పండిత సీలముఁడనఁబరఁగె. (విజయనీతి.)

ఇరువదినాల్గవ ప్రకరణము.

విశ్వకర్మకులమహోత్కృష్టవర్ణనము.

ఆంగ్లరాజశాసన పుస్తకమునందగుమహిమను విగ్ర హమునువై శ్వకర్మణులు మాత్రమేనహించుట కుర్తింగవిచ్చె. ఇదియూ రాజు వారికొసంగిన ప్రత్యేకగౌరవ చిహ్నము. మహావనగరమున నూ యోగింపఁబడిన పదము “నగరవార్థ” అయ్యెను విశ్వకర్మకులు నాగరాం తరము. ఈ వ్యాఖ్యానపులగు కొందఱు మూర్ఖభాషాంతరీకరణకారులు తర చ్ఛాయన్నది పుస్తకాన దోషమనియు సిద్ధాంతపరిమైన పదమునకు ప్ర చ్ఛాయనియు లోకమును భ్రమింపఁజేయుచున్నారు. ఈసిద్ధాంతాటు వాప్రతప్రతులలో నీపదము సంభవించిన పర్యాయముల సంఖ్యను బ ట్టికావింపఁబడియుండలేదు. కానియాంతరచ్ఛాయనమే లప్రయోగింపఁబ డినదో తెలిసికొనవలెనని యాభాషాంతరీకరణ కారునియశక్తతయే యద్ధానికికారణము. అవిగ్రహమును దరచ్ఛాయమాత్రమే తీసికొనివా భ్యనేల? ఇతరులేల చేయగాదని పండితుండనుగును. బుద్ధిమంతుండగు నీభాషాంతరకారుఁడు రాజ్యస్థుఁ కారణమేమా తెలిసికొనకుండియుఁ, దగునేకారణమును లేకయే యీమార్పు గావింపఁగోరుచున్నాఁడు. ఈ యభిప్రాయమిట్లుండ నీమార్పుసాధ్యము చేయునిరోధి విషయము న్నది. పలుస మొదటిదానికి మాటుగఁబ్రచ్ఛాయనము నుపయోగించి నయెడల వాక్యమువ్యాకరణ దూషితమగుచున్నది. అటునగునప యో గింపఁబడుచున్న యీ ... యుక్తి ... ప్రయోగములు ... ముగిల్లదు.

దురదృష్టవంతులగు కండిభూపాలురలోఁ గట్టకడపటివాఁడగు శ్రీవిక్రమసింహుని పాలనమున 1798 సంవత్సరమున సుప్రసిద్ధుఁడగు సుదువాలగ్రామభోజకుఁడు ప్రధానమంత్రిగ నుండెను. వివిధజాతీయ లగు బానిసలను, బత్తాకములను, జగలుతొప్పి (Jagalttoppes)లను కోఁపుటోపీలను నూటయిరువది యమునము (Amunams)ల మేరకు పల్లపుభూముల నారాజాతనికిచ్చె. సీదువాలగ్రామభోజకుఁడీ సింహళమునందలి మఱియొక ప్రసిద్ధపురుషుఁడు. ఈకండిరాజ్యపు దురదృష్టరాజితఁడిఁ గూడ దత్యధికగౌరవమునను యాదరించె. దేవేంద్రమూలాచారియను నాయన యారాజ్యప్రభుత్వమునను యుండినయుండఁగా సుప్రసిద్ధవైశ్వకర్మణుఁడు. ఈయాచార్యునియెడ నయ్యధ్యాపనికోద్యోగి యగుకొనగోపి యగౌరవ పదప్రయోగము గావించుటచేతనే యాయనమూలకారకుని జిహ్వను త్తరింప రాజాజ్ఞాపించె. ఈకఠినశిక్షను విధించుటకు నారాజు బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులం దెవ్వరి నేని దూషించిన శూద్రుని రసజ్ఞను ఖండింపవలెనను ప్రాచీనమగు శాసనము ననుసరించెనేగాని, వేఱుగాదు. ఈరాజాజ్ఞ కొద్దిమార్పుతోఁ గావింపబడినది. ఆదోషి నాల్కకొనను మాత్రమే త్రుంచిరి. ఈదౌర్భాగ్యుఁడా దురదృష్టనిరంకుశ ప్రభుననంతరము చాలకాలము జీవించి తాఁజచ్చువఱకును కొనలేని నాల్కవలని బాధలను భవించె. అజ్ఞులు నిందపరచుచు విశ్వకర్మవర్ణ మత్యుత్కృష్టమైనదనియు నితరజాతుల వెక్కిరింపులకు నగతాళులకుఁ బాత్రముగాదనియు, స్థాపింపనీ తార్కాణములె చాలునని తలంచుచున్నాము.

జాతియను నీదేశీయదోషమువలన నగణిత మహోపద్రవములు కల్గగలవని చూడమాదేశీయులెప్పటికిఁ గంన్లు తెరువఁగలరో మేము చెప్పజాలము.

ఇరువదియైదవ ప్రకరణము.

సంస్కరణ సంఘము.

దేశీయక్షేమమే తమముఖ్యోద్దేశమని నటించుచును దేశీయులు కొందరు గావించిన నేటి నడత స్వాతంత్ర్యపదముల భయమును గల్గించె. ఈమహా సంఘోపద్రవముయొక్క నాశనమును ముందెవ్వరో సాధింపంబడిన బడఁగలదానిని చేయుటయే ముఖ్యోద్దేశముగఁ గాన్పించుచున్నది. ఈ దేశపరి జనుండి సౌహార్ద్రభావమును దూరముగఁ దరిమివేసి యొకజాతికొకజాతి చుక్కెదురుగావించిన యీ దేశీ యాపద్రవమును నిర్మూలింప యత్నించుటకు మారీ సంస్కరణ సంఘమువారు మనుష్యద్రణ కల్పముగ దోచు విషయములపై, మానవ వస్త్రములపైఁ బడిరి. మనుష్యుని వస్త్ర విడవీలగు తాత్కాలిక విషయము. ఒకవస్త్ర మార్చియంతకంటెను మంచిదగు గౌరవప్రదమైన దానిని ధరించుటవలన నిట్లుతాల్చిన యాతని దేశీయత కెట్టి భంగమును వాటిల్లదు. ఈ దేశమందలి తక్కిన రకములన్నిటిని గుర్తింగఁజేసి, యత్యల్పమగు స్వాతంత్ర్యభావమును బరిజామానసములంబరివేశపెట్టుచున్న యూరపియనువస్త్రముల నిరాకరించుటయు, శుద్ధానాగరికుల మాటను గౌరవించకపోవుటయు, నచిరకాలములో దేశానర్థములన్నిటినిసమూలముచేయ సర్వవిషయములందును సంపూర్ణత్వమునొంది భావప్రపంచమునఁ బ్రదీపించు నానందసామ్రాజ్యమగు స్వారాజ్యము లేక స్వరాజ్యమును సంపాదింపఁగలవారి పరిభ్రమః— పట్టణగటికల కంఠములందలి పెద్దమనుష్యులు దాల్చు శాస్త్రసమ్మతములగు నుడువులంజూడుఁడు. నగస్వర్గముగు దేశీయ వేషముగఁ గైకొమ్మనుటదియేనా; ఇంతకంటెను జోద్యమై, పరిహాసాస్పదమైన మానవవేషము నేత్రోంగమగలదే? పైయనుకృతిసట వికృతిమైన కోణంగివేషమునలెఁ గాన్పింపదే?

మానవజాతుల బాల్యదశయందలంకరణము ... ముఖులకు ముందయ్యె. కంఠప్రజలయుప్పి పూర్వకాలపు ...

శేషముగఁ గాన్పించుచున్నది. అదిపూర్తిగఁ బిచ్చియెత్తిన భావనాశక్తిచే నలంకరింపఁబడి సంపూర్ణముగఁ గలఁత పెట్టఁబడిన యూహాశక్తియొక్క వస్తురూపముదాల్చిన కల్పనయే. మానవశరీరమున నాభికన్నధోభాగ మంతయు నపరిశుభ్రమైనదని మనువు చెప్పుచున్నాఁడు. ఇద్దానికిఁ గొందఱు భిన్నాభిప్రాయులైనను గొన్నికారణములచే మేమయ్యార్య మునీంద్రుని యభిప్రాయమును యంగీకరించుచున్నాము. వస్త్రము మానవ శరీరనగ్నత, సందుముఖ్యముగ గుహ్యప్రదేశముల నగ్నత నాచ్ఛాదించునవి. ఈరెండుపనులను నుపయోగింపనివస్త్రమును హానిం పక విడచిపెట్టివేయవలయును. కండినుస్తు వీనిలో నొకదానిఁగాకున్న నొకదానినైనఁ గావింపదు. అదిదానిఁ దాల్చినవానికి సమకూలముగా నుండి యాతనిగుహ్య ప్రదేశనగ్నత నాచ్ఛాదింపదు. ఇంతేకాక యది దేశప్రజలందఱ స్పర్ధదాయకములగు వర్ణభేదములఁ బ్రజ్వలింపఁజేసి దేశీయాభివృద్ధికిఁ భంగకరమై, బుద్ధిమంతులై, ముందంజవేయు దేశ పుత్త్రులణఁగఁద్రొక్కనెంచు నీపనికొనవు దుష్టస్థానిని సింహాళమునఁ బ్రవేశపెట్టిన వారిసంతతీయుఁడగు దుర్మార్గుఁడు సింహాసనభ్రష్టుఁడు గావింపఁబడి త్రోసివేయఁబడిన తెఱువాతనైన నవినష్టించియుండవలసినదే.

కండిరాష్ట్రిగోపీకులనాయకులు సామవాకులస్థునిఁగండి పెద్ద మనుష్యులదుస్తుల ధరింపనొప్పకొందురా? ఈప్రశ్న యసంగతము అప్రస్తుతము.

అనాదికాలమునుండియు విశ్వకర్మ వర్ణస్థులు తామిచ్ఛగించు నుడుపుల ధరించుటకు నిషేధములెవ్వియులేవు. కండిలోని యానులస్థ లందలి ప్రసిద్ధులు కండిప్రభులిప్పుడు తాల్చుదుస్తులనె నుడుపును ధరించుచుండిరి. ఉడువాలగ్రామభోజకుఁడు, నీలవాలగ్రామభోజకుఁడు పుత్త్రలమునకు "దిసావా"గాఁజేయఁబడినసిత్తమోహాత్తుఁడుమున్నగు వారిందుకు దాహరణములు. కొద్దికాలమునుండికండిలోని గోపీకుల

నాయకులు తాముధరింప నధికారములేని యీవస్త్రమునుగుత్తగొందమకే యుంచుకొనఁ బ్రయత్నించిరి. వారద్దానిని ధరించవచ్చునని యుంచినను గూడ నద్దానిని దేశీయవేషముగ నుపయోగింపుమని మాదేశీయులకు బోధింపము. అదియునుఁగు విషయమై యనాగరికాభిప్రాయములు గల్గినవారలు మాత్రమె ధరించుపూర్వకాలపువస్త్రము. అదిమానవ శరీర దిగంబరత్వమును గప్పఁజాలనిమాత్రమైబయలుపుచేసి వికృతమగు నుడు పగుటచే దానిని నిరాకరించవలెను.

సింహాళపాలకులు ధరించునదే నేఁడు గౌరవార్హమగువస్త్రము. దానినెవ్వఁడైనను నిరభ్యంతరముగధరించ వచ్చును. అదివర్ణమును బయల్పెట్టకదానిఁ(అవస్త్రము)దాల్చువానికాతఁడే కులజుఁడైనను గౌరవ మొడగూర్చును. కావునసింక నాపసితపుటపినేకపు వికారపు మోటు గుడ్డలూడ్చి జవ్వనపు వలువలఁదాల్తుముగాక.

ఇరువదియాఱవ ప్రకరణము.

—:o:—

వైశ్వకర్మణుల యుత్పత్తి

విశ్వకర్మకులస్థుల వంశపారంపరికవ్యాపారములి గౌరవనీయము గుత్పత్తియని వెనుకటి పుటలందలి విషయములచే దృష్టాంత పఱచి యున్నాము. అదృష్టవశమున పూర్వకాలము నుండియు ప్రసిద్ధులెల్లగంగీకరించిరని కూడ తమ్మాలమువన తేటపడఁగలదు.

వైశ్వకర్మణ కళయొడ గౌరవము హానిస్థమైన కాలమొకప్పుడు సంభవించె. తద్దానికరాభిప్రాయము మున్నూడే గురుసవదవ శతాబ్దపుగో పీలమునముల బాధింపబడుచుండుట మానవజాతిమునకెంతయు సంతోష కరవిషయము. వైశ్వకర్మణుల కార్మికకళలఁగొన్నిటిని వెల్లాలావలం

బించుట తదుత్కృష్ట వ్యాపారమును ప్రాచీనగౌరవమును దిరుగసంపాదించుచున్న దనుటకు శుభసూచకము.

పూర్వము వైశ్వకర్మణ వృత్తిసమాదరింపఁబడుటయేగాక వైశ్వకర్మణులును సమధిక గౌరవమును బడయుచుండిరి. ఆతనిప్రాముఖ్యము ముఖ్యముగ సమరసమయములందుఁగ స్పష్టపడెడిది. పూర్వము ఫిలిస్టైనులు తమశత్రువులాయుధములు సమకూర్చుకొనఁజాలకుండునట్లు జ్యూడియాదేశలోహకారుల నెల్లరిని నమనుగోఁబుచుకొనిరి. ఇస్రేలులో నొక్క శిల్పియులేక పోయెఁగదాయని శామ్యూయెలుఁడు విచారించె. తఱువాత కొంతకాలమునకు బాబిలోనియనులు జరూసలమును ముట్టడించినప్పుడు నాగానావన పురమందలి శిల్పులందఱిని బందెగొని తమదేశమునకుఁ గొనిపోయిరి. పర్యవసానమేమన, బాబిలోనియనులిస్రేలైటుల పైని సులభముగ జయమొందుటే.

వైశ్వకర్మణుల ప్రముఖత యొక్క యుద్ధసమయములందుమాత్రమే పూర్తిగ గ్రహింపఁబడి యుండలేదు. పరమశాంత సమయమందుగూడనది పూర్ణముగ విశదమై యుండెను. సాలొమనుఁడను బుద్ధిమంతుఁడగు జ్యూప్రభువుజరూసలము దేవాలయమును నిర్మింప సకలవిధశిల్పులను నియమించె. * ఈపని వారందఱిలోఁ దైరు రాజగుహీరమునికంటెనిపుణుఁడింకొకఁడు లేఁడయ్యె. ఆతఁడు కంచునేర్పరి యగు తామ్రకారుఁడు. దేవళపు,గుడ్యముల నలంకరింప నాతఁడు తామ్రమున నిర్మించి తామర పూవులుప్రకృతిసిద్ధమగు పుష్పములందుఁగానఁదగు నెల్లసొగసులతో, మేలుమెఱుంగులతో, నింపారుచున్నవి. హీరమునిశిల్పనైపుణ్యమునకలరి సాలొమనుఁడు తనపనివారలకుఁగావించిన విందున గౌరవపీఠము నాతనికే యొసఁగె. ఈతామ్రకారునికర్పింపఁబడిన గౌరవాసన మాతనియసామాన్య శిల్పకళానైపుణ్యమునకయియొసంగఁబడినది గానియాతఁడు తైరురాజనికాదు.

* జరూసలమును నిర్మించిన యాతఁడార్య రాజగుపాలనుఁడు(Pauls)

శాగ్జనులకాలమున శిల్పికత్యున్నతస్థానమొసఁగఁబడి యుండెను. గౌరవమున నాతఁడు వైద్యునికి ముందయ్యె. నేల్సురాజునగరున నాతఁడు రాష్ట్రరాజులతో నొక్కమేజా బల్లవొద్ద రాజకుటుంబపురోహితుని ప్రక్కను గూర్చుండెను. (ప్రజాభిప్రాయము)రాజులుగూడ శిల్పినెట్లుగౌరవించిరో తెల్పుటకిది దృఢనిదర్శనము.

శిల్పివ్యాపారమెంతయుఁ బాపరహితమైనది. తదాచరణయం దేజంతుజీవమునకును హానికల్గదు. కావుననె బుద్ధమహాత్ముఁడద్దానిని ,,అగరియసిప్ప౯" ,,ఉత్కృష్టకళ" యనికొని యాడుచున్నాఁడు. కాని సింహళగోపీలోకశతాబ్దమునకుఁ బైఁగాదానికొసఁగిన యాదరణయద్దానికివ్యతిరేకముగనుండెను. వారికది నీచవృత్తియయ్యె. సత్తైబట్టుటయు, నాకురాతిని ముట్టుటయు, వారికశుచియయ్యె. కాని వారుదాల్చిమేడితోకచేఁ బూనిబురదలోఁ బొరలాడిననేల దున్నుటేవారికిగౌరవోద్యోగమయ్యె. గోపీలయీయభిప్రాయములందుఁ గల్గినమార్పత్యాశ్చర్యకరము. నూఱేండ్లకుఁ బైగానీచవృత్తిగఁ దృణీకరింపఁబడినదినేఁడు గౌరవవ్యాపారముగ నెంచఁబడుచున్నది. ఈపరిణామమురాఁబ్రాలుమాలిన, నెట్టకేలకువచ్చినది. అదిసింహళదేశాదృష్టము. గోపీలలోనినువపని, బంగారపుఁబని, వజ్రపుఁబనిచేయువారు బయల్దేరిరి. వారావృత్తినిగౌరవనీయమైనదానిఁగనెయనుసరించుచున్నారు. దుక్కిదానిన హాజమాలిన్యమునకై నిందింపఁబడెను. పాశ్చాత్యనాగరికతయలవడిన యే గోపీయువకుఁడును దసకులవృత్తినవలంబించుటలేదు. ఆతఁడువైశ్వకర్మణునికళనె యాశ్రయించుచున్నాఁడు. ఏమి! యీయభిప్రాయ పరిణామము! కానిశిల్పమేపారంపరికవృత్తిగఁ గల్గినకులము నీయవివేకులుతక్కువగఁ జూచుచున్నారు. ఇంకొకదశకమరుగునప్పటికిపిశాచము కూడనంతరించి వైశ్వకర్మణుని మాహాత్మ్యతివర్ణము గౌరవముంబడయుఁగలదు.

ఇరువదియేఁడవ ప్రకరణము.

వైశ్వకర్మణులు రాజసన్మానములొందుట.

వంశపారంపరికముగ శిల్పియగు నాతఁడు జన్మబ్రాహ్మణుఁడని యీపొత్తపుఁ దొలిపుటలందుదాహరింపఁబడిన విషయములచే సంపూర్ణముగస్థాపించఁబడినదని మేము తలంచుచున్నాము. అదియట్లుండ వైశ్వకర్మణకులము తక్కువజాతికాదనుట సింహళరాజులద్దానిని సన్మానించిన రీతినిబట్టియె విశదముకాఁగలదు. రాజులువారికెట్టిబహుకృతులొసఁగిరో, వారెట్టిగొప్పపదవుల నలంకరించిరో, వారుబాధ్యతాయుతములగునెట్టి మహోద్యోగములఁ జేసియుండిరో, యిచ్చవచ్చినదుస్తులనుగొని ధరించుటకు వారికెట్టి స్వాతంత్ర్యముండెనో, యీసంగతులన్నియు విశ్వకర్మకులము తక్కువజాతియను వారిసూచనలఁ దుడిచివేయును. ఈవర్ణమును దురాన్వేషణలకు దూరముచేసిప్రపంచమునఁ గలయన్నిజాతులలోను దానికుత్కృష్టతమస్థానమొసఁగఁదక్కిన యేసాక్ష్యమును సింహళరాజులు గోవీలకు స్త్రీపురుషులను విశ్వకర్మకులజులకు సేవకులుగనిచ్చిరను నీవాస్తవవిషయముకంటె నెక్కుడు సహకారికాఁజాలదు.

సింహళమందే జాతియునవంతన్నోలికంటె నెక్కుడు రాజమాన్యముల నొందియుండలేదు. ఇదియెంతయు వాస్తవము. "గన్లాట్రడలా" "గన్లాట్రలా" లేక "గన్లడ్డా" శబ్దముసాంప్రదాయక సింహళీయ భాషాప్రభావమున "గల్లడ్డా" గానంక్షేపింపఁబడి కఁడికాష్ట్రీయములందలివైశ్వకర్మణుల ప్రత్యేకగౌరవబిరుదముగ నుపయోగింపఁబడుటిందువలననే. ఈశబ్దమునకు "రాజువలన మాన్యముఁబడసిన విఖ్యాతలేక యుదారపురుషుఁ" డని యర్థము. గోవీలదృష్టినిఁ డీగౌరవబిరుదముకూడ దానిఁదాల్చిన యాతనికపకీర్తిగఁ గాన్పించుచున్నది. ఇయ్యదిగోవీతెగలుగావించు కుట్రలవలని ఫలమేయనుట స్పష్టము.

వైశ్వకర్మణులకొసఁగబడిన శాసనముల (Sannasas) లో ముఖ్యతమములగువానిలోఁ గొన్నిఁటి నీక్రిందనుదాహరించుచున్నాము. 1708 సం॥ లో వీరప్రాక్రమబాహు నరేంద్రసింహుఁడు "యతిసువర" యందున్న "కురుకుత్తలోని" రత్నముదలిదవుండ. * 9 అభరానాచారికిఁ గురుకుర్త్తల, పల్మలపాటగల్పెలో హీన్నరందేనియ, మురుతగహముల్ల. తియన్నాదేనియ, యను పొలములను, మెటికపల్లపుభూములనాతనియుద్యోగమునకు సంబంధించిన సకలగౌరవచిహ్నముల (Angulw and dalupathas) నుదానమొసఁగెను.

1664 సం॥ లో ద్వితీయరాజసింహుఁడు మహాగోడావాస్తవ్యుఁడగు నంబునైదియను నాయనకు మహాగోడాతామ్రశాసనము నొసఁగె. ఆతఁడు కొత్తాప్రభువగు షష్ఠమభువనేక బాహువిపాలనమున క్రి॥ శ॥ 1500లో హిందూదేశమునుండి సింహళమునకేతెంచినవిఖ్యాతవైశ్వకర్మణుని సంతతియుఁడు. ఈశిల్పిశిఖామణికి గౌరవచిహ్నముగ రాజు దేవసింహమూలాచారినిగలిసికొన నవువావలమూలాచారినిబంపినట్టపుటేనుఁగుపై యూప్రసిద్ధపురుషుని దోడ్కొనిరమ్మని పంపించెను. ఈయాచార్యుఁడు రాజునకొక దూరదర్శనిని, వాలుకాఘటికాగమును గానుకగనిచ్చెను. రాజుసంతసించియాయాచార్యునికి మండలవల్లినామమిడినాల్గుకోరేళ్ళ (Fowr Korales) నున్నకిని, గోడాయందలిమంగళగమాగ్రామగోపిగమాలు నేటికిని సేవకుడై దాని నాగ్రామపుప్రభు వంశముగ గణింతురు.

1763 లో సింహళతమిళరాజులలో ద్వితీయుఁడగు శ్రీకీర్తిరాజసింహుఁడు నాల్గుకోరేళ్ళలోనున్న నవువానలియందలి విజయవరదానదేవసింహమూలాచారికొక తామ్రశాసనమును సందేశ్రమునును"లమైను "లహేల" మెట్టపల్లపు భూములనిచ్చె.

* "దవుండ" యనునది యొకబిరుదసూచకము. దానిని ధరించినయాతని కాతనినివాసమున ప్రాచీనమందు కాలములందు మధుర సంగీతమొనర్చుట కుడుములను మంగళవాయిద్యమును మోగించువారల నొసంగుదురు.

1763 లో నారాజే రాజకరుణదేవసురేంద్రమనువీరవిక్రమ సిరిత్ తరాల్నా అరశరణం వినిత్రిచిత్రికర్మాంత నిర్మితసకల శిల్పతిలక నవరత్నముదలిదవుండ సిప్పాచారికి దివ్యమగునామము, నొక తామ్ర శాసనము నిచ్చె. ఎడ్డేనియాప్రసిద్ధమగు రెండుశాసనములలో నిది యొకటి, గంపోత్రిలోని వల్యానగోడాలో నేబదసమ్ములును, నాల్గుకోళ్ళలో ముప్పదముసములను రాజాతనికి మాన్యముగ నొసంగెను.

1772 నా మహీశుఁడె యెడ్డేనియాయందలి ద్వితీయతామ్రశాసనమును రాజకరుణమను వీరవిక్రమఅరశరణ నవరత్నముదలిదవుండ సిప్పాచారికొసంగె. "ఎడ్డేసియాలంకార" మనుప్రసిద్ధ గ్రంథమునీ విషయముంగొనియామటకే యప్పటి కవిశేఖరుఁడొకఁడు రచియించెను.

1786 లో రాజాధిరాజసింహుఁడు మఱియొకశాసనమును శ్రీదంతధాతు మకరధ్వజ ప్రాక్రమఅరశరణ సవుత్తాసిస్వర్ణతిలక నవరత్నముదలి ధవుంమఅభరానాచారికొసంగె. గరిపాలాంలోని వల్యాన గోడాయందలి చాలభాగమాతని మాన్యములోనిదే.

1790 లో నీరాజే యెడ్డేనియాలోని మఱియొకప్రసిద్ధవైశ్వకర్మణునికిఁగొన్ని మాన్యములను రాజకరుణదేవ సురేంద్రమను వీర విక్రమ సిరిత్ తరాల్నా అరశరణ కర్మాంతనిర్మిత సకలశిల్పతిలక నవరత్నముదలిదవుండ సిప్పాచారియను బిరుదనామమునొసంగె. వీర్యవంతమగు నొకయువ గంధేభముఁగొమ్ములు నందుఁగురుకత్తులమునను గొన్నిభూములును బహుమానములు.

విక్రమబాహు రాజుపండితనీలముఁ (Pandit Nilam) డను సుప్రసిద్ధ వైశ్వకర్మణునిచేఁబట్టాభిషిక్తుఁడయ్యె.

అయ్యవసరమున నారాజాపండితునిదగ్గిని, గూఁతును, గ్రామముగఁబుసధహామి, విజయవరదాన, నామములచేగారవించె. ఒకమ

త్రకరిణియు, యవనిక, యిల్లుతుడుచుటకొకదాసియు, ‘‘బోపతహొత్తి’’ యనునంగీయు వీనికిఁదోడయ్యె.

1279 (?) లోఁ బండితపకర్మ బాహునాహ్వానమున హిందూదేశమందలి కింబులవాపురమునుండి యొకసుప్రసిద్ధాచార్యుడు సింహళమునకేతెంచెను. అతఁడుమన్నేశ్వరమునందలి దేవాలయమును బూర్తిచేసెను. అందులకురాజాతనికి ‘‘మతుగళరాజకగుణాది వీరవరదాన విష్ణుమన్నానందనఆచారి’’ యను నామమునొసఁగెను. ఇదియు కాకాతఁడు రాజువలనఁ ‘‘బుంచికాల’’ను, పిడియేనుఁగును, బానిసలుగ నల్వురు స్త్రీలను బురుషులను, మన్నేశ్వరపు దేవాలయమందలి యవనికను బాగుచేసినముగ్గురు తమిళకరావాలను గొఱతవేసిన జ్ఞాపకచిహ్నముగఁగరావులాయనఁబరఁగిన గ్రామమర్ధమును బడసెను.

1640 లో సింహనారాయణుఁడు నిట్లు సమ్మానింపఁబడె. రాజాతనికార్యములకలరి సఘ్రగం, మేడాకోరేలులోని హెలావుడపత్తనందున్న కసటపిటీయాయందు ముప్పదియమునముల కేదారమాన్యమొసఁగె.

హులంగోముచాయందలి రాజపక్షభాగొత్తర సిత్తరమొహొత్తా యను నాయనమతియొక సుప్రసిద్ధ నైశ్వకర్ముణుఁడు. అతఁడుపరమగూఢ విద్యాపారంగతుఁడు, మహామంత్రవేత్తయై యష్టాదశబాధ్యతాయుతోద్యోగములఁ బొందియుండెను. అతఁడు రూసిగమా, మోండగమా, అసవులుందన, మన్నేశ్వరం, పుట్టలమనువానికి ‘‘దిసావా’’యు, హాలుమందపికి ‘‘లీకమా’’ యునై ‘‘ముహాందిర’’ మనునైనికోద్యోగముం గల్గియుండె. అతనినివాస మిప్పటికిని ‘‘వాలాన్వవా’’ యని పిలువఁబడుచున్నది. ఇమ్మహా గౌరవమునకుఁ గారణములీక్రింద వివయమునఁ గననగును. రాజొకనూత్న పట్టణమును నిర్మింపనెంచి తదుచితస్థానమును మోహొత్తావలన నెఱుఁగఁగోరె. ఈతఁడునేఁడు కండియున్నస్థలముందులకుచితమని వక్కాణించె. తక్కినయెల్ల చోట్లకంటె

నీతావునే యాతఁడనుకూలమైనదిగ నెంచుటకుఁ గారణమేమనియడుగ నాతఁ "డది శ్వేతకూర్మముపై నానియుండుటచేతనే" యని ప్రత్యుత్తరమిచ్చె. ఈశాస్త్రియింత సాహసముగఁ జెప్పినవింతవిషయము విని నంతనె రాజునాశ్చర్యము రగుల్కొనియె. రాజాజంతువునుజూపుమని యాజ్ఞాపించుచు నట్లాకమఠమును జూపఁజాలకపోయిన దానిందీయఁ దీయుగోతిలో నాతనిఁ బూడ్పింతునని వచించె. మోహాత్తలాచెక్కు చెదరక తెల్లమంటి పొరవచ్చువఱకుఁ దరివ్వుఁడని సేవకులకానతిచ్చి విశ్రమించె. సేవకులాజ్ఞపరికారముత్రివ్వి తెల్లమన్నరాఁగానే మోహాత్తాగారికెఱింగించిరి. రాజునకుఁగబురంపిరి. ఆతఁడు వచ్చినంతనెత్రివ్వారంభింపనహో ! యేమియాశ్చర్యము! శ్వేతకచ్ఛపమొకటిపైకివచ్చి ముమ్మారదిలోనికిఁబోయి యదృశ్యమయ్యె. అంతనాజ్యోతిషశాస్త్రవేత్తవిస్మయనిమగ్నుఁడగు రాజుంజేరి యాతనికిచ్చినచ్చినదిచ్చుటతోఁ దనబెదరింపుజెల్లించుకొమ్మని వేడ్కొనె. పరమానందభరితుఁడై రాజాతనికిఁ బూర్వోక్తబాధ్యతాయుతోద్యోగముతోగాక మత్తమాతంగమును గట్నముగనిచ్చె. తద్దంతావళదంతములపైనున్న చెక్కడము యీసంగతి నిర్వివాదనిదర్శనమై నేటికిని నిలచియున్నది. ఆతని "జగత్టాప్పీ" నేఁడు తత్సంతతీయుల యధీనముననే యున్నది.

1566లో ద్వితీయరాజసింహుఁడు హారిసత్తుసందున్న యుల్లందుపితీయలోని కుంబురీగెడర మూలాచారికి "రాజకరుణ దేవనారాయణబోధి పశువిచిత్రచిత్ర శ్రీదంతధాతు మకరధ్వజభువనేక బాహు అభిషేకదంతసింహరత్న మహానామమూలాచారి" యను బిరుదనామ మొసఁగె.

కొత్తాయందలిభువనేక బాహురాజు గొండపోలగన్లుడ్డాకిచ్చినబిరుదముకూడ నింతఘనమైనదిగ, నింతశ్రావ్యమైనదిగ నున్నది. అది యిట్లున్నది. "విజయసింహ శ్రీదంతధాతు మకరధ్వజభు వనేకబా

హుమణికర్మ స్వర్ణకర్మతికలసతన వుత్తరిముదలివుండ నవరత్నవల్లిఅభ నాచారి.”

డెప్పెనియాలోనిసిత్తర మూలాచారికి ‘‘భువనేక బాహువుప్ప దేవనారాయణ అభిషేక విచిత్రచిత్ర శిల్పాచారి” యను బిరుదముం డెను.

అనంతరపు సింహళరాజుల కాలములో దేవనారాయణ ఆచారి మొరొవకకోరేలునకుఁ ‘‘గోరలా” నైయుండె. ఆతఁడామండలమం తటిని పాలించె. ఆతనికి దుతారామండల మందొక గ్రామమంతయు ను ‘‘విండగమా” గా నొసఁగఁబడె. విశ్వకర్మకు హనుమంతుఁడిచ్చినట్లు చెప్పఁబడు విచిత్రహనుమ (హనుమంతకొడియ) ధ్వజమును గల్గినవా నుఁడితఁడే. హిందూపురాణమందలి భయంకరవికృతాకార దేవతగా వించిన సర్వనాశకర మహాజ్వాలసజ్వాలలనుండి తన హస్తమునైదుని మునములు వెనుకపెట్టి [illegible]ందుల కొసఁగబడిన బహుకృతియదియె. ఈపతాకమసంతరము మటారా ‘‘కడిగ” రగునాంజాని మొరాబెలుని యొద్దఁగ్గొనఁబడె. వివాహాది శోభములందు, నపరక్రియలాచరించున పుడును వైశ్వకర్మణు లీటెక్కెమును గౌరవచిహ్నముగఁగొనిపోవుదురు.

బంగరుబహుమానములొందిన వారిలోఁ గొందఱు, దివేంద్ర మూలాచారి, మంగళిగమాబల్ నైది. ఎద్దెనియాఆచారి, బెల్లసమేస్త్రి మున్నగుముఖ్యులు ఈక్రిందిప్రతిబింబ యురువుఁ జూపఁబడిన బెల్లనమేస్త్రికొసఁగఁబడిన సువర్ణచూడాలంకారము (Fillet.)

శాకశకము 1674 సం॥ న

శ్రీదంతధాతు మకరధ్వజ మండలపల్లి విశ్వ
కర్మరాజకరుణ మహాందిరమునకు దత్తమైనది.

ఇరువదియొనిమిదవ ప్రకరణము.

సింహాళీయపాలనమున గౌరవబిరుదములు, బాధ్యతాయుత స్థానములు, రాజబహూకృతులు:—

ఈ ద్వీపమున సింహాళీయ రాజులుపాలించు కాలమునవర్ణభేద ములతి దృఢముగ నాటుకొని చాలపట్టుదలతోఁ జూడఁబడుచుండెను. గౌరవోద్యోగముల నుత్తమకులస్థులకే యొసఁగఁబడుచుండె. పూర్వసాం ప్రదాయములఁ బట్టికొన్నివేలాను నీకర్కశప్రభువుల పాలనములందె విశ్వకర్మవర్ణస్థులు మున్నుదాహరింపఁబడిన గొప్పబిరుదులను, ముఖ్య మగునుద్యోగములను, విలువగల భూదానాదిబహూకృతులనుబొంది యుండిరి. అయ్యధిపతులు, రాజులు, యువరాజులు నిట్టీయుద్యోగము లను బిరుదములనొసఁగుటయందు పూర్వశాస్త్రసూత్రములకు లోఁబ డియొసఁగుచుకొనిరివై జయంతమునుండికొన్నియుదాహరణములిత్తుము.

„అథాతఃఆచార్యదానంవక్ష్యామః”

‘మేమిఁకపై నాచార్యునకుదాన మొసంగఁదగుపదార్థములం జెప్పెదము’

„పురప్రాసాదమాలించ
సర్వభూషాయుధాతథా
మంగళాన్ సర్వభాగ్యంచ
కర్తృణాందానముచ్యతే.”

„పట్టణము, దుర్గములు, కిరీటమాభరణములు, తాల్చుకొనుట కుఁగాచుకొనుటకు వలయునాయుధములు, తక్కిన సర్వవిధోపకరణ ములు, వీనిని నిర్మించి, యలంకరించు వారలకు వారడిగిన యెద్దానినైన నీయవలయును.

„నగరంచ సద్మశంభవం
వేశ్మమాత్రప్రదీపాకం
కిరీటంచోత్కృష్టం శీర్షం

పంచాంగం పంచభాడకం."
"ఏతత్సర్వమభోగ్యంచ
కిరీటముత్తమంతథా
సుష్టమాచార్యతోషంచ
సర్వవృద్ధికరంస్మృతం."

"రాజునకాతని నగరమే సగరు. ఆతనినగరే యాతనికిజేయి, ఆతనికిరీటమే తచ్ఛీర్షము. ఆతనికరములు, చరణములు. మణికట్టు, వీనినలంకరించునవే రాజభూషణములు: అవిఖడ్గము, ఛత్రము, కిరీటము, పాదుకలు, చామరము వీనినన్నిటి నీయవలయును.

"ప్రాముఖ్యమునఁ గిరీటము తక్కినయెల్లవస్తువులకంటె నుత్తమమైనది. కిరీటమునిర్మించిన యాచార్యుని బరితృప్తుఁగావించిన నృపోత్తముఁడు నిఖిలైశ్వర్యసంపన్నుఁడగును."

"స్థపతిమాచార్య సర్వ
క్రియాకారస్య శిల్పిభిః
యత్రియతాప్రహ్య సంతుష్టా
యదస్సర్వార్థ నాశనం"

"అన్నిఁటిని నెఱవేర్చిన ప్రధానాచార్యుఁడా చార్యుఁడు.శిల్పి వీరిలో నెవ్వనికేని యాగ్రహము పుట్టించిన నారాజుదరిద్రుఁడై నాశమొందును."

"హస్త్యశ్వరథసచ్ఛత్ర
డోలరాజాధి వాహనం
శంఖకాహళ వాద్యంచ
దాసదాసీచదానకః"

"గజములు, గుఱ్ఱములు, ఛత్రములు, రాజాందోళములు, శంఖనాదములు, బాలురు, బాలికలు, వీనినన్నిఁటినీ యొఁదగును."

"కంకణం పాదభూషంచ
స్వర్ణయజ్ఞోపవీణకం
హారకుండల మాలాచ
బాలసత్రంచ ముద్రికం"

"కరచరణభూషణములు, మౌక్తికములు, కుండలములు, హారములు, ముద్రికలు, వీనినొసఁగ నగును."

"సర్వభూషణ రత్నంచ
వస్త్రాదిధనధాన్యపి
గ్రామాది క్షేత్రభూమించ
గోమహిషాది పాలకః"

"సర్వభూషణములు, సకలరత్నములు, నిఖిలవస్త్రములు, ధనముధాన్యము, క్షేత్రములు, పశువులు, వానినిగాచుటకు సేవకులువీని నీయందగును."

"మాతృమగ్రమహీషంచ
మాలిమాచార్యకం తథా
పురోహితాన్ శిల్పమాన్యాన్
అవధ్యాపంచతైస్సృపైః"

"రాజుతల్లి, యాతనిరాణి, కిరీటముచేసిన యాచార్యుఁడు, రాజుయొక్క ప్రధానమంత్రి, యాతని యాభరణములఁగావించినయాచార్యుఁడు, వీరినిరాజెన్నఁడుఁ దృణీకరింపరాదు."

"మాలిమాచార్యకాన్ విప్రా
జీవితాంగ ధనక్షయం
యజమానాంశ్చ కృతాన్యత్ర
సర్వభోగాద్యయునశ్యతి."

"కిరీటమునిర్మించిన యాచార్యుని పాత్రమునుగాని యవయ మునుగాని ధ్వంసమొనర్చిన, వానికి శక్తిహానికల్గించిన, నట్టివానికైశ్వర్యమున కెగ్గుఘటిల్లును."

"యత్ యత్ సంతుష్టదాచార్య
తత్ తత్ స్వామి ఫలాం దదేత్
దదతిన్నృప పత్రంచ
అభివృద్ధికరాన్ సదాన్"

"రాజాచార్యు నెంతసంతోషపెట్టినవాని రాజ్య నైశ్వర్యమంత గాబ్రివర్ధమానమగును."

"ఏతత్ విశ్వకృతా చార్యన్
బ్రహ్మపుత్రోభవిష్యతి
తత్రివేదోక్తకం విద్యాత్
హోమకుండాగ్నికం విధేత్."

"ఈయన్నింటిని నిర్మించి యలంకరించిన యాచార్యుడు బ్రహ్మసంతతి ఆతడు సర్వహోమకర్మలను వేదోయుక్తముగ గావించును."

పూర్వపత్రము లందలి విషయముల బట్టి, యిప్పుడు జ్ఞానము గలయేమానవుడు వైశ్యకర్మణులకు బూర్వరాజులొసగిన గౌరవముం గాంచకుండగలడు! నిష్ప్రాతికముగ, నభిమానరహితముగ, బరిశీలించిన విశ్వకర్మకులజులు శూద్రులుకాక పోవుటగాక, తద్వ్యతిరేకముగ బూర్వోదాహృత ప్రమాణముల నాధారముగ గొందుమేని, వారి భూభాగస్థ సర్వమానవులందు నుత్కృష్టతమ జన్మగలవారనుట నిస్సందియముగ నెల్లవారలకు దెలియగలదు.

(ఇరువదితొమ్మిదవ ప్రకరణము)

——:o:——

మహాముదలియారు రాబెలుఁడు.

ఈద్వీపమును యూరపియనులు జయించి స్వాధీనపఱచు కొన్న
తఱువాతనిచటఁ బాలించిన యధిపతులు విశ్వకర్మకుల నెట్లాదరించి
రో యింకఁజూడ వలసియున్నది.

సింహళము డచ్చివారిపాలన యందున్న కాలమున మరాటా
యందలి దుర్గములో నొకశౌర్యశాలియగు సింహళీయుఁడుండెఁ. అతని
పిదప సింహళమును పట్టివాఁడెవ్వఁడు నుదయించి యుండలేదు. మాచె
ప్పునాతఁడు డాన్ ఆంటోని మోరాబెల్ విజేంద్రవిజయ సింహుఁడు.
అతఁడు విశ్వకర్మకులోత్పన్నుఁడు "రాబెల్ వర్ణనావ" యనుగ్రంథ
ము, రాబెలుఁడు మహాముదలియారు పదవింబ్రతిష్ఠింపఁబడిన యవ
సరమునఁ దదుత్సవస్థాన కార్థము రాబెలుని సమకాలికుఁడును మహాక
వియునగు కవిశేఖరమల వరుఁడు రచించెను. యీకావ్యము, మృదుమధు
రశైలియందును, భాషాసౌష్టవము నందు నీరీతికావ్యములలో దేనికిఁ
దీసిపోని యీకావ్య, మాతఁడనంతరము మహాసమ్మత రాజైన మనువు
సంతతీయుఁడని చూపుచున్నది. మనువు విశ్వకర్మకుల మూలపురుషుఁ
డును దేవుఁడుగ నారాధింపఁబడు వాఁడునగు విశ్వకర్మని జ్యేష్ఠపుత్త్రుఁ
డు. కులముచేతను వృత్తిచేతను గూడ లోహకారుఁడగు నీమనుమహా
నీయుఁడే సూర్య, చోళ, చాళుక్యరాజ వంశములు మూఁడిఁటికిని మూ
లపురుషుఁడు. ఇందుమొదటి దానినుండియె తఱువాత బుద్ధత్వమునం
పాదించిన ప్రసిద్ధుడగు సిద్ధార్థుఁడు జన్మించె.

నేఁడు డోండ్రాయనఁ బరఁగుచున్నదే వినువరమున రక్తచందన
నిర్మిత విష్ణువిగ్రహముం బ్రతిష్ఠించు పవిత్రకార్యమునకు నివేదింపఁబ
డిన మహాదేవాలయమును క్రీస్తుశక మెనిమిదవ శతాబ్దమున దాపులు
సేనభూపాలుఁడు నిర్మించె. తదాలయనిర్మాణమునకై యాతఁడు హిం
దూదేశమునుండి తరచ్చా, లేక, విశ్వకర్మకులమున జనించిన శిల్పకళా
ప్రవీణుల నేకులను సింహళమునకుఁ దోడ్తెచ్చె. వారుమరపలువాయను

నూత్నావాస మేర్పఱచుకొని యటఁబాదుకొనిరి. ఈపనివారలయందు లకమాతయను నాతడఁద్వితీయుఁడు. సరిగనాతని వంశమందె యాంటోని మొరాబలుఁడు దయించె. 1661 ఏప్రియలు 28 వ తేదీనిరాబలునకు మహాముదలియారు పదవినియొసంగఁ బడె. ఇదియగాక యాతఁడు మటారా "కడిగరు" గిరువవా లొస్తానుకొరేలునను ముదలియారు, ఎత్పండేనులేక, కరువిముదలియారు, ధాన్యకరశాఖా (Grain-Tax Department) ముఖ్యుఁడు, మటారాయందును గొలాంబోయందును గూడలాండ్రీను, లేక, కార్యనిర్వాహకసభా (ExecutiveConucil) సభ్యులలో నొకఁడునై యుండె. ఆతనికిమహా మొదలియారు పదవినొసంగు నవసరమున నిమ్మహాసీయునికి గౌరవచిహ్నముగ నెల్లబందీలును హత్యాది మహాపములఁ గావించి కఠిన శిక్షలఁబాత్రులుగఁ జేయఁబడిన వారుగూడ కారాగృహ నిర్ముక్తులైరని పూర్వోక్త కావ్యము చెప్పుచున్నది. బాల్డియసుఁడిద్దాని నిగూఢి పఱచుచున్నాఁడు. ఇంతియగాకయీతఁడు సింహాళీయ భూకాంతుఁ దార్కొని యోడించె. బాల్డియసుఁడిందొక విషయమును 702 వ పుటయందుఁ జెప్పుచున్నాఁడు.

"రాబెలుఁడు, పరాక్రమవంతుఁడగు సింహాళీయుఁడు, మటారావాస్తవ్యుఁడు. హాక్మనానుండి దాడివెడలె. తత్సమయమునఁ బదుగురు యూరపియను వీరులును, బదునేవురులాస్కారీను శూరులు, నాతనిశరీర రక్షకభటులై యుండిరి. సింహాళీయ సైన్యాధిపతిరాబెలుఁడా దుర్గమున లేనివార్తఁ దెలిసికొని యద్దానినిముట్టడించి వశముచేసికొన నూఱ్వురుయోధులంబంపె. రాబెలుఁడీవృత్తాంతము వినితక్షణమెమఱలివచ్చి శత్రుసంఖ్యఁజూచిభీతిల్లక, పైఁబడియోడింపవారు చెల్లాచెదరై పిక్కబలముచూపిరి." సింహాళీయరాజురాబెలునిశౌర్యసాహసములకెంతయునచ్చెరువొంది యీయపమానకర విషయమునకై విచారింపక, యాతనిమెడబరమమైత్రిఁబూని యమ్మహావీరుని సాహసాదిగుణము

లఁ గడుంగడు శ్లాఘించుచు నాతనికిఁ గేతనములను, హాటకహారములను, రత్నఖచితపాదుకలను, కృపాణమును గానుకగఁ బంపించె.

సింహళీయ రాజాతనికమ్మహాగౌరవచిహ్నము లర్పించునప్పు డాశూరశిఖామణియెవరో బాగుగ నెఱింగియేయుండె. ఆబహుమానములైనను సింహళీయ రాజహస్తములనుండి పొందనున్నతవర్ణపురుష సింహములుమాత్రమె యున్నదేని యపేక్షింపఁగలయట్టివిగాని సామాన్యములుగావు. రాబెలుని కులమాతని నట్టిపారితోషికముల కర్హుని గావించె.

సింహళమున డచ్చిపాలకులు గావించిన మహాముదలియారు లెల్లరిలో నాంటోనియో రాబెలుఁడె ప్రథముఁడు. అతిసుప్రసిద్ధుఁడు. ఆతఁడు మహావిక్రమశాలియగు వీరుఁడు. కావుననె ప్రభుత్వమువారట్టిగౌరవమును, గొప్పపదవులనాక్రమించువారలకు మాత్రమొసఁగఁబడు మహాగౌరవచిహ్నమును, యూరపియను సింహళీయ యోధుల శరీరరక్షకభటవర్గము, నొసఁగియుండిరి.

1661లో సింహళప్రభు (గవర్నరు) వగు గౌరవనీయులైన అడ్మిరల్ రిక్లాఫ్ వాన్ గోయెన్సుగారు రాబెలుఁడు డచ్చిప్రజాతంత్రమునకుఁ గావించిన యసాధారణసేవలకు సంతసించి యాతనికొక సువర్ణపతకము నొసఁగె. ఇయ్యది సింహళడచ్చిప్రభుత్వమువారెవ్వనికిఁ గానియొసఁగిన వానిలోఁ బ్రప్రథమము. ఈపతకమిప్పటికినిగలదు. నేఁడదిమటారాయందు రాబెలుని వంశీయుఁడగు నొక్కనియధీనమునందున్నది. "రాయల్ ఏషియాటిక్ సొసైటీ" యొక్క సింహళశాఖవారి 1908 సంవత్సరపు సంచిక (Journal) 54, సంపుటము (Volmme) 18, యందలితమ "డచ్చిపతకముపై నిటిప్పణి" (Notes on a Dwtch Medal) ను రాబెలుయందు పాల్ పియరిస్ గారు సేబ్ (Saeb) ను రాబెలుగా బొరపడుఘోరప్రమాదమును గావించియాతఁడు "గాలములఁజేసి వానినిసముద్రతీర

మునసమ్మి” జీవనమొనర్చుచుండినట్లు వర్ణించిరి. సియురిసుండుగారు వివరించిన విషయములన్నియుఁగూడ బబరేండాయందు బెర్డీనియాపురనీబ్ జీవితమునకు సంబంధించినవేగాని, గాలములఁజేసి జీవింపవలసినంతయవసరములేనకుఁ బట్టియుండనంతటి మహాధనికులగు జననీజనకు జనించియుండిన రాబెలునకుఁ జెందునవిగావు. ఈఅంటోనియో రాబెలునిగూర్చి చరిత్రకారుఁడగు వాలెంటీన్ డచ్చి భాషయందు వ్రాసియున్నాడు. రాబెలుని సాహసకార్యములన్నిటినిచ్చట లెక్కింపనవసరములేదు. కాని మేము మునుచెప్పినకొద్దిగను యీసింహళీయవీరుని స్వభావపరితాపములఁగూర్చి తగుమాత్రమె తెల్పఁగలము. అంటోనియోరాబెలుడావత్సరముననె మటారా “అడిగరు” గానింపఁబడె. అప్పటినుండియు నాతఁడీబిరుదముననె సామాన్యముగ నెఱుఁగబడుచుండె.

రాబెలునిసభ్యునిగఁగల్గి 73 వ పుటయందుదాహరింపఁబడిన కొలంబోలంద్రాదు (Lan drad) సభ యీక్రింది ఘనులగల్గియుండె:—

1 పియత్రిడ్యూవాంక్, దిన్యావా

2 ఆండ్రివెగ్లోజ్, లెఫ్టినెంట్ దిన్యావా

3 పస్టంకోగేలునాయకుఁడు (Captain)

4 డాన్‌జావన్ డికోస్టా మొదలియారు.

5 మటారాఅడిగరు (అంటానియోరాబెలుఁడు)

6 సత్వేపండర్ మొదలియారు.

7 నెగంబోయొక్క యధ్యక్షుఁడు.

మటారాలంద్రాదు నందేవురు సభ్యులుమాత్రమె యుండిరి. తన్నామములియ్యవి—

1 లెఫ్టినెంట్ హెర్మల్‌వైనాంటజ్ “గస్తీనాయకుఁడు. (Captai n)

2 హాన్స్‌జాకోబ్ బోజ్, మాటారయందలిధ్వజోద్యోగి(Ensign

గజాధికారి (Ovsser of the Eleaphnts)

3 వరాంగకశాఖానాయకుఁడు(Caption of the cinnamon Dapartment) ఎమ్మైన్ జోర్జ్ బేస్.

4 డాన్ జావర్ డిక్రోస్టా, రాజపక్షముదలియారు

5 మటారాఅడిగరు, అంటోనిమోరాంబెలుఁడుగారు

ఈమనద్వీపమున నైకోపియను పాలనప్రారంభించిన నాటినుండి నేటివఱకును సింహళీయుఁడు నాంటోనిమోరాబెలునికంటె నెక్కుడు ఖ్యాతిగాంచి యుండలేదు. ఎవఁడునతనికంటె నెక్కుడధికారముగల్గి యుండలేదు. తలువాతికాలపు గోపీముదలియారు లీమహానీయునిముందు ప్రచండదివాకరునిముందు దివటీలు—నాస్తికల్పులు. ఆతఁడుసింహళడచ్చిరాష్ట్రముల ద్వితీయప్రభువు (గవర్నరు) గాఁజూడఁబడెను. ఆతఁడంతమిక్కుటముగఁ గౌరవింపఁబడె, నాతఁడట్టిమహాధికారముగల్గియుండె. మనుష్యునిపై మరణశిక్షవిధించుటకైనను గూడనాతనికధికారముండె.

ఆతనినెల్లరు నొక్కరీతిగనె గౌరవించిరి. ఆతనిజనహితేచ్ఛయు దాతృత్వమును సింహళమున నసదృశములు. ఆతఁడు త్రవ్వించినతటాకములు, నాతఁడు నిర్మించినబాటలు, నాతఁడు నాటించినయుద్యానములు, (దనదేశీయుల యుద్యోగార్థమగునివన్నియు నాతనిఘనతనౌదార్యము నుగ్గడించుప్రబలనిదర్శనములై నేటికినిబ్రబలసాక్ష్యమొసంగుచున్నవి. ఆతఁడు తనకాలపు సింహళీయులెల్లరిలోను సుప్రసిద్ధుఁడు. నాటినుండియుఁ దత్సమానుఁడు నెఱనున్నయయ్యె. నాతనిమించినయాతఁడు నింకనున్నయయ్యె.

ఘనుఁడగు నీరాబెలునివంశము మూలపురుషునికై మహాశిల్పయగు నులకమాతనుండి మనువువఱకుఁ బోవుచున్నదని వెనుకటిపుటలందొకదానియందుఁ జెప్పియుంటిమి. విజయునిమొదలు మహేశునిన

ఆకుఁ గలసింహాళరాజులెల్లఁ దన్మూలమునుండి యెసంభవించినసంగతి కుండ తెల్పియేయుంటిని. గోవీలును సింహాళమందలి యితరకులముల వారును గేలిచేయనెంచుకులమిట్టియది. ఇట్టివంశమునకుఁ జెందుటకా నియట్టిమూలమునుండి యుద్భవించుటగాని లజ్జమైనసయ్యది యేయో గ్యుఁడును లజ్జింపనవసరములేని లజ్జము. డానాంటోనియో రాబెలుఁడు విశ్వకర్మకులోద్భవుఁడు. కావున నాతఁడు తప్పక బ్రాహ్మణుఁడే. (త్వష్టచ రిత్రమును శంకరవిజయమును జూడుడు.)

ఈ స్వర్ణపతకము యొక్క ప్రతి



ఎదుటివైపు. వెనుకవైపు.

ఎదుటివైపున జెక్కబడిన విషయమీదిగువరీతినున్నది:—

మార్క్ డెన్ అడ్మిరల్
రిక్లాఫ్ వాన్ గోయెన్స
ఫ్రార్ గొయెడి [illegible]
వెగ్ట ఏమెన్ [illegible]
అథోని యోనా వెల్ [illegible]
విజనివా [illegible] వెస్మన
ఎన్ క్రో గేల్ వా [illegible]
డాన్ క్రో [illegible] 1661

(డచ్చిభాష)

ఇమూర్తులముక్రింది దాంధ్రీకరణము:—

1661 లో అడ్మిరల్ (నౌకాస్థ నాయకుడు) [illegible] గోయెన్సు చే వెట్మానునకు ముఖ్యవిడేను (Upper vidame)ను. [illegible] కేలునకుం గొరలా [illegible] నాంథోని [illegible] క్రొనంగంబడెను.

వెనుక ప్రక్కనౌకమాలిక [illegible] బడి యున్నవి.

సిల[illegible] [illegible] [illegible]

[illegible] (Jach) [illegible], [illegible] (Master of The Hunt) [illegible]

ఈపతకము వెస్మను, [illegible] లనుముఖ్య [illegible] డో నగు నాథోనియోరా వెలుని [illegible] బడెనని [illegible] క్కబడిన విషయమును గొంచె స్పష్టీకరించ వలసి యున్నది. 1599 వ సంవత్స రాంత్యకాలమున రిక్లాఫ్ వా గోయెన్స [illegible], సలగమా, [illegible], [illegible] గాంచి [illegible] [illegible]. [illegible] (Cape of Goodhope) [illegible] రనెలలువట్టు [illegible]

డ్" ‘‘ఈస్ట్ఇండియా కంపెనీ" యొక్కయు, ‘‘కాలేజ్ ఆఫ్ సెవెస్టీన్‌డిరె
క్టర్స్" యొక్కయు కార్య స్థానము లందని వార్యముగనగు జాగునటును,
బతకనిర్మాణమున కగు కాలము నెరుగు గావలసి యున్నను. పతకము
1661 జాన్యువరి ప్రారంభమునకు ముందు పూర్తి కాఁగా నాపూర్తిగావిం
పఁబడిన సంవత్సరమునె దానిపై చెక్కఁబడియుండినట్లు స్పష్టమగుచున్నది.
పతకము 1661 ఏప్రిలు 23 వ తేదిని యొసఁగఁబడియుండుటచే హాలెం
డుప్రభుత్వము వారదిపూర్తియైనపిదపఁ దక్షిణమె సింహళమునకుఁ
బంపుట యందేమియు జాగు గావించి యుండలేదని తెలియుచున్నది.
రిక్లాఫ్‌వాన్ గోయెన్సు ప్రభువు అడ్మిరాల్ డి మేయర్ ప్రభువునకొ
సఁగిన యుపదేశము (Insaructiors) లందీసు ప్రసిద్ధవీరుని గూర్చి ‘‘మా
టూరాయడి గరగు నాంధ్రోని మోరాబెలుఁడుగా" రనివచించి యుండు
టెంతయుఁ బ్రశంసార్హము. ఈవిషయములచే ‘‘రాబెల్‌వర్ణనావ"
యందువర్ణింపఁబడి నట్లుపతక మర్పించు సందర్భమున నున్నదాహ
రింపఁబడిన యసామాన్య గౌరవముల నొందిన యాతఁడాంధ్రోని మో
రాబెలుఁడే యనుటనిస్సంశయము.

కానియీవిఖ్యాత పురుషుని యెడనొక సింహళీయ మండలాధి
పుఁ(Cinil servant)డగు గోవియువకుఁడు చూపిన గౌరవమేమి! రాబె
లుని పతకమును గూర్చి చెప్పుచు నీప్రభుసేవకుఁడగుయువకుఁడు రాబె
లుని కులము నెగతాళిచేసె. ఏమియపరాధము ! కులమునుగూర్చిచె
ప్పఁగ్రింధానీక మనంతము. ఈదుర్గ్రాహ్య విషయమును గూర్చిచదు
వనిచ్ఛయుఁ గాలమున దృష్టవంతులగు నల్పసంఖ్యాకులకు మాత్రమె
కుదురును. సాధారణముగఁ పాశ్చాత్య విద్యాభ్యస్తులు వర్ణమునుసరకు
సేయరు. రాబెలుని వర్ణమును నిందించిన యీప్రభుసేవకుఁడా విషయ
మునవేమేని వేలుపెట్టుకొనె నాయని మాసందేహము. ఏలననాతఁడా
విషయమై యేమేని యెఱిఁగి యుండినలేఁబ్రియపుట మాయకత్వము

సదానత్యున్నత వర్ణముగ నెంచుతనజాతిపై యంతరూఢిదై సప్పా డాలఁకు రాజెలునికులమును నిందింప వెఱచియుండును. విద్యయేయీ వ్యాధులనిర్మూలించు దివ్యౌషధము.

ముప్పదియవ ప్రకరణము.

గోపిత్రై రోపి యనులను మోసగించిన విధము.

సింహళగోవిగ మాజనులు తమకులము పరీక్షకాగునదస్పృశ్యేతర వర్ణముల దూషించుచుఁ గొంచెపఱచు హానికర దురభ్యాసము గల్గి యుండిరి. అదిసరియగు సూక్ష్మపరీక్ష కెంతమాత్రమును నిలువఁజాలని తమజాతికే కష్టసహాయకరమగు బుద్ధిలేని యభ్యాసము. ఇట్టికోపోద్దీప కత్వరణీకృతుల యెడఁదక్కిన వర్ణములు చూపిన స్పష్టమగునుదాసీనతవ లననే యాదూషకులకు, ప్రతికూల విమర్శకుల నుండిసంపూర్ణ విశ్రాంతియుఁ దదర్హాకలిన ఖండనము నుండిదాటి పోవుటయుఁగల్గె. ఈయుపేక్షయే వారు తమయసత్య వాదమును సత్యమని స్థాపించుటకును, ప్రబల ప్రతిరోధము ఘటించుటకును దావిచ్చె. సింహళమందలి విశ్వబ్రాహ్మణులు, లేక, వైశ్వకర్మణులు వర్ణమును దానిని రూపుమాపితద్విష యకమగు సత్యమును ప్రజలకు బహిరంగపఱచుటతమ యనుల్లంఘ్య విధియని గ్రహించిరి. ఇద్దానిని సాధించుటకె వారెల్లరు నొక్కటిగఁ బనిచేయుచున్నారు.

ఇఁకమాప్రధాన విషయమునకు మఱలుదుము. ఆంగ్లేయపాల నారంభదశయందు విశ్వకర్మకులజు లాప్రభుత్వమున ముఖ్యతమబాధ్యతాయుతోన్నతోద్యోగములఁ గొన్నిఁటిగల్గియుండిరి. టాఱింగ్టన్ ప్రభునిపాలనమునని యాకేసోలగ్రామ భోజకుఁడు మతేలుమండలమునకు ముదలియారు గావింపఁబడె. సింహళీయరాజపాలనమున గ్రామభోజ

కోద్యోగమతి ముఖ్యమైనది. ప్రస్తుతపు మధ్యదేశ(Upcountry) రతిమహాత్మ్యస్థానమున కాగా ప్రమభోజక స్థానమునకుఁ గలయధికారబలము నదశాంశమైనను లేదు.

ఇపుడు కాలము సంపూర్ణముగ మారిపోయినది. గోపీలు కుతంత్రముల చేనాంగ్లపాలకులను మోసగించి యనాదికాలమునుండియుసిద్ధివసమున నెట్టి బాధ్యతాయుతస్థానములఁగాని, గౌరవస్థానములఁ గాని యధిష్ఠింపఁ బరిపూర్ణార్హతగలవారుగ దృఢముగ నమ్మఁబడుచున్న విశ్వకర్మీయులకు వదలి తమకే కొన్ని యుద్యోగములఁ బ్రత్యేకముగ నుంచునట్లు చేసిరి. గోపీలకట్టి యర్హతకల్గఁగలదని చెప్పవీలు లేదు. ఏలసనిశ్శంక మల్లరాజు గోపీకులస్థుని కెవ్వనికి, నెప్పుడును, దేశమున నే బాధ్యతాయుతోద్యోగము నొసఁగవలదని యొక శాసనమును బ్రకటించి యది శాశ్వతముగ సత్లోకపాషాణఫలకముపై రచియింపించె. మా దేశము నుండి పాలకులప్పుడప్పుడీ రాజశాసనము నుండి పాఠము నేర్చుకొనుచుండిన బాగుండియుండును.

ఆంగ్లపాలనమున లోఁబడియున్న యీసింహళమున నేసుసాధారణోద్యోగము లన్నియుఁ బ్రత్యేకముగ గోపీలకుమాత్రమే యొసఁగఁబడుచున్న యొకప్రభుత్వాంగము (Department) గలదు. ఆంగ్లేయుఁడు నడిపించుచున్న యొకప్రభుత్వశాఖయందాంగ్ల న్యాయమునెంతయు వెక్కిరింతలపాలుసేయు నీపాలనయెట్లావిర్భవించెనో తెలిసికొనఁగష్టము. ఇట్టిపాలన కేదో యొకగోపీకుట్రయే యుత్పత్తిస్థానమైయుండు ననుటకేమియు సందేహముండఁజాలదు. గోపీకులమే సింహళమునందుత్కృష్టతమమైనదను చిత్తవిభ్రమకృత్రిమాంకూరము మమ్ముట్టడించుచున్నది. ఈవిరుద్ధమతమెంత త్వరలో మటుంగలిసిన సింహళమునకంత మంచిది. కాని యిట్టిసిందార్హమగు పాలనాక్రమమిప్పటికి నట్లే యుండుటాశ్చర్యము. భద్దేశాంతఃక్షోభమునకియ్య దెట్టికారణము! ప్ర

జాత్యభిలాషల కట్టి విధానము ! అయ్యది తప్పక యూర్వ్యపమంద లివిధవర్ణములకు భేదమును, వైరము, నిష్ప్రయోజనమైనంతేయుటకే యు ద్దేశింపఁబడినది. ఇది ప్రజలజన్మాధికారములపై బహిరంగ నిందయగా త్రి. ఈదోషమహాశాస్త్రాధికారి నగుటంబు హానిని కులంత్రియము [illegible] ప్రవేశపెట్టిన వారిదేయున్నదై యున్నది. నిజముగ దేశమునకుఁ గాక ప్రజలజన్మాధికారములు స్వల్పగుణములు దేశాభివృద్ధి [illegible] మున కెంతయు భంగకరమని తెలిసికొనరాదేయు సాంఘికాభ్యుదయమున రములేదు. మొత్తముగఁ దీసికొనినను దేశప్రజలయధికారములు ధ్వంస మొనర్చుటతమయధికారమునని [illegible] మాదేశీయులెన్నఁడు గ్రహింతురు ?

ముప్పదియొకటవ ప్రకరణము.

వర్ణముభయంకరమగుచేటు.

మానవధనమును బసరుపకరించుత, నాడ్యములు మానవజాతి యం తయుఁ గాపున్నను, [illegible] కలవారు. ఆది కాలక్రమమున వా రివర్ణసమయభేదమును గల్గినవి. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య శూ ద్రులను చాతుర్వర్ణవిభాగమేర్పడె. [illegible] తొలిమూఁడును నాల్గవదానికంటెను మొదటిదియు మూడవదానికంటెను తొలుతటి ది రెండవదానికంటెను సగ్రత్వమునపొందెను. మొదటిమూడింటికంటెను శూద్రులందునతెనే సనన్మిశ్రమముంచెను. తొలిమూఁడు కులములవా రును మొదలంట ముందివారు కాని, కడదాసినవారు సహాయమునొందెడు గాని కారు. స్వభావమే నిర్ణయకార్యమునందున్నను. ఒకమనుజునికం టె మఱియొకఁడు దథ్యుఁడనుటకు నిరాటంకమునఁ [illegible] ను. కానియొక జాతికంటె మఱియొకజాతి మాన్యమనుట సరవగాహ నీయము. పునాదినుండియు నసత్యమైనది.

వర్ణమైక్యమునకును, బలువురుకలిసికావింపఁదగినకార్యమునకును హానికరమగు పనుచేటు అదిఅస్మద్దేశీయులగునీకును యీదేశమునకు నవాచ్యతోఁ కావహానగు సమిశ్రితజ్ఞానము. పలువదియేండ్లక్రిందటఁ బ్రపంచకము సందేదేశ ... జపానుకంట్ల, బూర్వాచారములఁ బట్టుకొనివ్రేలుటయందెక్కుడు పట్టుదలనుగాని, వర్ణభేదములను బాటించుటయందెక్కుడు పూనికనుగాని, కల్గియుండలేదు. వారానిబంధనముఁ బాటించునంతకాలమును వారుస్వతంత్రదేశములపట్టియట్టడుగునఁ బడియుండిరి. వారొక్క దృఢసంకల్పముతోఁ గులమను నీఘోరరాక్షసిని దరిమివేసిరి. తత్పర్యవసానమునేఁడు స్వాతంత్ర్యరసములతోఁ బ్రజ్వలించు చున్నది. వర్ణమను నియమము నీచమైనది, యర్థములేనిది, తుచ్ఛమైనది, పునాదిలేనిది. మనముందలమును జరిత్రయందుమహా విభవమున వెల్గొందినసింహళీయ జాతికిఁజెందినవారము కాని యకటా! యడియిట్టియధమస్థితికివచ్చినది! మనమెంతయెడలెంత గనుంటిమోచూచుఁడు. ఐకమత్యము సంక్షోభవించుట యందా నిరసనము, మనలాభమునకైమనము కలిసి పనిచేయుటయందా యనిష్టము స్పష్టముగజాతియను భయంకరోపద్రవమునలననేకల్గినది. మనమద్దానినింకను సాగించుదమా ? లేక జపానుతీసినదారిత్రొక్కి మనమే యీభ్రాతృసౌహార్ద్రమునకుగంటఁజేసి, పౌరాధికారములధ్వంసముచేసి, యైకమత్యసభ్యాభివృద్ధులఁ గాంచుదమన్న దాటరాని యడ్డనిల్పుచున్న యుపద్రవమునణంగఁద్రొక్కుదమా ? ఈ ప్రశ్నమునకు స్పష్టముగఁదక్షణమె జవాబుచెప్పభారము మీయది. ఆప్రత్యుత్తరముమీఁదనే మీరాజకీయసంరక్షణమును, దేశీయోద్ధరణము నాధారపడియున్నవి

సంపూర్ణము.